PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 101 | విజయవాడ, శనివారం 11 నవంబర్ 2023 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 11 November 2023 | Rs

విస్తృత వ్యూహాత్మక భాగస్వామ్యమే లక్ష్యం!

- భారత్, అమెరికా విదేశీ, రక్షణ మంత్రుల ముఖాముఖి భేటీ
- ఇండో-పసిఫిక్ సహా పలు కీలక అంశాలపై చర్చలు

లోపలి పేజీలో..



సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించిన కమల్‌హాసన్

10

యాప్‌తో కుల గణన

- 27 నుండి ప్రారంభం
- చేసేది సచివాలయ సిబ్బందే!
- చట్టబద్ధత ఊసు లేకుండా సర్క్యులర్ జారీ
- యాంకర్లతో సదస్సులు



ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

డిజిటల్ విధానంలో, మొబైల్ యాప్ ద్వారా కులగణన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బిసి సంక్షేమశాఖ తాజాగా జారీ చేసిన సర్క్యులర్‌లో ఈ విషయాన్ని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 27వ తేది నుండే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్దేశించింది. దానికి ముందే జిల్లా, ప్రాంతీయ స్థాయిల్లో సదస్సులు నిర్వహించాలని, వీటి నిర్వహణ బాధ్యత సమర్ధవంతమైన యాంకర్లకు, మోడరేటర్లకు అప్పగించాలని పేర్కొంది. దీనికోసం వారికి నగదు పారితోషకం చెల్లించాలని కూడా సూచించింది. దాదాపు మూడు పేజీలున్న ఈ సర్క్యులర్‌లో వివిధ అంశాలను పేర్కొన్నప్పటికీ కీలకమైన చట్టబద్ధత గురించి ఒక పదం కూడా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

సిఎం కార్యాలయ సూచనలతో..

కులగణన కేవలం వ్యక్తుల కులానికి మాత్రమే పరిమితం కాదు. వారి సామాజిక, విద్య, ఆర్థిక తదితర అంశాలపై కూడా వివరాలు సేకరించాలి. గతంలో జరిగిన కులగణనలతోపాటు, ఇటీవల బీహార్‌లో జరిగిన కులగణన కూడా ఇదే విధంగా జరిగింది. దీనికోసం వివరాలను పూర్తిస్థాయిలో, పక్కాగా సేకరించాల్సి ఉంటుంది. ఈ వివరాలను ఒకటికి, రెండుసార్లు సంబంధిత వ్యక్తి చేత ధృవీకరించిన తరువాతే నమోదు చేయల్సి ఉంటుంది. అప్పుడే కచ్చితమైన డేటా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. దీనికి కొంత శ్రమయైనప్పటికీ మాన్యువల్ విధానమైతే మేలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, సిఎం కార్యాలయ సూచనలతో యాప్ ద్వారా కులగణన చేయాలని నిర్ణయించినట్లు సర్క్యులర్‌లో పేర్కొన్నారు. దీంతో వివరాలు నమోదు చేసుకోవడం, సరిచూసుకోవడం, ధృవీకరించడం వంటి పనులన్నీ మొబైల్ యాప్‌లో చేయాలి. ఏ మాత్ర పొరపాటు జరిగినా తప్పుడు సమాచారం నమోదయ్యే అవకాశం ఉంది. గ్రామ సచివాలయ, వార్డు సచివాలయ (జిఎస్‌డబ్ల్యుఎస్) శాఖ సిబ్బంది చేత ఈ సర్వే నిర్వహించనున్నట్లు సర్క్యులర్‌లో పేర్కొనడంతో వాలంటీర్లను కూడా దీనికోసం వినియోగించే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ తరహాలో నిర్వహించిన కొన్ని సర్వేల సమాచారం అంతగా ఉపయోగకరంగా లేదని అధికారవర్గాలే చెబుతున్నాయి. దీంతో కులగణన కచ్చితత్వంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

విస్తృతంగా సదస్సులు

కులగణన సన్నాహాల్లో భాగంగా ఈ నెల 15, 16 తేదీలల్లో జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆ తరువాత రాష్ట్రంలోని ఐదు చోట్ల ప్రాంతీయ స్థాయి సమావేశాలు జరపున్నారు. 17వ తేదీన రాజమహేంద్రవరంలో (తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల) ప్రాంతీయ సదస్సు జరగనుంది. అదే తేదీన కర్నూలులో (కర్నూలు, అనంతపురం), 20వ తేదీన విశాఖపట్నం (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం), విజయవాడ (కృష్ణ, గుంటూరు, ప్రకాశం) 24వ తేదిన తిరుపతి (నెల్లూరు. చిత్తూరు, వైఎస్ఆర్ కడప)లలో ప్రాంతీయ సదస్సులు జరగనున్నాయి. ఉమ్మడి జిల్లాలను దృష్టిలో ఉంచుకుని ఈ షెడ్యూల్ రూపొందించినట్లు, ప్రాంతీయ సదస్సులు ఉన్న చోట్ల జిల్లాసదస్సులు జరపనవసరం లేదని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

వక్తల ఎంపిక బాధ్యత కమిటీలకు

జిల్లా, ప్రాంతీయ స్థాయిల్లో నిర్వహించనున్న ఈ సదస్సుల్లో (రౌండ్‌టేబుల్- సమావేశాలు) పలువురిని భాగస్వామ్యం చేయనున్నారు. ప్రజాప్రతినిధులు, బిసి, ఇతర శాఖలకు చెందిన 56 కార్పొరేషన్ల డైరెక్టర్లు, మేధావులు, కుల సంఘాలకు చెందిన ప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలను కూడా సదస్సులో పాలుపంచుకునేలా చూడాలని పేర్కొన్నారు. అయితే, వక్తలను ఎంపిక చేసే బాధ్యత మాత్రం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన కమిటీకి అప్పగించారు. ఆ కమిటీ ఎంపిక చేసిన వారికి మాత్రమే సదస్సుల్లో మాట్లాడే అవకాశం ఉంటుంది.

యాంకర్లు చాలా ముఖ్యం!

ఈ సదస్సులను నిర్వహించడానికి యాంకర్లు లేదా మోడరేటర్లను ముందుగానే గుర్తించి ఎంపిక చేయడం చాలా ముఖ్యమని సర్క్యులర్‌లో పేర్కొనడం విశేషం. అందుకోసం వీరికి నగదు పారితోషకం చెల్లించాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సదస్సును ఆకర్షణీయంగా నిర్వహించడంతోపాటు, నిర్దేశించిన అంశానికి పరిమితమయ్యేలా చూడటంలో యాంకర్లు కీలకపాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.



ఎస్‌ఎఫ్‌ఐ నేతలు, విద్యార్థుల విజయోత్సాహం

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో
ఎస్ఎఫ్ఐ కూటమి క్లీన్ స్వీప్

- అధ్యక్షునిగా అతీక్ అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా దీపక్‌కుమార్
- మతోన్మాద ఎబివిపికి ఘోర పరాభవం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సియు) విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి ఘనవిజయం సాధించింది. ఎస్ఎఫ్ఐ-ఎఎస్ఎ-టిఎస్ఎఫ్ కూటమి అభ్యర్థులందరూ గెలుపొందారు. ప్రగతిశీల శక్తులు, అభ్యుదయ భావాలకే విద్యార్థులు పట్టం కట్టారు. హెచ్‌సియు విద్యార్థి సంఘం ఎన్నికలు ఈ నెల 8, 9 తేదీల్లో జరిగాయి. ఓట్ల లెక్కింపు యూనివర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. మొదటి రౌండ్ నుంచి ఎస్ఎఫ్ఐ కూటమి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. అన్ని పోస్టులనూ క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎన్నికల్లో మతోన్మాద ఎబివిపికి ఘోర పరాభవం ఎదురైంది. విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద రాజకీయాలకు తావులేదని ఈ తీర్పు ద్వారా విద్యార్థులు మరోసారి తేల్చి చెప్పారు. హెచ్‌సియు విద్యార్థి సంఘం అధ్యక్షునిగా ఎస్ఎఫ్ఐ అభ్యర్థి అతీక్ అహ్మద్ 471 ఓట్ల మెజార్టీతో ఎబివిపి అభ్యర్థిపై విజయ కేతనం ఎగుర వేశారు. ఎస్ఎఫ్ఐ కూటమి తరుపున ఉపాధ్యక్షులుగా జె ఆకాశ్ 388 ఓట్లు, ప్రధాన కార్యదర్శిగా దీపక్ కుమార్ ఆర్య 480 ఓట్లు, సంయుక్త కార్యదర్శిగా లావుడి బాల ఆంజనేయులు 641 ఓట్లు, సాంస్కృతిక కార్యదర్శిగా సమీన్ అక్తర్ 452 ఓట్లు, క్రీడల కార్యదర్శిగా అతుల్ 236 ఓట్ల మెజార్టీతో ఎబివిపి అభ్యర్థులపై విజయం సాధించారు. ఎస్ఎఫ్ఐ నుంచి జిఎస్ క్యాష్ ఇంటిగ్రేడెట్ స్థానానికి నందన పలికిల్, జిఎస్ క్యాష్ పిజి స్థానానికి పూజ, జిఎస్ క్యాష్ రీసెర్చి స్థానానికి సౌమ్య మిగతా 5లో



ఫలించిన పేదల పోరాటం

- అక్కడే ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ హైకోర్టు ఆదేశం
- పెనుకొండలో నిర్మాణ పనులు చేపట్టిన బాధితులు

లోపలి పేజీలో..

గాజాలో తక్షణమే కాల్పుల విరమణ

- న్యూయార్క్ టైమ్స్ హెడ్‌క్వార్టర్స్ వద్ద మీడియా సిబ్బంది ధర్నా

బిజెపితో 3 ప్రాంతీయ పార్టీల
మ్యాచ్ ఫిక్సింగ్

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు
- కరువుపై సిఎం ప్రకటన హాస్యాస్పదం
- 15న ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయాలి
- వైసిపి సాధికారత నేతి బీరకాయ
- దళితులు, గిరిజనుల భూములు లాక్కుంటూ సామాజిక సంహారం చేస్తున్న వైసిపి
- తెలంగాణ ఎన్నికల్లో టిడిపి వైఖరి స్పష్టం చేయాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వైసిపి, జనసేన, టిడిపి, బిజెపి కలిసి మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయని, విచిత్ర రాజకీయ పరిస్థితి ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం విజయవాడ బాలోత్సవ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు పార్టీల మధ్య మాయ నడుస్తోందని అన్నారు. వైసిపి, బిజెపి నేతలు రాష్ట్రంలో తిట్టుకుంటున్నారని, కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి పరస్పరం సహకరించుకుంటున్నాయని, మద్దతు ఇచ్చుకుంటున్నాయని, ఇదేమీ రాజకీయమని ప్రశ్నించారు. మూడోసారి మోడీ ప్రధాని కావాలని, అధికారంలోకి రావాలని పవన్‌కల్యాణ్ కోరుకుంటున్నారని, అదే బిజెపి ఇక్కడ వైసిపి ప్రభుత్వాన్ని నడిపిస్తోందనే విషయాన్ని గుర్తించాలన్నారు. రాష్ట్రంలో వైసిపితో పోరాడుతున్నామని చెబుతున్న జనసేన కేంద్రంలో బిజెపితో కలిసి పనిచేస్తోందని, ఇక్కడ తెలుగుదేశంతో కలిసి రాజకీయ ప్రచారం చేస్తోందని, తెలుగుదేశం కూడా జనసేనతో కలిసి నడుస్తామని చెబుతోందని అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పోటీ చేయడం లేదని చెబుతుంటే దానితో ఎపిలో కలిసి పనిచేస్తున్న జనసేన అక్కడ బిజెపితో కలిసి ఎన్నికల్లోకి వెళ్లిందని, ఎన్‌డిఎ కూటమిలోనూ ఉందని, ఈ నేపథ్యంలో తెలుగుదేశం నాయకులు బిజెపి పట్ల వారి వైఖరి ఏమిటో చెప్పాలన్నారు. తెలంగాణ ఎన్నికల్లో టిడిపి వైఖరి స్పష్టం చేయాలని కోరారు. మహిళలు, దళితులు, మైనార్టీలు, ఆదివాసీలను అణచివేస్తున్న బిజెపికి మద్దతు ఇవ్వడం ద్వారా వారికి ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అన్ని సందర్భాల్లోనూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్న మిగతా 5లో



విజయవాడలో జరిగిన ప్రజారక్షణభేరి బస్సు యాత్ర ముగింపు సభలో మాట్లాడుతున్న కె.లోకనాథం (వార్త 2లో)



సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి జగన్

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- వేంపల్లె (వైఎస్ఆర్ జిల్లా)

ప్రభుత్వం ఒక పాలసీ, ప్రణాళికా ప్రకారం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఇడుపులపాయ నెమళ్ల పార్కు వద్ద ఉన్న ప్రేయర్ హాలులో వేముల మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పథకాల అమలుకు అన్ని వర్గాల ప్రజల సమ్మతి, సహకారం ఎంతో అవసరమన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. వ్యవస్థ సక్రమంగా నడవాలంటే ఎక్కడా వివక్షకు తావివ్వకూడదని అన్నారు. పరిపాలన పారదర్శకంగా ఉన్నప్పుడే ప్రజావ్యవస్థ పటిష్టంగా సాగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్‌పై అతి తక్కువ ఖర్చు చేశారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలో ఈ నాలుగున్నరేళ్లలో రూ.7,800 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. వేముల పరిసర ప్రాంత గ్రామాల్లో గ్రామస్తుల, రైతుల సమస్యలను తెలుసుకొని వారికి పరిష్కార మార్గాలు, ఫలితాలు సంతృప్తికర స్థాయిలో ఉన్నాయో? లేదో? వారితో నిర్ధారించుకొని ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. వారికి అందాల్సిన పరిహారం అందించేలా చూడాలని, ఈ ప్రక్రియ రానున్న నాలుగు నెలల్లో పూర్తి చేయాలని మిగతా 2లో

నిప్పుతో చెలగాటమా?

- బిల్లులను నిరవధికంగా తొక్కిపెట్టే అధికారం ఎవరిచ్చారు?
- గవర్నర్ల తీరుపై సుప్రీం సీరియస్
- 20కి విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నిప్పుతో చెలగాటమాడొద్దని గవర్నర్లను సుప్రీంకోర్టు గట్టిగా హెచ్చరించింది. బిల్లులను దీర్ఘకాలం పాటు తొక్కిపడుతున్న తమిళనాడు, కేరళ, పంజాబ్ గవర్నర్లకు వ్యతిరేకంగా ఆయా రాష్ట్రప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై శుక్రవారం తిరిగి విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్ధివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం గవర్నర్ల తీరుపై సీరియస్ అయింది. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులతో కూడిన అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల విషయంలో జాప్యం ఎంతమాత్రమూ అనుమతించరానిదని పేర్కొంది. బిల్లులపై గవర్నర్ల చర్య తీవ్రమైన ఆందోళనకలిగిస్తోందంటూ, పెండింగ్ బిల్లులపై సత్వరమే నిర్ణయం తీసుకోవాలని పంజాబ్ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్‌కు సుప్రీం ఆదేశించింది. "మీరు నిప్పుతో చెలగాటమాడుతున్నారు. సమావేశాలు సక్రమంగా జరగలేదన్న కారణంతో అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు రాజ్యాంగవిరుద్ధమని గవర్నర్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించింది. పంజాబ్‌లో గవర్నర్, ప్రభుత్వం మధ్య జరుగుతున్న పరిణామాలపై మేము సంతృప్తికరంగా లేము. ఇలాంటి చర్యలతో పార్లమెంటరీ ప్రజాస్వామ్యన్ని కొనసాగిస్తామా?. ఇది చాలా తీవ్రమైన విషయం' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. భారత్ సుస్థిరమైన సంప్రదాయాల ఆధారంగా నడుస్తోంది, వాటిని నిలబెట్టాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది.

తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఆమోదించిన 12 బిల్లులకు ఆమోదం తెలిపేందుకు నిరాకరించిన ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవిపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. తమిళనాడు రాష్ట్రం లేవనెత్తిన అంశాలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని, ఆర్టికల్ 200 కింద గవర్నర్‌కు 12 బిల్లులు పంపిస్తే ఒక్కదానిపై కూడా నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ విషయంలో అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్‌ల సహాయాన్ని కూడా కోర్టు కోరింది.

గవర్నర్ల ప్రవర్తన రాజ్యాంగ విరుద్ధం: అభిషేక్ మను సింఘ్వీ

పంజాబ్, తమిళనాడు ప్రభుత్వాల తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ మాట్లాడుతూ.. బిల్లులపై చర్య తీసుకోవడానికి గవర్నర్లు నిరాకరించే ధోరణి ఇప్పుడు దేశంలోని అనేక రాష్ట్రాల్లో కనిపిస్తోందని మిగతా 5లో



ఫైబర్‌నెట్ కేసులో పిటి వారెంటుపై విచారణ ఒకటికి వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో టిడిపి అధినేత చంద్రబాబు అక్రమాలకు పాల్పడ్డారని సిఐడి నమోదుచేసిన కేసులో విజయవాడలోని ఎసిబి కోర్టులో శుక్రవారం పిటి వారెంటు విచారణకు వచ్చింది. దీనిపై సిఐడి తరపున న్యాయవాది మెమో దాఖలు చేశారు. ఈ నెల 30 వరకు చంద్రబాబును అరెస్టు చేయొద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు తేల్చి చెప్పినందున ఈ పిటి వారెంటు విచారణను ఎసిబి కోర్టు డిసెంబరు ఒకటికి వాయిదా వేసింది. ఇదే ఫైబర్‌నెట్ కేసులో టెరాసాఫ్ట్ ఆస్తులను అటాచ్ చేయాలని సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పైనా కోర్టు విచారణ జరిపింది. పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 17కు వాయిదా వేసింది.

కేంద్రానికి వినతిలోనూ జాప్యమే!

- ఇంకా సిద్ధం కాని మెమోరాండం
- ప్రకటించిందే తక్కువ మండలాలు
- కరువు సహాయ చర్యలకు నిధులడగలేని స్థితి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

యావత్ రాష్ట్రాన్నీ దుర్భిక్షం పీడిస్తున్న సమయాన, కరువు మండలాల గుర్తింపే లోపభూయిష్టంకాగా, ప్రకటించిన మేరకైనా కేంద్రాన్ని సకాలంలో నిధులడిగే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. కేంద్ర కరువు మాన్యువల్ ప్రకారం కరువును ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేసిన వారంలో కేంద్రాన్ని సహాయం కోరుతూ రాష్ట్ర సర్కారు సమగ్ర విజ్ఞాపన పత్రం సమర్పించాలి. కరువు మండలాల ప్రకటనపై నాన్చిన ప్రభుత్వం, డెడ్‌లైన్ చివరి రోజున ఆఖరి గడియల్లో గెజిట్ జారీ చేసింది. అక్టోబర్ 31 అర్ధరాత్రి ఉత్తర్వులొచ్చి పది రోజులు గడిచినా నష్టం అంచనాలు, కావాల్సిన ఆర్థిక సహాయంపై కేంద్రానికి పంపాల్సిన మెమోరాండం ఇంకా సిద్ధం కాలేదు. అదే పనిలో తలమునకలై ఉన్నామని సంబంధిత శాఖాధిపతుల (హెచ్ఒడి) కార్యాలయాలు వెల్లడించాయి. సమగ్ర వివరాలు సేకరించాల్సి రావడంతో భారీ కసరత్తు చేయాల్సి ఉందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అన్ని డిపార్టుమెంట్లు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ హెచ్ఒడికి పంపాల్సి ఉంటుందని, వినతిపత్రం పూర్తి స్థాయిలో రెడీ కావడానికి ఇంకా సమయం పడుతుందని తెలిపారు.

కాస్త ఎక్కువే అడుగుతారు

ఏ రాష్ట్రానికి ఎంత మొత్తంలో విపత్తు సహాయ నిధులివ్వాలో ఐదేళ్లకోసారి ఫైనాన్స్ కమిషన్ నిర్ణయిస్తుంది. ఇది స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్‌డిఆర్ఎఫ్). నిర్ణయించిన నిధుల్లో 90 శాతం కేంద్రానికి, 10 శాతం రాష్ట్రానివి ఉంటాయి. ప్రత్యేకంగా విపత్తులొచ్చినప్పుడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫండ్ (ఎన్‌డిఆర్ఎఫ్) నుంచి కేంద్రం రాష్ట్రాలకు నిధులిస్తుంది. ప్రత్యేక సాయం కోసం ఎన్‌డిఆర్ఎఫ్ నిధులు అడగాలి. అందుకు డిపార్టుమెంట్ల వారీగా నష్టం అంచనాలు, శాశ్వత, తాత్కాలిక సహాయక చర్యల కోసం ఎన్ని నిధులు కావాలో రాష్ట్ర ప్రభుత్వం అంచనాలు రూపొందించాలి. సాధారణంగా కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు రాష్ట్రాలు కొంచెం ఎక్కువే నిధులడుగుతాయి. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిధులు అడగడానికే జంకుతున్నట్లు కనిపిస్తోంది. ఆచితూచి వ్యవహరిస్తోంది. కరువు గుర్తింపును నాన్చినట్లుగానే కేంద్రానికి గడువు లోపు వినతిపత్రం పంపడంలోనూ తీరని తాత్సారం చేస్తోందన్న విమర్శలొస్తున్నాయి.

ప్రయత్నమే లేదు

రాష్ట్రంలో ఖరీఫ్ చివరాఖరుకు 300 పైగా మండలాల్లో తీవ్ర వర్షాభావం ఉంది. అక్టోబర్‌లో, నవంబర్‌లో ఇప్పటి వరకు సరైన వానల్లేవు. లక్షల ఎకరాల్లో సాగు లేకపోగా, సాగు చేసిన లక్షల ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. అయినా ప్రభుత్వం 80 తీవ్ర స్థాయి. 23 మధ్యస్త స్థాయి... వెరశి 103 కరువు మండలాలనే ప్రకటించింది. ఆ ప్రకటించిన మేరకు చూసినా వ్యవసాయం, హార్టికల్చర్ శాఖల పరిధిలో రైతులను ఆదుకోవాలంటే భారీగా నిధులు కావాలి. రాయలసీమ, ఇతర మెట్ట ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు పనుల్లేక వలసలు పోతున్నారు. గ్రామీణ పేదలకు పనులు కల్పించాల్సి ఉంది. పశుగ్రాసం, పశువులకు తాగునీరు, అనావృష్టి పీడిత ప్రజలకు రక్షిత తాగునీరు తక్షణావసరాలుగా ఉన్నాయి. వీటన్నింటికీ పెద్ద ఎత్తున నిధులు కావాలి. త్వరగా కేంద్ర బృందాలను పంపి నష్టం అంచనాలు వేయించి నిధులు సాధించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించట్లేదని వినతి పత్రం తయారీలో నెలకొన్న జాప్యాన్ని బట్టి తెలుస్తోంది. ప్రత్యేకంగా తమ ఎంపిలను ఢిల్లీలో మోహరించి కేంద్రంపై నిధుల కోసం ఒత్తిడి చేయాల్సి ఉందని, ప్రభుత్వం అటువంటి ప్రయత్నం చేయట్లేదని ఆరోపణలొస్తున్నాయి.



విశాఖలో నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు



రాజమహేంద్రవరంలో నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

ఇజ్రాయిల్ దాడులను ఆపాలి

- **వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు**

ప్రజాశక్తి - యంత్రాంగం

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, సామ్రాజ్యవాద అమెరికా యుద్ధోన్మాదం నశించాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని వామపక్షాలు, జైభీమ్, భారత్ పార్టీలు ఆధ్వర్యంలో శుక్రవారం పలు జిల్లాల్లో నిరసనలు తెలిపారు. పాలస్తీనాలోని గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న సైనిక దిగ్బంధాన్ని తక్షణమే విరమించాలని, యుఎన్ఒ తీర్మానం ప్రకారం పాలస్తీనా భూభాగం నుంచి ఇజ్రాయిల్ సైన్యం వైదొలగాలని నినాదాలు చేశారు.

యుద్ధాలకు కారణమవుతున్న సామ్రాజ్యవాదం నశించాలని, పాలస్తీనాకు భారత ప్రభుత్వం సంఘీభావం ప్రకటించి మద్దతుగా నిలవాలని డిమాండ్ చశారు.

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం తాడితోట సెంటర్‌లో నిరసన తెలిపారు. అనంతరం మున్సిపల్ స్టేడియం వరకూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. శాంతిని రక్షించాలని, యుద్ధాన్ని ఆపాలని, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినదించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. అమెరికా సామ్రాజ్యవాదుల విషవలయంలో పాలస్తీనా చిక్కుకుందన్నారు. శాంతితోనే టెర్రరిజన్ని రూపుమాపగలమన్నారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట, నంద్యాల జిల్లా నందికొట్కూరు కొత్త బస్టాండ్ వద్ద, ఆత్మకూరు బస్టాండ్ నిరసన కార్యక్రమం చేపట్టారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. అనకాపల్లిలో నెహ్రూ చౌక్ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద, తిరుపతి ఆర్‌టిసి బస్టాండు గాంధీ బొమ్మ వద్ద, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో నిరసనలు తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటి, మదనపల్లెలోని తహశీల్దారు కార్యాలయాల ఎదుట, ఒంగోలులోని సాగర్ లాడ్జి సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. బాపట్ల జిల్లా, మార్టూరులో నిరసన ర్యాలీ నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని ప్రకాశం చౌక్‌లో ఆందోళన చేపట్టారు. విజయవాడలో నైజం గేట్ మసీదు నుంచి పంజా సెంటర్ వరకూ టిడిపి నాయకులు ర్యాలీ చేపట్టారు.

అక్రమ నిర్బంధంపై హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

ఒక వ్యక్తిని పోలీసులు అక్రమంగా నిర్బంధించడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మానవ హక్కుల ఉల్లంఘన అవుతుందని పేర్కొంది. ఒక కేసు దర్యాప్తు పేరుతో వడ్డపల్లి విజయ్‌కుమార్‌ను నెల్లూరు జిల్లా వేదాయపాలెం (నెల్లూరు 5వ టౌన్ పిఎస్) పోలీసులు అక్టోబరు 25న ఇంటి నుంచి తీసుకెళ్లారని, ఈ నెల 8న అరెస్టు చేసినట్లు చూపారని ఆయన భార్య పరిమళ హైకోర్టును ఆశ్రయించారు. పోలీస్ స్టేషన్ సెల్‌లో విజయ్‌కుమార్ ఉన్న ఫొటోను ఆమె కోర్టుకు అందజేశారు. దీనిపై జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ ఎం కిరణ్మయితో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం విచారణ జరిపింది. చీటింగ్ కేసులో నిందితుడికి సిఆర్‌పిసిలోని సెక్షన్ 41ఎ కింద నోటీసు ఇచ్చి విచారణ చేయకుండా రోజుల తరబడి పోలీస్ స్టేషన్‌లో ఎలా ఉంచుతారని వేదాయపాలెం సిఐ, ఎస్ఐను ప్రశ్నించింది. చీటింగ్ కేసుకు సంబంధం లేని సెక్షన్ల కింద కేసులను ఎలా నమోదు చేస్తారని నిలదీసింది. విజయ్‌కుమార్‌ను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చామని పోలీసుల తరపున పిపి చెప్పడంతో హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ ముగించింది. విజయ్‌కుమార్ పరిహారం కోసం, సిఐ, ఎస్ఐపై చర్యల కోసం సంబంధిత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చునని చెప్పింది.

'ఉక్కు'ను రక్షించుకునేంత వరకూ పోరు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై మోడీ సర్కారు కుట్రలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.రామకృష్ణ తెలిపారు. ప్లాంట్‌ను పరిరక్షించుకునేంత వరకూ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1002వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఎస్ఎంఎస్ - 1 కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడుతున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను గుజరాత్ పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు, కార్మికుల కష్టాలు ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ కార్మికులు సుబ్బయ్య, వి.సత్యనారాయణ, బాబు రంగ ప్రసాద్, రమణమూర్తి, డి.సురేష్, ఎంవి.రమణ, సాహూ, కటారి రామకృష్ణ పాల్గొన్నారు.

విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో దారుణం

- **ఒకే బిడ్డకు రెండు ట్యాగులు**
- **తమ బిడ్డ మరణించలేదంటూ తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన**

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ



తల్లిదండ్రులు గంగాభవానీ, సాంబయ్య

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని పాత ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం చోటుచేసుకుంది. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ట్యాగ్‌లు మారిపోవడంతో మృతి చెందినది తమ బిడ్డ కాదంటూ తల్లిదండ్రులు, బంధువులు ఆస్పత్రి వద్ద నిరసన వ్యక్తం చేశారు. దీంతో కొద్దిసేపు పాత ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. బాధితుల కథనం ప్రకారం.. కంకిపాడుకు చెందిన గంగా భవానీ ప్రసవం నిమిత్తం ఈ నెల 7న నగరంలోని పాత ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. అదేరోజు కాన్పు అయ్యారు. ఇద్దరు ఆడపిల్లలకు జన్మించారు. ఒక బిడ్డకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఐసియులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. మరో బిడ్డ ఆరోగ్యంగా ఉండడంతో తల్లి వద్దే ఉంచారు. ఆ బిడ్డ సరిగా పాలు తాగడంలేదని చెప్పడంతో డబ్బా పాలు పట్టించాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో శుక్రవారం ఉదయం తల్లి వద్ద ఉన్న బిడ్డకు పాలు పట్టించాలని ఆస్పత్రి సిబ్బంది తీసుకెళ్లారు. కొద్ది సేపటికి బేబి పాలు తాగడం లేదని, పాలు ఊపిరితిత్తుల్లోకి రావడంతో ఊపిరి ఆడక మరణించిందని ఆస్పత్రి సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. చనిపోయిందని చెప్పిన బిడ్డకు రెండు ట్యాగులు ఉండడంతో తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. తమకు ఆడబిడ్డ పుట్టిందని, చనిపోయిందని చెప్పిన బిడ్డకు అబ్బాయి ట్యాగ్ ఉందని, కాలుకి ఇంకో ట్యాగ్ ఉందని తెలిపారు. ఆస్పత్రి సిబ్బందే తమ బిడ్డను తారుమారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బేబి తండ్రి సాంబయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎసిపి బి.రవి కిరణ్ ఆస్పత్రి వద్దకు చేరుకుని వివరాలు సేకరించారు. అన్ని పరీక్షలు చేయించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

వారి బిడ్డ చనిపోయింది...ట్యాగ్ పొరపాటున వచ్చింది: డాక్టర్ అనిల్

చనిపోయింది గంగాభవానీకి పుట్టిన బిడ్డేనని ప్రభుత్వ ఆస్పత్రి చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ అనిల్ తెలిపారు. గంగాభవానీకి పుట్టిన కవల పిల్లలు తక్కువ బరువుతో పుట్టారని, ఒక బిడ్డను ఐసియులో ఉంచి చికిత్స అందిస్తున్నామన్నారు. మరో బిడ్డకు పాలు పట్టించే క్రమంలో ఊపిరితిత్తుల్లోకి వెళ్లి ఊపిరి ఆడక చనిపోయిందని తెలిపారు. చనిపోయిన పాపకు రెండు ట్యాగులు ఉన్న మాట వాస్తవమేనని, అది పొరపాటున జరిగిందని, దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - బ్రహ్మసముద్రం

అప్పుల బాధ తాళలేక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉమాపతి (40) తన పది ఎకరాల సొంత పొలంలో ఈ ఏడాది వేరుశనగ సాగు చేశారు. సాగు నిమిత్తం దాదాపు రూ.15 లక్షల మేర అప్పు చేశారు. తీవ్ర వర్షాభావంతో పంట మొత్తం చేతికందకుండా పోయింది. అప్పులకు వడ్డీ భారం అధికమవ్వడం, రుణదాతల ఒత్తిడి తాళలేక తన పొలంలోనే చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఓటమి భయంతోనే వైసిపి దాడులు

- **టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి నేతలు ఓటమి భయంతో తమ పార్టీ నేతలపై దాడులకు తెగబడుతున్నారని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. చంద్రగిరి మండలం భీమవరం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మునిరత్నం నాయుడుపై వైసిపి నేత కొటాల చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులు హత్యాయత్నం చేయడం దారుణమని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైసిపి ఫ్యాక్షన్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. మునిరత్నం పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోందని పేర్కొన్నారు. పార్టీ అన్ని విధాలా ఆయనకు అండగా ఉంటుందని తెలిపారు.

'టిడ్కో' రుణం ఎవరి జేబుల్లోకి వెళ్లింది? : బొండా ఉమా

టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టిన ప్రభుత్వం తీసుకున్న రుణం డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. లబ్ధిదారులకే తెలియకుండా రూ.10 వేలకోట్ల రుణం ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. లబ్ధిదారులకు ఇళ్లు ఇస్తున్నామనే పేరుతో రెండేళ్ల కాల పరిమితితో రుణం తీసుకుందన్నారు. రెండేళ్లు దాటినా తీసుకున్న అప్పుతో ప్రభుత్వం ఇళ్లను పూర్తిచేయలేదని విమర్శించారు. దీంతో నేరుగా బ్యాంకులు లబ్ధిదారులకే నోటీసులు పంపాయని తెలిపారు. ఇళ్ల లబ్ధిదారులకు మరే బ్యాంకుల్లో రుణం పుట్టకుండా వారిని ఎన్‌పిఎ జాబితాలో చేర్చాయని పేర్కొన్నారు. ఎన్‌పిఎలుగా ప్రకటించిన పేదల్ని తిరిగి రెగ్యులర్ స్టేటస్‌లో పెట్టేలా చూడాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీల నిర్మాణంపై తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

తమ పార్టీ ముఖ్య నాయకుడు కిలారు రాజేష్‌ను పోలీసులతో చంపించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపించారు. హైదరాబాద్‌లో ఉన్న రాజేష్‌పై కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు రెక్కీ నిర్వహించడాన్ని ఆయన తప్పుబట్టారు. రాజేష్‌పై ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. కుప్పంలో 85 మంది అంగన్‌వాడీ సిబ్బంది ఏం తప్పు చేశారని జీతాలు ఆపి మెమోలు ఇచ్చారని సిఎం జగన్‌ను టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల అధ్యక్షులు ఆచంట సునీత ప్రశ్నించారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలకు ఉత్తేజం

- **ప్రజారక్షణ భేరి బస్ యాత్ర ముగింపు సభలో కె.లోకనాథం**

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి, విజయవాడ



కృష్ణాజిల్లా చల్లపల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం శ్రేణులు

ప్రజా ఉద్యమాలకు అమరవీరుల స్ఫూర్తి ఎంతో ఉత్తేజాన్నిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం అన్నారు. జమీందారీ వ్యతిరేక పోరాటంలో అసువులు బాసిన పోరాట యోధురాలు వీరగున్నమ్మ గ్రామం మందసలో ప్రారంభమైన యాత్ర చివరి రోజున చల్లపల్లి జమీందారీ వ్యతిరేక పోరాటంలో ప్రాణాలర్పించిన 42 మంది దివి తాలూకా అమరవీరులను స్మరించుకుంటూ సాగిందన్నారు. అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈ నెల 2న శ్రీకాకుళం జిల్లా మందసలో ప్రారంభమైన సిపిఎం ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర కృష్ణా జిల్లాలో రెండో రోజు శుక్రవారం కొనసాగి ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో ముగిసింది. ఈ సందర్భంగా చల్లపల్లి, పామర్రు, ఉయ్యూరు, తాడిగడప, విజయవాడల్లో సభలు నిర్వహించారు. ఈ బస్ యాత్రకు నాయకత్వం వహించిన లోకనాథం మాట్లాడుతూ ప్రజానుకూల ప్రత్యామ్నాయ విధానాల కోసం ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం సిపిఎం సాగిస్తోన్న పోరాటాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. సామాజిక సాధికారిత పేరుతో బస్సు యాత్రలు చేస్తోన్న వైసిపి ప్రభుత్వం... గత నాలుగున్నరేళ్లలో ఏ సామాజిక సాధికారిత సాధించిందని ప్రశ్నించారు.

దేశానికి మోడీ శని వదలాలి : సిహెచ్.బాబూరావు

దేశానికి కరోనా వదిలింది కానీ, మోడీ శని వదలలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. ఈ శనిని వదిలించుకోవడానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారాన్ని నిలుపుకోవడానికి ఒక పార్టీ, పోయిన అధికారాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని మరో పార్టీ యాత్రలు చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు రక్షించేవిగా, పరిష్కరించేవిగా ఈ యాత్రలు ఉండాలన్నారు. చల్లపల్లిలో జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికుల, రైతుల ప్రయోజనాలను బిజెపి ఫణంగా పెట్టిందని విమర్శించారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు సుదీర్ఘ కాలంగా సేవా భావంతో గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారని, ప్రభుత్వం మాత్రం చెత్త సేకరణ పేరుతో ప్రజలపై పన్నుల భారం మోపుతోందని అన్నారు. పామర్రులో జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు కొల్లాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తూ సామాజిక సాధికార యాత్రలు చేయడం సిగ్గుచేటన్నారు. ఉయ్యూరులో జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.హరిబాబు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ విధానాలతో దేశంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. వీరిలో 90 శాతం మంది కౌలు రైతులే ఉన్నారని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు కె.ధనలక్ష్మి మాట్లాడుతూ మోడీ పాలనలో దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మణిపూర్ ఘటనలు ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఈ సభల్లో సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు. యాత్రలో పాల్గొన్న కళాకారులను నేతలు సత్కరించారు.

ఆటలూ ముఖ్యమే

- **పాఠశాల విద్య కమిషనరు సురేష్‌కుమార్**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చదువుతోపాటు ఆటల్లో కూడా ప్రతిభ కనబరిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మరింత ఆస్కారం ఉంటుందని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ అన్నారు. ఆటల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం పొందవచ్చని చెప్పారు. 67వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య బాలురు, బాలికల పోటీలను శుక్రవారం విజయవాడలోని కెబిసి బాయ్స్ ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని, అకడమిక్ కేలండర్లలో ఆటలకు ప్రాధాన్యం ఇచ్చామని అన్నారు. అందులో భాగంగానే అంతర్ జిల్లాల పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. సమగ్ర శిక్ష ద్వారా రూ.7 కోట్లు క్రీడానిధులు మంజూరు చేశామని తెలిపారు. జిల్లా స్కూల్ గేమ్ సెక్రటరీగా మహిళా వ్యాయామ ఉపాధ్యాయులను నియమించేందుకు 33 శాతం రిజర్వేషన్ కల్పించామని చెప్పారు. ఎమ్మెల్సీ టి కల్పలత మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ఆటలపై ఆసక్తి చూపాలన్నారు. వేదికపై 'కౌశల్-2023' సైన్స్ క్విజ్ పోటీ పోస్టరును కమిషనరు ఆవిష్కరించారు. విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రాలతోపాటు విజ్ఞాన శాస్త్రం రంగంలో భారతీయుల కృషి అంశంపై క్విజ్ పోటీ ఉంటుందని చెప్పారు. ఈ నెల 12 నుంచి ఞఞఞ.ఎఴఞఝఞా.శీతీస్త్ర వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వివరించారు. ప్రాథమిక స్థాయి పోటీలు డిసెంబరు 6, 7, 8 తేదీల్లో జిల్లా స్థాయి డిసెంబరు 20న, రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబరు 29, 30 తేదీల్లో జరుగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎఎస్‌పిడి కెవి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

రాజధాని అమరావతి అసైన్డ్ భూములకు సంబంధించి తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారాయణ దాఖలు చేసిన వ్యాజ్యాలపై విచారణను తిరిగి చేపట్టాలని సిఐడి దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు విచారణ జరిపింది. అదనపు ఎజి వాదిస్తారని, వ్యక్తిగత కారణాల వల్ల విచారణకు రాలేకపోయారని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దుష్యంత్ రెడ్డి చెప్పారు. దీంతో విచారణను ఈ నెల 22కు వాయిదా వేస్తూ జస్టిస్ కె కృపాసాగర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిఐడి కేసును చంద్రబాబు, నారాయణ సవాల్ చేయడంతో హైకోర్టు దర్యాప్తును నిలిపేస్తూ 2021 మార్చి 19న స్టే ఇచ్చింది. వాదనలు ముగియడంలో హైకోర్టు తీర్పును రిజర్వులో పెట్టింది. ఈ దశలో సిఐడి ఆ కేసును రీ ఓపెన్ చేయాలని అనుబంధ పిటిషన్ వేసింది.

బాణసంచా విక్రయాలపై నిఘా : డిజిపి

- **నిబంధనలు విడుదల**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



రాష్ట్రవ్యాప్తంగా దీపావళి పండగ నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా బాణసంచా విక్రయాలపై నిఘా పెంచాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్‌పిలకు, పోలీస్ కమిషనర్లకు డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జరిగిన ప్రమాదాలను పరిగణనలోకి తీసుకుని జాగ్రత్తలు పాటించాలన్నారు. జన సముదాయాల మధ్య గోడౌన్‌లలో స్టాకును అనుమతి లేకుండా నిల్వలు చేసిన లేదా లైసెన్సు లేకుండా అనధికార విక్రయాలు జరిపినా, బాణసంచా విక్రయించే దుకాణాదారులు నిబంధనలు పాటించకపోయినా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. బాణసంచా గోడౌన్‌ల నిర్వాహకులు, విక్రయదారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు.

గోదావరి జిల్లాలో స్థానికంగా లభించే దీపావళి మందు గుండు సామగ్రి తయారీ, స్టోరేజ్ గోడౌన్లు, అమ్మకాలు జరిగే ప్రదేశాలపై ప్రత్యేక నిఘా పెంచాలని సూచించారు. ఎక్కడైనా అక్రమంగా మందుగుండు సామగ్రి తయారు చేసినా, విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం వున్నా 100/112 నెంబరుకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించేలా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. గతంలో జరిగిన ఘటనలతో ప్రమేయం ఉన్న వ్యక్తులను గుర్తించి ఇప్పటి వరకు 1,223 మందిని బైండోవర్ చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.42,36,400 విలువైన దీపావళి మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. బాణసంచా విక్రయదారులు ఈ క్రింది నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

1 బాణసంచా నిల్వచేసే కేంద్రాల నిర్వాహకులు, తయారీ చేసేవారు, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలి.

2 బాణసంచా సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు ప్రజల నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలి.

3 ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నిటినీ తప్పనిసరిగా పాటించాలి.

4 అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి.

5 బాణసంచా విక్రయ దుకాణాలను జనావాసాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్‌కు దూరంగా అధికారులు సూచించిన ప్రదేశంలోనే అమ్మకాలు చేయాలి.

6 బాణసంచా విక్రయ దుకాణాల మధ్య కనీస నిర్దిష్ట దూరం ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి.

7. ప్రతి దుకాణం వద్ద అగ్ని నిరోధక సిలిండర్లు, తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో వుంచాలి.

8. మైనర్లను బాణసంచా నిల్వచేసే కేంద్రాల వద్ద, తయారీ, విక్రయ పనుల్లో వినియోగించరాదు.

9. లైసెన్స్ కలిగి ఉన్న విక్రయిదారులు లైసెన్స్ లేని వారికి విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించినా, దానికి లైసెన్స్‌దారులే పూర్తి బాధ్యత వహించాలి.

10. లైసెన్స్ కలిగిన విక్రయదారులు తమ లైసెన్స్‌ను దుకాణం వద్ద తప్పనిసరిగా అందరికీ కనిపించేలా ఉంచాలి.

11. అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయాల్లో మాత్రమే విక్రయాలు జరపాలి. అలాగే దీపావళి రోజున సాయంత్రం ఐదు గంటల తరువాత ఎటువంటి అమ్మకాలూ జరపకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

స్కిల్ కేసులో ఆ పేరు 'పొరపాటే'..

ప్రజాశక్తి-అమరావతి

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి ఎపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారు రాజేష్ పేరును పొరపాటున నిందితుడు అని తమ వెబ్‌సైట్‌లో పేర్కొన్నట్లు సిఐడి హైకోర్టుకు తెలియజేసింది. ఆ పేరు తొలగింపునకు అధికారులకు మౌఖికంగా ఉత్తర్వులు ఇచ్చారని సిఐడి తరఫున ప్రత్యేక పిపి వివేకానంద చెప్పారు. తన పేరును సాక్షి, ఆ తర్వాత నిందితుడిగా పేర్కొంటూ సిఐడి వెబ్‌సైట్‌లో ఉండటాన్ని సవాల్ చేస్తూ రాజేష్ దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. తెలంగాణలో నివాసముండే పిటిషనర్‌కు నోటీసులు ఇచ్చే అధికారం ఎపి సిఐడికి లేదని సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు వాదించారు.

పిటిషనర్ కోసం లుక్‌ఔట్ నోటీసు కూడా ఇచ్చారన్నారు. పిటిషన్‌ను కొట్టేయాలని సిఐడి కోరింది. కౌంటర్ వేసేందుకు గడువు కావాలని కోరడంతో విచారణ ఈ నెల 17కు వాయిదా పడింది.

నోటీసుల జాప్యంపై చర్యలకు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ నిధులు మళ్లింపు అభియోగాలపై సిఐడి నమోదు చేసిన కేసు దర్యాప్తును సిబిఐకి బదిలీ చేయాలంటూ మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ వేసిన పిటిషన్ శుక్రవారం విచారణకు వచ్చింది. గతంలో హైకోర్టు జారీ చేసిన నోటీసులు ఆలస్యంగా అమలయ్యాయని ఉండవల్లి తరఫున సీనియర్ న్యాయవాది కెజి కృష్ణమూర్తి చెప్పారు. గత అక్టోబరు 13న ప్రతివాదులకు కోర్టు నోటీసులు జారీ చేస్తే ఈ నెల 9న హైకోర్టు రిజిస్ట్రీ నుంచి ప్రతివాదులకు నోటీసులు అందాయన్నారు. ఆలస్యానికి కారణమైన రిజిస్ట్రీపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి జాప్యానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. ప్రధాన కేసులో కౌంటర్లు దాఖలు చేయాలని రాష్ట్రాన్ని, సిఐడిని ఆదేశించింది. విచారణ ఈ నెల 29కి వాయిదా వేస్తూ జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ మండవ కిరణ్మయితో కూడిన ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

కులతత్వాన్ని పెంచి పోషిస్తోన్న మోడీ

- **నేడు బిజెపి కార్యాలయాల ముట్టడి : అరుణ్‌కుమార్**

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

ఇప్పటి వరకు మతతత్వ పార్టీగా ఉన్న బిజెపి ఇప్పుడు కులతత్వాన్ని పెంచి పోషించే పార్టీగా మారిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్‌కుమార్ విమర్శించారు. హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప సభకు ప్రధాని ముఖ్య అతిథిగా హాజరవ్వడం మాల, మాదిగల మధ్య వైరాన్ని పెంచడమేనని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా హైదరాబాద్‌లో సభకు మోడీ హాజరు కావడం సరికాదన్నారు. మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ జెఎసి పిలుపు మేరకు రాష్ట్రంలో బిజెపి కార్యాలయాలను శనివారం ముట్టడించాలని కోరారు. మాలల సత్తా తెలియజేసేందుకు జనవరిలో లక్షలాది మందితో విజయవాడలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ మాలమహానాడు అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ.. తెలంగాణలోనూ మోడీ పర్యటనకు వ్యతిరేకంగా బిజెపి ఆఫీసు ఎదుట ఆందోళన చేస్తామని తెలిపారు. మాల మహాసభ నాయకులు మల్లెల వెంకట్రావ్, ఎబిజి పార్టీ నాయకులు పంతగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగు అతులాకుతలం

- **ముందు చూపు లేక ఎండిన పంటలు**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల కింద సాగు ఈ ఏడాది అతలాకుతలం అయ్యింది. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు వుంటాయని ఐఎండి హెచ్చరించినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం రైతులకు శాపంగా మారింది. రైతులకు ముందస్తు హెచ్చరికలు ఏమాత్రం జారీ చేయకపోవడంతో వరి, పత్తి, మిరప లాంటి పంటలను వారు సాగు చేసి తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది 13 లక్షల హెక్టార్లలో వరిని సాగుచేశారు. అంతే స్థాయిలో మిరప కూడా సాధారణ సాగు వుంది. పత్తి, మిరపకు మార్చి వరకు నీరివ్వాల్సి వుంది. సెప్టెంబర్ దాకా పంట కాల్వల్లో నీరు పారగా అక్టోబర్ నుండి నిలిచిపోవడంతో వరి పంట పొట్టదశలో ఎండిపోయిన దుస్థితి ఏర్పడింది. కర్నూలు, నంధ్యాల, గుంటూరు, బాపట్ల, ఎన్‌టిఆర్ లాంటి జిల్లాల్లో వరిపంట వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రబీలో సాధారణ సాగు 8.2 లక్షల హెక్టార్లు కాగా ప్రాజెక్టుల్లో ఎక్కడా నీరు కనిపించకపోవడంతో ఈ ఏడాది కేవలం 30 వేల హెక్టార్లలోనే బోర్ల కింద సాగు చేశారు. ప్రాజెక్టుల్లో ఉన్న కొద్దిపాటి నీటిని సక్రమంగా వినియోగించకుండా విద్యుత్‌కు ఉపయోగించడంతో రాష్ట్రంలో వేసవికి ముందే ప్రాజెక్టులన్నీ డెడ్ స్టోరేజీలోకి పోయాయి. ఈ ఏడాది శ్రీశైలం డ్యామ్‌లోకి మొత్తంగా 134 టిఎంసిలు రాగా ఇందులో దాదాపు 43 టిఎంసిల నీటిని విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగించడం ఆందోళన కలిగించే అంశం. రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం డ్యామ్‌లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాని కెఆర్ఎంబికి లేఖ రాయడం మినహా గట్టిగా ఒత్తిడి చేయలేదు. దీంతో శ్రీశైలంలో 43 టిఎంసిల నీరు విద్యుత్ ఉత్పత్తికి ఖర్చు చేశారు. కృష్ణా డెల్టాకు పట్టిసీమ నుండి నీటిని తీసుకునే అవకాశం వున్నా ప్రభుత్వం ఆవైపుగా చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వం సరిగా వ్యవహరించకపోవడంతో ఎండిన పంటలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇరిగేషన్, సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమం చివరలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు జరిగే 56వ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను సిఎం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి.అంజాద్ బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపి అవినాష్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ధనుంజయరెడ్డి, ఒఎస్‌డి కృష్ణ మోహన్‌రెడ్డి, కలెక్టర్ వి.విజయ్‌రామరాజు తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్ పయనిస్తున్న కారుకు స్వల్ప ప్రమాదం

వేముల మండల నాయకులతో సమావేశం అనంతరం తిరిగి గెస్ట్‌హౌస్‌కు కారులో ముఖ్యమంత్రి వెళ్తున్న సమయంలో చిన్న ప్రమాదం చోటు చేసుకుంది. సిఎం కాన్వాయ్‌లోని ఒక వాహనం ఆయన ప్రయాణిస్తున్న వాహనాన్ని వెనుక నుంచి ఢీకొంది. అయితే, సిఎంకు ఎలాంటి ప్రమాదమూ జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యమంత్రి ఆ కారు దిగి మరో వాహనంలో వెళ్లారు.

సంగం డెయిరీ అక్రమాలపై న్యాయ పోరాటం

- మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సంగం డెయిరీని ధూళిపాళ్ల నరేంద్ర అక్రమంగా తన గుప్పెట్లో పెట్టుకున్నారని, ఈ అంశంపై న్యాయ పోరాటం చేస్తామని పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు మ్యాక్స్ చట్టాన్ని తెచ్చి తన మనుషులకు అడ్డగోలుగా డెయిరీలను కట్టబెట్టారని తెలిపారు. చిత్తూరు డెయిరీని సర్వనాశనం చేశారని విమర్శించారు. సంగం, విశాఖ, కృష్ణా డెయిరీలను తన వారి చేతిలో పెట్టారన్నారు. 73 ఎకరాల సంగం డెయిరీకి చెందిన భూములపై రూ.150 కోట్ల అప్పులు తెచ్చుకున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను దోచుకునే టిడిపి నేతలు తమపై ఆరోపణలు చేయడమేంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో అమూల్ పేరు వింటే టిడిపికి నిద్ర పట్టటం లేదన్నారు.

శ్రీవారి వైకుంఠ దర్శన టికెట్లు 21 నిమిషాల్లో ఖాళీ

- రూ.6.75 కోట్ల ఆదాయం

ప్రజాశక్తి -తిరుమల

వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన టికెట్లను టిటిడి శుక్రవారం ఆన్‌లైన్‌లో పెట్టింది. కేవలం 21 నిమిషాల వ్యవధిలోనే టికెట్లు మొత్తం విక్రయం అయ్యాయి. డిసెంబర్ 23వ తేదీ నుండి జనవరి 1వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నట్టు టిటిడి ఇప్పటికే ప్రకటించింది. ఆ సమయంలో శ్రీవారి దర్శనం కోసం యాత్రికులకు ప్రత్యేకంగా 2.25 లక్షల రూ.300 దర్శన టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో పెట్టింది.. ఈ వైకుంఠ ద్వార దర్శన టికెట్లు డిసెంబరు 23 నుంచి జనవరి 1 వరకు వర్తించనుండగా.. రోజుకి 22,500 టికెట్ల చొప్పున మొత్తం 2.25 లక్షల టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. వైకుంఠ ద్వారా దర్శనం టికెట్ల విక్రయం ద్వారా టిటిడికి రూ. 6.75 కోట్లు ఆదాయం వచ్చింది.

శ్రీవారి అభిషేక సేవలో మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే

మహారాష్ట్ర సిఎం ఎక్ నాథ్ షిండే కుటుంబ సమేతంగా తిరుమలకు వచ్చారు. గురువారం రాత్రి ప్రత్యేక విమానంలో తిరుపతికి చేరుకున్న ఆయన కుటుంబం రోడ్డు మార్గంలో తిరుమల చేరుకున్నారు. శుక్రవారం ఉదయం అభిషేక సేవలో శ్రీవారిని సందర్శించుకున్నారు. సిఎం షిండే వెంట మహారాష్ట్రకు చెందిన టిటిడి పాలక మండలి సభ్యులు సౌరభ్ భోరా, మిలింద్ నర్వేకర్ ఉన్నారు. శ్రీవారి దర్శనం అనంతరం షిండే తిరుమల నుంచి ముంబైకి తిరిగి వెళ్లారు.

ఫలించిన పేదల పోరాటం

- ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ హైకోర్టు ఆదేశం
- పెనుకొండలో నిర్మాణ పనులు చేపట్టిన బాధితులు



పునాదులకు గుంతలు తీసి పనులు ప్రారంభిస్తున్న వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-పెనుకొండ

ఇళ్ల పట్టాల కోసం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో పేదలు చేపట్టిన పోరాటం ఫలించింది. వారి న్యాయమైన సమస్యను హైకోర్టు గుర్తించింది. పేదలకు ఇళ్లు పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలంటూ రెవెన్యూ అధికారులను ఆదేశించింది. పెనుకొండలో ఇళ్లు లేని నిరుపేదలు స్థలాల కోసం గత ఆరు నెలలుగా సిపిఎం, వ్యకాసం ఆధ్వర్యంలో భూ స్వాధీన ఉద్యమం నిర్వహిస్తున్నారు. పెనుకొండ పట్టణ సమీపంలోని మడకశిర రోడ్డులో ఉన్న ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్నారు. అయితే రెవెన్యూ అధికారులు పోలీసుల సాయంతో గుడిసెలను నెల రోజుల క్రితం కూల్చివేశారు. అక్కడున్న పేదలను బలవంతంగా బయటకు గెంటేశారు. దీంతో, వారంతా సిపిఎం ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించారు. తమకు న్యాయం చేయాలంటూ అక్టోబర్ 15న వాజ్యం వేశారు. ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేదలకు అక్కడే పట్టాలు ఇవ్వాలని, ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చేంత వరకు వారిని అక్కడి నుంచి ఖాళీ చేయొచ్చొదని అక్టోబర్ 30న హైకోర్టు తీర్పు వెలువరించింది. హైకోర్టు తీర్పుపై పేదలు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఇళ్ల నిర్మాణాలకు పునాదులు తీసి పనులు చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20లోపు పెనుకొండలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేకుంటే 21న తామే పేదల పక్షాన నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, నారాయణ, పేదలు పాల్గొన్నారు.

ఫైబర్‌నెట్‌లో కొత్త సినిమా 'ఓటు'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఓటు అనే కొత్త సినిమాను థియేటర్లలో కాకుండా సినిమా నిర్మాణ సంస్థలు నేరుగా ఎపి ఫైబర్‌నెట్‌లో విడుదల చేస్తున్నాయని, ఫైబర్‌నెట్ సబ్‌స్క్రైబరులంతా ఓటు సినిమా కోసం రూ.39తో రీఛార్జ్ చేసుకుంటే సినిమా రిలీజ్ రోజే మొదటి సినిమా చూడొచ్చని ఎపి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ గౌతమ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలో ఎపి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన ఓటు హీరో శౌర్య, నిర్మాత రామకృష్ణతో కలిసి సినిమా పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫైబర్‌నెట్ సబ్‌స్క్రైబర్లంతా దీపావళి కానుకగా ఈ సినిమాను తక్కువ ధరకే కుటుంబమంతా చూడొచ్చని తెలిపారు.

20, 21 తేదీల్లో 30 గంటల నిరసన దీక్ష

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృష్ణా జలాల పున:పంపిణీపై కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్, కరువు సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో విజయవాడలో 30 గంటల నిరసన దీక్ష చేపట్టనున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. విజయవాడలోని దాసరి భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిరసన దీక్ష పోస్టరును ఆవిష్కరించారు. వారం రోజులపాటు తమ పార్టీ బృందం రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని కరువు ప్రాంతాల్లో పంటల పరిశీలన చేసినట్లు ఆయన వెల్లడించారు. ఖరీఫ్ సీజన్‌లో 80 లక్షల ఎకరాల్లో పంటలు వేయాల్సి ఉండగా, 24 లక్షల ఎకరాల్లో వేయలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టపర్తి పర్యటనలో కరువు గురించి ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. వ్యవసాయశాఖ మంత్రి ఏమయ్యారో తెలియడం లేదన్నారు. ప్రభుత్వ యంత్రాంగమంతా 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఉండిపోతున్నారని రామకృష్ణ అన్నారు. చిక్ బళ్లాపూర్ రోడ్డు ప్రమాదంలో 13 మంది వలస కూలీలు చనిపోయారని, వలసలు నివారించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.

15 నుంచి కాఫీ గింజలు కొనుగోలు

పూలింగ్ ఏజెంట్ల ద్వారా గ్రామాల్లోనే సేకరణ : జిసిసి ఎమ్‌డి

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

ఈ నెల 15 నుంచి కాఫీ గింజల కొనుగోలును ప్రారంభించనున్నట్లు గిరిజన సహకార సంస్థ (జిసిసి) ప్రకటించింది. కిలో పార్చ్‌మెంట్ కాఫీ గింజలకు రూ.280, కిలో చెర్రీ గింజలకు రూ.145, కిలో రొబస్టా రకానికి రూ.70 ధరను ప్రకటించింది. జిసిసి ఎమ్‌డి జి.సురేష్‌కుమార్ ప్రజాశక్తితో మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలకు వెళ్లి రైతులకు జిసిసి ధర చెప్పి, కొనుగోలు చేసేలా పూలింగ్ ఏజెంట్లను నియమించనున్నామని తెలిపారు. గిరిజన రైతులు మార్కెట్‌కు తేవాల్సిన పనిలేకుండా గ్రామాల్లోనే కాఫీ గింజలను కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తామని చెప్పారు. ప్రయివేటు వ్యాపారులు కిలో పార్చ్‌మెంట్ కాఫీ గింజలకు రూ.180 నుంచి రూ.200, చెర్రీకి రూ.120 నుంచి 130, రొబస్టాకు రూ.50 చెల్లిస్తున్నారన్నారు. గతేడాది



రూ.20 కోట్ల విలువైన 996 మెట్రిక్ టన్నుల కాఫీ గింజలను కొనుగోలు చేశామని, ఈ ఏడాది వెయ్యి మెట్రిక్ టన్నులకుపైగా కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

అమెరికా కోర్టులో బైజూస్‌కు భారీ దెబ్బ

న్యూయార్క్ : కరోనా కాలంలో ఓ వెలుగు వెలిగిన ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో ఉన్న ఆ సంస్థకు అమెరికాలోని బైజూస్ యూనిట్‌ను రుణ దాతలు స్వాధీనం చేసుకోవడం సబబేనని డెలావేర్ కోర్టు తీర్పును ఇచ్చింది. బైజూస్ పలు సార్లు రుణ చెల్లింపు నిబంధనలను ఉల్లఘించిందని కోర్టు పేర్కొంది. బైజూస్‌కు రెడ్‌వుడ్ ఇన్వెస్ట్‌మెంట్స్, సిల్వర్ పాయింట్ క్యాపిటల్ సహా మరికొన్ని సంస్థలు 1.2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.10వేల కోట్లు) అప్పు ఇచ్చాయి. కరోనా తర్వాత బైజూస్ అప్పుల వాయిదాలు చెల్లించడంలో విఫలమైంది. దీంతో రుణదాతలు ఎంపిక చేసిన టిమోతీ పోల్ అనే వ్యక్తి కంపెనీకి చెందిన 'బైజూస్ ఆల్ఫా'లో ఏకైక డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నియామకం రుణ షరుతల ప్రకారమే జరిగినట్లు తాజాగా కోర్టు తేల్చింది. ఆయన నియామకాన్ని సవాల్ చేస్తూ బైజూస్ వేసిన పిటిషన్‌ను కొట్టిపరేసింది. రుణ ఎగవేతలకు పాల్పడినందు వల్ల టిమోతీ పోల్ నియామకం సరైన చర్య అని పేర్కొంది.

అశ్రునయనాల మధ్య డేవిడ్ అంత్యక్రియలు

- సిపిఎం నేతలు గఫూర్, వి.శ్రీనివాసరావు, బాబూరావు, కె.ఉమామహేశ్వరరావు నివాళి



నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాసరావు, తదితరులు

ప్రజాశక్తి-విజయవాడ/అమరావతి బ్యూరో

మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర ప్రధాన కార్యదర్శి ఎం. డేవిడ్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య విజయవాడ సింగ్‌నగర్‌లోని వాంబేకాలనీ శ్మశానవాటికలో శుక్రవారం ముగిశాయి. సింగ్‌నగర్ లూనా సెంటర్ నుంచి బయలుదేరిన అంతిమయాత్ర వాంబేకాలనీ, గంగానమ్మగుడి సెంటర్, కృష్ణా హోటల్ సెంటర్, ఎక్సెల్‌ప్లాంట్, వాంబేకాలనీ, శ్మశాన వాటిక వరకు సాగింది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, కె సుబ్బరావమ్మ,, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్‌కుమార్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు ముజఫర్ అహ్మద్, నర్సింహారావు, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాధ్, కె శ్రీదేవి, కోట కళ్యాణ్, బోయి సత్యబాబు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ముఖ్య అధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి రత్నావళి తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. నివాళలర్పించిన వారిలో ప్రజాశక్తి బ్యూరో చీఫ్ వి. సురేష్ తదితరులు ఉన్నారు.

తీరని లోటు: వి. శ్రీనివాసరావు

మున్సిపల్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని కృషి చేసిన ఎం.డేవిడ్ మృతి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లో డేవిడ్ స్వగృహం వద్ద భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టు ఉద్యమంలో అంకితభావంతో పనిచేశారని, నాయకుడిగా ఉన్నా కార్మికులతో కలిసిపోయే అరుదైన మనస్తత్వం డేవిడ్‌దని కొనియాడారు.

సామాన్య కార్మికులతో కలిసి పనిచేసిన నేత డేవిడ్ అని, ఆయన మృతి ఉద్యమానికి లోటని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వి.నాగేశ్వరరావు, సిహెచ్.నరసింగరావు తెలిపారు. అలుపెరుగని పోరాట యోధుడని ఎపిఆర్‌పిఎ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.శాస్త్రీ తెలిపారు. మున్సిపల్ ఉద్యోగులతోపాటు దళితుల సమస్యలపైనా పోరాడారని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి పేర్కొన్నారు. అంకితభావంతో తొలి నుంచి మున్సిపల్ రంగంలో పనిచేశారని అమరావతి రాజధాని పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి తెలిపారు.

హీరో గ్రూప్ ఛైర్మన్ నివాసంలో ఇడి సోదాలు



న్యూఢిల్లీ : దిగ్గజ ద్విచక్ర వాహన కంపెనీ హీరో మోటో కార్ప్ ఛైర్మన్ పవన్ ముంజల్ నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సోదాలు చేసింది. మనీ ల్యాండరింగ్ కేసులో సోదాలు చేసిన ఇడి రూ. 24 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేసింది. ఢిల్లీలో పవన్ ముంజల్‌కు చెందిన మూడు స్థిరాస్తులను పిఎంఎల్‌ఎ నిబంధనల కింద స్వాధీనం చేసుకుంది. పవన్ ముంజాల్ సహా ఇతరులు భారత్ నుంచి విదేశీ నగదును అక్రమంగా తరలించారనే ఆరోపణలపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్‌ఐ) ఫిర్యాదు ఆధారంగా ఇడి దర్యాప్తు చేస్తోంది. ఇంతక్రితం ఆగస్ట్ 1న కూడా ఇడి పవన్ ముంజల్ నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేసి రూ.25 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. దీంతో సీజ్ చేసిన మొత్తం ఆస్తులు రూ.50 కోట్లకు చేరాయి.

14 నుంచి జాతీయ పుస్తక వారోత్సవాలు

బ్రోచర్‌ను ఆవిష్కరించిన విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడలో ఈ నెల 14 నుంచి 20 వరకు జాతీయ పుస్తక వారోత్సవాలను నిర్వహించనున్నట్లు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ వెల్లడించింది. ఈ సందర్భంగా గవర్నరుపేటలోని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ రీసెర్చి లైబ్రరీ ఆవరణలోని వేమూరి అనిల్‌కుమార్ సాహిత్య వేదికలో పుస్తక వారోత్సవాలు బ్రోచర్‌ను శుక్రవారం నిర్వాహకులు ఆవిష్కరించారు. అనంతరం విజయవాడ బుక్ ఫెస్టివల్ కమిటీ అధ్యక్షులు టి మనోహర్‌నాయుడు, గౌరవాధ్యక్షులు బెల్లపు బాబ్జి, కార్యదర్శి కె లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి గోళ్ల నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ.. సాహితీవేత్తలు, పుస్తక ప్రియులు, కళాకారులు, రచయితలు, మేధావులు, విద్యార్థులు పుస్తక వారోత్సవాల్లో అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో పుస్తక రచనలు ఎంతో కీలకపాత్ర పోషించాయన్నారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కూడా అనేక పుస్తకాలు రచించారన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, జాతీయ పుస్తక వారోత్సవాలు, నెహ్రూ పుట్టినరోజు అన్నీ కలిసి ఒకేరోజు వచ్చాయన్నారు. ఈ నెల 14న ఉదయం 10:30 గంటలకు జాతీయ పుస్తక వారోత్సవాలను సిసిఎల్‌ఎ అడిషనల్ కమిషనరు ఎ మహ్మద్ ఇంతియాజ్ ప్రారంభిస్తారన్నారు. ముఖ్య అతిథిగా కేంద్ర సంగీత నాటక అకాడమీ బహుమతి గ్రహీత దీర్ఘాసి విజయభాస్కర్, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రావి శారద, జిఆర్‌కె అండ్ పోలవరపు సాంస్కృతిక సమితి గోళ్ల నారాయణరావు, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ టి మనోహర్‌నాయుడు హాజరుకానున్నారు.

15న సాయంత్రం ఆరు గంటలకు ముళ్లపూడి హాస్యరచనలు, ఆత్మీయ అతిథి నండూరి రాజగోపాల్, 16న సాయంత్రం ఆరు గంటలకు తెలుగు నాటక సాహిత్యం అనే అంశంపై కందిమల్ల సాంబశివరావు ప్రధాన ప్రసంగం చేయనున్నారు. సభకు ఆత్మీయ అతిథిగా పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ హాజరుకానున్నారని తెలిపారు. 17న జనరంజక కవిత్వం అనే అంశంపైన రావి రంగారావు ప్రసంగించనున్నారు. ఆత్మీయ అతిథిగా చలపాక ప్రకాష్ హాజరుకానున్నారు. 18న సాయంత్రం ఆరు గంటలకు జరగే సభలో నేటి బాలల కోసం సాహిత్యం అనే అంశంపై వల్లూరి శివప్రసాద్ ప్రసంగించనుండగా, ఆత్మీయ అతిథిగా భమిడిపాటి బాలా త్రిపుర సుందరి హాజరుకానున్నారు. 19న సాహిత్యం అందించిన మహిళా చైతన్యం అనే అంశంపై వాడ్రేవు వీర లక్ష్మీదేవి ప్రసంగించనుండగా, సభకు ఆత్మీయ అతిథిగా మందరపు హైమావతి హాజరు కానున్నారు. ఈ నెల 21న ముగింపు సభకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ పురస్కార గ్రహీత దండమూడి సుమతీ రామ్మోహనరావు, ఆత్మీయ అతిథిగా కలిమిశ్రీ, వికీపీడియా షేక్ రెహమానుద్దీన్ వ్యవహరించనున్నారని నిర్వాహకులు తెలిపారు. ప్రోగ్రామ్స్‌కు జివి పూర్ణచంద్, మంజులూరి కృష్ణకుమారి సమన్వయకర్తలుగా వ్యవహరించనున్నారు.

సంపాదకీయం

తిరగబెడుతున్న టి.బి.

ప్రపంచంలోనే అత్యధిక మంది క్షయ (టి.బి) వ్యాధిగ్రస్థులున్న దేశంగా భారత్ మరో అపఖ్యాతిని మూటగట్టుకుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ఈ నెల 8న విడుదల చేసిన టి.బి నివేదికలో పలు దిగ్భ్రాంతికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రపంచంలోని మొత్తం టి.బి వ్యాధిగ్రస్థుల్లో నాలుగో వంతు మంది (27 శాతం) భారత్‌లోనే ఉన్నట్లు తేల్చింది. 2022లో దేశంలో 28.2 లక్షల టి.బి కేసులు వెలుగుచూశాయి. 192 దేశాల్లో సేకరించిన డేటా ప్రకారం...2022లో ప్రపంచవ్యాప్తంగా 75 లక్షల మంది టి.బి బారిన పడ్డారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ టి.బి కేసుల మానిటరింగ్ చేపట్టిన తొలి ఏడాది 1995 నుంచి చూస్తే అత్యధిక మంది క్షయ బారిన పడిన సంవత్సరంగా 2022 రికార్డులకెక్కింది. గత రెండు దశాబ్దాలతో పోలిస్తే అనేక దేశాల్లో టి.బి కేసుల సంఖ్య ప్రతి యేటా 2 శాతం చొప్పున తగ్గుతూ వస్తుండగా ప్రపంచం మొత్తం మీద మాత్రం 3.9 చొప్పున పెరుగుతున్నాయి. అత్యధిక టి.బి కేసులున్న దేశాల్లో మన తర్వాత ఇండోనేషియా (పది శాతం), చైనా (7.1 శాతం), ఫిలిప్పీన్స్ (7 శాతం), పాకిస్తాన్ (5.7 శాతం), నైజీరియా (4.5 శాతం), బంగ్లాదేశ్ (3.6 శాతం), కాంగో (3 శాతం) నిలిచాయి. ప్రపంచంలోనే ఆర్థికంగా అత్యంత శక్తివంతమైన దేశాల సరసన భారత్‌ను నిలుపుతున్నామని గొప్పలు చెబుతున్న పాలకులు ఇరుగుపొరుగునున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల వంటి మనకంటే పేద దేశాల్లో పరిస్థితి మెరుగ్గా ఉండటం సిగ్గుపడాల్సిన అంశం. 2022లో 28.2 లక్షల టి.బి కేసులుంటే 3.42 లక్షల మంది క్షయ బారిన పడి తనువు చాలించారు. దేశంలో మరో ఆందోళనకర అంశం మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ (ఎండిఆర్) టి.బి కేసులు 1.1 లక్షలున్నాయి. ఎండిఆర్ కేసులు అధికంగా ఉండటమంటే అది ప్రజారోగ్య సంక్షోభానికి ప్రతిబింబమని డబ్ల్యుహెచ్ఓ తన నివేదికలోనే హెచ్చరించడం గమనార్హం. మలేరియా, కుష్టు, క్షయ వంటి ప్రమాదకర వ్యాధుల నిర్మూలనకు భారీ స్థాయిలో టీకాల కార్యక్రమాన్ని చేపట్టామంటూ ప్రచార బాకాలూదుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ డొల్లతనాన్ని డబ్ల్యుహెచ్ఓ నివేదిక బట్టబయలు చేస్తోంది. వాస్తవానికి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అంతర్జాతీయంగా భారత ఆర్థిక, ఆరోగ్య స్థితిగతులపై అపఖ్యాతి మూటగట్టుకుంటూనే వుంది. పేదరికం, నిరుద్యోగం, ఆనారోగ్యం ఇలా..ఏ అంశాన్ని తీసుకున్నా ఇరుగుపొరుగు దేశాల కంటే భారత్ అధ్వానమైన స్థితిలో ఉందంటూ ప్రతిష్టాత్మక సంస్థల అధ్యయన నివేదికలు పేర్కొంటున్నాయి. అయినప్పటికీ పాలకుల్లో చలనం లేదు. పచ్చి అబద్దాలతో, ప్రచార్భాటాలతో మసిపూసి మారేడుకాయ చేసి ప్రజలను మభ్యపెడుతున్నారు.


వాడుక భాషలో టి.బి గా పిలిచే క్షయ వ్యాధి ట్యుబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల సంభవిస్తుంది. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుంది. కానీ మెదడు, మూత్రపిండాలు, వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపైనా తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రభుత్వాలు కేసుల నమోదుకు లక్ష్యాలను నిర్దేశించి చేతులు దులిపేసుకుంటుండంతో చాప కింద నీరులా ఈ వ్యాధి విజృంభిస్తూనే వుంది. పొగ, గుట్కా, మద్యపాన అలవాట్లతో రోగ నిరోధక శక్తి తగ్గించుకుంటూ టి.బి బారిన పడుతున్నవారు కొందరైతే..వ్యాధి సోకినా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా మరొకరికి వ్యాప్తి చేస్తున్నవారు మరికొందరు. ఇదంతా అవగాహనాలేమితో జరుగుతున్న దారుణం. క్షయ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధి అయినా కూడా సరైన సమయంలో గుర్తించి పోషకాహారం తీసుకొంటూ మందులు వాడితే నివారణ సాధ్యమే. కానీ ప్రపంచ ఆకలి సూచీలో అట్టడుగునున్న భారత్‌లో పోషకాహారం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. క్షయ వ్యాధిగ్రస్థులకు నెలకు రూ.500 చొప్పున పోషకాహారం కోసం విదిలిస్తున్నారు. దీంతో ఆ డబ్బు చాలక, క్షయ వ్యాధిని లెక్క చేయక బతుకు జీవుడా అంటూ నిరుపేదలు పనులకు వెళ్తున్నారు. అలా వెళ్లినవారితో అది మరింత మందికి వ్యాప్తి చెందుతోందన్నది ఆరోగ్య నిపుణుల విశ్లేషణ. పాలకులు ఇప్పటికైనా కేసుల గుర్తింపు చర్యలను ముమ్మరం చేసి, వ్యాధిగ్రస్థులకు సంపూర్ణ పోషకాహారం అందించే వేతన భృతి కల్పించి మెరుగైన వైద్య సేవలందించడమే క్షయ నివారణకు మార్గం.

మహనీయుల మాట



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.

- డా॥ బి.ఆర్. అంబేద్కర్, భారత రాజ్యాంగ నిర్మాత.



అభిప్రాయం

ఓటరు లిస్టు పక్కాగా చేయలేమా?

దేశంలో ఎన్నికల హడావిడి మొదలైంది. మన రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణలు జరుగుతున్నాయి. ఈ ఓటర్ల జాబితాల చుట్టూ వివాదాలు ముసురుకుంటున్నాయి. వైసిపి వారు తమ ఓట్లను తొలగిస్తున్నారని తెలుగుదేశం వారు, తెలుగుదేశం వారే తొలగించారని వైసిపి వారు పరస్పరం దూషించుకుంటున్నారు. ఈ తగువును ఢిల్లీ వరకూ తీసుకెళ్ళారు. ఏది ఏమైనా మన రాష్ట్రంలో ఓటరు లిస్టులు పక్కాగా లేవన్నది నిర్వివాదాంశం. మన రాష్ట్రంలోనే కాదు, దేశం మొత్తంలో కూడా అదే పరిస్థితి. ఎన్నికల రోజున కొంతమంది మీడియా ముందుకు వచ్చి తమ ఓట్లు తొలగించారని వాపోవటం సర్వ సాధారణంగా మారింది. 76 ఏళ్ళ స్వతంత్రం అనంతరం కనీసం ఓటరు లిస్టులు కూడా పక్కాగా తయారు చేసుకోలేని దుస్థితిలో మనం వున్నాం.

మన దేశంలో ఓటరు లిస్టులు పక్కాగా లేకపోవటానికి కారణం, జనాభాకు సంబంధించిన పక్కా సమాచారం ప్రభుత్వాల దగ్గర లేకపోవటమే. ఎవరు ఎక్కడ ఉంటున్నారో రికార్డులు ఉండవు. గ్రామాల నుండి పట్టణాలకు వచ్చి నివాసం ఏర్పరచుకున్నా, పట్టణాలలో ఒక ఇంటి నుండి మరొక ఇంటికి మారినా ప్రభుత్వాలకు ఆ వివరాలు అవసరంలేదు. ఎవరైనా ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి వచ్చి నివాసముంటున్నా మన ప్రభుత్వాలకు ఆ విషయం తెలియదు. తెలపాల్సిన అవసరం కూడా లేదని వచ్చిన వారు భావిస్తారు. ఆధార్ కార్డు మార్చుకోవాల్సి వచ్చినప్పుడో, ప్రభుత్వ పథకాలు పొందాల్సి వచ్చినప్పుడో, బ్యాంకు ఎకౌంటు ప్రారంభించాల్సి వచ్చినపుడో మన అడ్రసులు ప్రభుత్వాలకు అవసరమవుతాయి. అవి కూడా ఆ ప్రయోజనం వరకే పరిమితం. మనం ఒక ఊళ్లో నివశిస్తుంటే, మరొక ఊళ్లో మన ఓటు ఉంటుంది. ఉన్న ఊరికి ఓటు బదిలీ చేయమని దరఖాస్తు చేస్తే, అంతకు ముందున్నచోట ఓటును తొలగిస్తున్నారు తప్ప, కొత్త చోట ఓటు ఇవ్వటం లేదనే ఫిర్యాదులున్నాయి.

జాతీయ డేటా బేస్‌నుండి తీసుకొని ఓటర్ లిస్టులు తయారు చేయటమనేది ఇటలీ, ఫ్రాన్స్‌లతో సహా చాలా యూరప్ దేశాలలో ఉంది. మనకు పదేళ్లకోసారి జనాభా లెక్కలు తీస్తుంటారు. అప్పుడైనా డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని మన పాలకులకు తోచదు. ఆ తర్వాత మరల పదేళ్ల మధ్య కాలంలో జనాభా పెరుగుదలను ఉజ్జాయింపుగా లెక్కలు వేస్తారు తప్ప, జనన మరణాలు తప్పని సరిగా నమోదు చేయటం, ప్రతి నివాసి చేత మున్సిపల్ లేదా గ్రామ పంచాయతీలలో నమోదు చేయించి డేటా బేస్ ఏర్పాటు చేయటం లేదు. జనాభా డేటా బేస్ ఏర్పాటు చేస్తే ఓటరు లిస్టులు ప్రత్యేకంగా తయారు చేయనవసరం ఉండదు. జనాభా లెక్కలు కూడా సులువుగా తేలతాయి. రోజువారీ జనాభా లెక్కలు కూడా తేలతాయి.


మన దేశంలో చదువు తక్కువని, అది సాధ్యం కాదని అనుకోవటం పొరపాటు. ఆధార్ కార్డు తప్పని సరి చేసినప్పుడు ఈ చదువులేని జనాభానే ఆధార్ కార్డుల కోసం క్యూలలో నిలబడి ఆధార్ కార్డు పొందారు. పక్కాగా ప్లాన్ చేసి ఇంటింటికీ తిరిగి నమోదు చేస్తే డేటా బేస్ ఏర్పాటు అసాధ్యమేమీ కాదు. ఆ తర్వాత జరిగే మార్పులు చేర్పులు కూడా చట్టబద్ధం చేసి కఠినంగా అమలు చేస్తే యూరప్‌లాంటి ఫలితాలు పొందటం సుసాధ్యమే. ఎన్నికల వ్యవస్థ బలోపేతం కావాలంటే పక్కా ఓటరు లిస్టులనేది అవసరం.

ఇవి జరగాలంటే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలన్న ఆలోచన పాలకులకు ఉండాలి. ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీలో భారతీయులు చాలా గొప్పవాళ్ళని, ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థలకు మా వాళ్ళే సి.ఇ.ఓలని గప్పాలు కొట్టే మన పాలకులు, మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవటానికి అదే ఐటీని వాడుకోవాలని భావించరు. ప్రపంచంలో మాది అతి పెద్ద ప్రజాస్వామ్యమని ప్రచారార్భాటాలు తప్ప ఆ ప్రజాస్వామ్యానికి మొదటి మెట్టయిన ఓటరు లిస్టులు పక్కాగా తయారు చేయటానికి చర్యలు చేపట్టరు. ఓట్లను, ఎన్నికలను తమ స్వార్థ ప్రయోజనాలకు బాటలుగా చూడటమే దీనికి కారణం. ప్రజాస్వామ్యవాదులు, ప్రగతిశీలవాదులు తప్పనిసరిగా పక్కా ఓటరు లిస్టుల తయారీ కోసం పాలకులపై ఒత్తిడి తేవాల్సి వుంది.

- యం.వి. ఆంజనేయులు, టాక్స్ పేయర్స్ అసోసియేషన్ సెక్రటరీ, విజయవాడ.

రైల్వే ప్రమాదాలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం

విశ్లేషణ



సి.హెచ్.నర్సింగరావు



> రైల్వే ప్రమాదాలకు కేంద్ర ప్రభుత్వ విధానాలే ప్రధాన కారణం. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలకు పెద్ద పీట వేస్తున్నది. పర్మినెంట్ కార్మికుల స్థానంలో కాంట్రాక్టీకరణ తీవ్రంగా పెరుగుతోంది. దేశవ్యాప్తంగా గతంలో రైల్వే శాఖలో సుమారు 20 లక్షల మంది పర్మినెంట్ కార్మికులుండేవారు. నేడు పర్మినెంట్ కార్మికుల సంఖ్య 12 లక్షలకు పడిపోయింది. వీరిలో 6 లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులే. గతంలో 8,417 రైల్వే ట్రాక్‌లు వుండగా, నేడు 12,734కు పెరిగాయి. ట్రాక్ మెయిన్‌టెనెన్స్, సిగ్నలింగ్ లాంటి కీలక భద్రత విభాగాల్లో కూడా పర్మినెంట్ పోస్టులను కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయడం లేదు. 1.7 లక్షల భద్రత పోస్టులు నేడు రైల్వేల్లో ఖాళీగా ఉన్నాయి. కంట్రోల్ ఆఫ్ ఆడిటింగ్ జనరల్ (కాగ్) నివేదిక ప్రకారం రైల్వే భద్రతా నిధులను పక్కదారి పట్టించారని రైల్వే డిపార్ట్‌మెంట్‌పై కాగ్ అక్షింతలు వేసింది. అయినా రైల్వే తన తీరు మార్చుకోకపోవడం విచారకరం.

భారత రైల్వేలు నేడు ప్రమాదాలకు ప్రసిద్ధిగాంచాయి. గత ఆరు మాసాల్లో ఆరు తీవ్ర ప్రమాదాలు జరిగాయి. ఒరిస్సా బాలాసోర్ జిల్లాలోని బాహనగర్ బజార్ రైల్వే స్టేషన్‌లో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మూడు రైళ్లు ఢీకొన్నాయి. 296 మంది మృతి చెందారు. 1200 మంది తీవ్రంగా గాయపడ్డారు. విజయనగరం జిల్లాలోని కంటకాపల్లి రైల్వే స్టేషన్ వద్ద జరిగిన ప్రమాదంలో మూడు రైళ్లు గుద్దుకున్నాయి. ఇద్దరు లోకో పైలెట్లు, ఒక గార్డుతో సహా 14 మంది మృతి చెందారు. అనేక మంది గాయపడ్డారు. ప్రమాదం జరిగిన అక్టోబర్ 29వ తేదీ ఉదయం నుండి ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ సక్రమంగా పనిచేయడం లేదని గుర్తించినా రైళ్లను నడపాలని అధికారులు నిర్ణయించారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి నుంచే విశాఖపట్నంలోని గోపాలపట్నం నుంచి విజయనగరం రైల్వేస్టేషన్ వరకు ఆటోమేటిక్ సిగ్నల్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. ఆటోమేటిక్ సిగ్నలింగ్‌లో తరచుగా లోపాలు బయటపడ్డాయి. అయినా నేటికీ లోపాలను పూర్తిగా సరిచేయలేకపోయారని, దీనివల్ల లోకో పైలెట్లకు, స్టేషన్ మాస్టర్లకు కూడా గందరగోళ పరిస్థితులు తలెత్తాయని అనేక మంది భావిస్తున్నారు. లోపాలు తలెత్తినా రైళ్లను తిప్పడం ఆపరాదని రైల్వే నియమాల వల్ల రైల్వే అధికారులు ప్రయాణాలు ఆపకుండా రైళ్లను నడిపించారు. ఈ ప్రమాదాలపై జరిగిన దర్యాప్తులన్నీ మసిబూసి మారేడుకాయ చందంగా ఉన్నాయి. చీఫ్ రైల్వే సేఫ్టీ కమిషనర్, హైపవర్ కమిటీ లాంటి కమిటీలను రైల్వే బోర్డు ఒత్తిడి చేసి తమకు అనుకూలంగా రిపోర్టులు తయారు చేయిస్తున్నారు. వీరి దర్యాప్తులన్నీ కార్మికుల మీద నెపం వేస్తున్నాయి. ప్రభుత్వం అసలు కారణాలు పక్కకు పెడుతున్నది. ప్రతి ప్రమాదంలో వాస్తవాలు వెలికితీసి ప్రమాదాలను అరికట్టే తక్షణ చర్యలు చేపట్టే వరకు ఈ దుర్ఘటనలు కొనసాగుతూనే ఉంటాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైల్వే ప్రమాదాలపై తన తప్పుడు విధానాలను మార్చుకోవాలి.

రైల్వే ప్రమాదాలకు కేంద్ర ప్రభుత్వ విధానాలే ప్రధాన కారణం. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలకు పెద్ద పీట వేస్తున్నది. పర్మినెంట్ కార్మికుల స్థానంలో కాంట్రాక్టీకరణ తీవ్రంగా పెరుగుతోంది. దేశవ్యాప్తంగా గతంలో రైల్వే శాఖలో సుమారు 20 లక్షల మంది పర్మినెంట్ కార్మికులుండేవారు. నేడు పర్మినెంట్ కార్మికుల సంఖ్య 12 లక్షలకు పడిపోయింది. వీరిలో 6 లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులే. గతంలో 8,417 రైల్వే ట్రాక్‌లు వుండగా, నేడు 12,734కు పెరిగాయి. ట్రాక్ మెయిన్‌టెనెన్స్, సిగ్నలింగ్ లాంటి కీలక భద్రత విభాగాల్లో కూడా పర్మినెంట్ పోస్టులను కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయడం లేదు. 1.7 లక్షల భద్రత పోస్టులు నేడు రైల్వేల్లో ఖాళీగా ఉన్నాయి. కంట్రోల్ ఆఫ్ ఆడిటింగ్ జనరల్ (కాగ్) నివేదిక ప్రకారం రైల్వే భద్రతా నిధులను పక్కదారి పట్టించా రని రైల్వే డిపార్ట్‌మెంట్‌పై కాగ్ అక్షింతలు వేసింది. అయినా రైల్వే తన తీరు మార్చుకోక పోవడం విచారకరం.

గతంలో 50 కిలోమీటర్ల స్పీడుతో పరిగెత్తే రైళ్లు నేడు 130 కిలోమీటర్ల వేగంతో పరుగెడుతున్నాయి. కానీ స్పీడుకు తగిన విధంగా రైల్వే ట్రాక్ నిర్వహణ లేదు. కాంట్రాక్టర్లు తూ.తూ. మంత్రంగా మెయిన్‌టెనెన్స్ చేస్తున్నారు. మనుషులకు బదులు యాంత్రీకరణ శరవేగంగా పెరిగింది. సాంకేతిక అభివృద్ధి కారణంగా బుల్లెట్ ట్రైన్లు, వందేభారత్‌లు ప్రవేశపెడుతున్నామని కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్నది. ప్రతి వందేభారత్ ట్రైన్‌ను ప్రధానమంత్రే ఆన్‌లైన్‌లో ప్రారంభోత్సవం చేస్తున్నారు. అదే సమయంలో పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యానికి తగినట్లుగా లోకో పైలెట్లకు శిక్షణ ఇవ్వడం లేదు. వాల్తేరు డివిజన్‌లో ఒక్కరోజు మాత్రమే ట్రైనింగ్ ఇస్తారు.

కంటకాపల్లి ప్రమాదంలో రాయగడ పాసింజర్ లోకో పైలెట్‌కు ఒక్కరోజు కూడా శిక్షణ ఇవ్వలేదు. దక్షిణ రైల్వేలో మూడు రోజులు ట్రైనింగ్ ఇస్తారు. మూడు రోజులు కూడా ఏ మాత్రం చాలవని లోకో పైలెట్లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ప్రాథమిక ట్రైనింగ్ రెండు సంవత్సరాలు ఉండేది. నేడు ఒక సంవత్సరానికి తగ్గించారు. ట్రైనింగ్ లేకుండా నేను పని చేయనని "ఎస్పీ మౌర్యా" అనే లోకో పైలెట్ యాజమాన్యానికి లేఖ పెట్టాడు. యాజమాన్యం అతన్ని 118 రోజులు సస్పెన్షన్‌లో ఉంచి తర్వాత ఉద్యోగం నుండి తొలగించింది. యాజమాన్యం ఇటువంటి కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నది. లోకో పైలెట్లను బెదిరించి పని చేయిస్తున్నది. ఏదైనా ఒక ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగితే పై అధికారులు, సూపర్‌వైజర్లు వెంటనే జోక్యం చేసుకుని తక్షణ చర్యలు చేపబడతారు. కానీ రైలు నడిపే లోకో పైలెట్‌కు అటువంటి సహాయం ఏమీ ఉండదు. తగినంత సిబ్బంది లేరనే పేరుతో ట్రైనింగ్ కుదించడం ప్రభుత్వ తీవ్ర తప్పిదం. లోకో పైలెట్లు 14 గంటల నుండి 26 గంటల వరకు డ్యూటీలో ఉంటున్నారని ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఈస్ట్‌కోస్ట్ రైల్వేలో 40 శాతం మంది లోకో పైలెట్లు 14 గంటలు డ్యూటీ చేస్తున్నారని యాజమాన్యమే ప్రకటించింది. సెల్‌ఫోన్‌లో యాజమాన్యానికి నిరంతరం అందుబాటులో ఉండాలి. ఎప్పుడు డ్యూటీకి రమ్మంటే అప్పుడు పరుగులు తీయాలి. ఇంత పని ఒత్తిడిలో లోకో పైలెట్లతో ఎక్కువ పని గంటలు చేయించడం సరైన పద్ధతి కాదు. భద్రత, ప్రాధాన్యత పక్కన పెట్టి అన్ని పనులు కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల భద్రత మంటగలిసిపోతున్నది.

భారతదేశ రవాణా రంగంలో రైల్వేలు అద్వితీయమైన పాత్ర పోషించాయి. ప్రపంచంలోనే అతి చౌకగా ప్రయాణికులను గమ్యాలకు చేరవేస్తున్నాయి. సరుకుల రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రజల ప్రయాణంలో 47 శాతం రాయితీలిస్తున్నాయి. ఇప్పటి వరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉంది. సామాన్యులకు అందుబాటులో ఉన్న పాసింజర్ రైళ్లు ఎత్తేయడం, చిన్న స్టేషన్లు మూసేయడం, వృద్ధుల రాయితీ తీసివేయడం, లాభాల కోసమే రైళ్లను నడపడం...నేడు కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా మారింది. లాభాలే పరమావధిగా మారాయి. దీనిలో భాగంగానే భద్రత కూడా తీవ్రంగా లోపించింది. దేశంలో 400 రైల్వే స్టేషన్లను, దాని చుట్టూ ఉన్న లక్షల కోట్ల విలువ చేసే స్థలాలను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నం పూర్తిగా సఫలం కాలేదు. దీనితో రైల్వేలను ముక్కలు ముక్కలుగా చేసి "నేషనల్ మోనిటైజేషన్ ఆఫ్ పైప్‌లైన్" పేరుతో అనేక విభాగాలను కార్పొరేట్లకు ఇవ్వడానికి ప్రయత్నిస్తోంది. ప్రైవేట్‌కు ఇచ్చే ముందు బడ్జెట్‌లో రూ.లక్షల కోట్లు రైల్వేలకు కేటాయించి వారికి అప్పగించడం అన్యాయం. రైల్వేలను అంతర్జాతీయ స్థాయికి అభివృద్ధి చేస్తామని చెబుతూ రైల్వేస్టేషన్లలో పాసింజర్లు 5 నిమిషాల కంటే అదనంగా నుంచోవడానికి కూడా రాబోయే కాలంలో నిరాకరిస్తారు. ఆటోలు, ప్రైవేట్ టాక్సీలతో సహ రైల్వేస్టేషన్లలో ఉండటానికి అనుమతించరు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లలో గంట దాటితే కారుకు రూ.500 వసూలు చేస్తున్నారు. ప్లాట్‌ఫారమ్ టికెట్ రేట్లు ఆకాశాన్నంటుతాయి. రానున్న కాలంలో ఇలాంటి మార్పులెన్నో రానున్నాయి. అన్నింటిని మించి భద్రతా చర్యలు అభివృద్ధి కావాలి. ప్రాణ భయంతో రైలెక్కే పరిస్థితి ఉండరాదు. కేంద్ర ప్రభుత్వ విధానాలు మారినప్పుడే అది సాధ్యం.

/ వ్యాసకర్త సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి /


పల్నాడు ప్రజల స్వప్నం

వరికపూడిశెల సాకారమయ్యేనా?

సమస్య



కె.యస్.లక్ష్మణరావు



> గత 4 దశాబ్దాలుగా రైతు సంఘాలు, గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు వరికపూడిశెల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించాయి. యాత్రలు చేశాయి. చాలా సంవత్సరాలపాటు పల్నాడు ప్రాంతంలో ఉన్న కక్షలు, కార్పణ్యాల వల్ల ఈ డిమాండ్ ముందుకు వెళ్లలేదు. వామపక్ష పార్టీలు, రైతు సంఘాలు ప్రత్యేక కృషి చేస్తూ ఇప్పటికే అనేక ఉద్యమాలు, రౌండ్ టేబుల్స్ నిర్వహించాయి. ఈ ప్రాంత ప్రజలు, మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గిరిజన సంఘాల నాయకులు వేల సంఖ్యలో వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణం జరగాలని కోరుతూ ఉద్యమాలకు మద్దతు తెలుపుతున్నారు. 20 ఏళ్ల వయస్సు నుండి ఈ ఉద్యమంలో పాల్గొంటున్న వారికి ఇప్పుడు 60 ఏళ్లు దాటిపోయాయి. 'మా జీవిత కాలంలో వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను చూడగలమా?' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చరిత్ర ప్రసిద్ధి చెందిన పల్నాడు ప్రాంతం ...నేడు ఆర్థిక, సామాజిక జీవన ప్రమాణాలలో, మానవాభివృద్ధిలో ఎంతో వెనకబడి ఉన్నది. అక్షరాస్యత, విద్య, ఆరోగ్య సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. దగ్గరలోనే నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఉన్నప్పటికీ పల్నాడులో అనేక ప్రాంతాలు, మండలాలు సాగు నీరు, తాగు నీరుకు సంబంధించి తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నాయి. గిరిజన ప్రాంతాలు భూగర్భ జలాలపై ఆధారపడి, ప్రస్తుతం 1500 నుండి 2000 అడుగుల వరకు బోర్లు వేసినప్పటికి నీరు అందటం లేదు. బోర్లు వేసిన రైతులు అప్పుల పాలై దివాళా తీస్తున్నారు. అనేక ప్రాంతాల్లో తాగునీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉండి శ్వాసకోశ వ్యాధులు, లివర్ వ్యాధులు, కిడ్నీ జబ్బులతో వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్త్రీలు గర్భసంచికి సంబంధించిన వ్యాధుల బారినపడి, ఆసుపత్రులకు వెళ్లి, అప్పుల పాలవుతున్నారు. యుద్ధప్రాతిపదికన నీరు అందించవలసిన ఈ ప్రాంతాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి.

వరికపూడిశెల ప్రాజెక్టు

వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గత 5 దశాబ్దాలుగా పల్నాడు ప్రజల స్వప్నంగా ఉన్నది. ఈ ప్రాజెక్ట్ పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గంగల కుంట, వజ్రాలంపాడు తండా సమీపంలో వుంది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వల్ల సుమారు 1,20,000 ఎకరాలకు సాగు నీరు, 100 గ్రామాలకు పైగా తాగునీరు అందుతుంది. దీని ద్వారా పల్నాడు జిల్లాలోని మాచర్ల నియోజకవర్గంలో వెల్దుర్తి, దుర్గి మండలాలు, వినుకొండ నియోజకవర్గంలో బొల్లాపల్లి, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలో పుల్లలచెరువు పూర్తిగా లబ్ధి పొందుతాయి. బొల్లాపల్లి మండలంలో గిరిజన తండాలు తాగు నీరు కూడా లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ప్రాంత ప్రజలు 1985 నుంచి ఈ ప్రాజెక్టు కోసం కృషి చేస్తున్నారు.

అనేక ఉద్యమాలు...

గత 4 దశాబ్దాలుగా రైతు సంఘాలు, గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు వరికపూడిశెల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించాయి. యాత్రలు చేశాయి. చాలా సంవత్సరాలపాటు పల్నాడు ప్రాంతంలో ఉన్న కక్షలు, కార్పణ్యాల వల్ల ఈ డిమాండ్ ముందుకు వెళ్లలేదు. వామపక్ష పార్టీలు, రైతు సంఘాలు ప్రత్యేక కృషి చేస్తూ ఇప్పటికే అనేక ఉద్యమాలు, రౌండ్ టేబుల్స్ నిర్వహించాయి. ఈ ప్రాంత ప్రజలు, మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గిరిజన సంఘాల నాయకులు వేల సంఖ్యలో వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణం జరగాలని కోరుతూ ఉద్యమాలకు మద్దతు తెలుపుతున్నారు. 20 ఏళ్ల వయస్సు నుండి ఈ ఉద్యమంలో పాల్గొంటున్న వారికి ఇప్పుడు 60 ఏళ్లు దాటిపోయాయి. 'మా జీవిత కాలంలో వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను చూడగలమా?' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శంకుస్థాపనలు వద్దు-పనులు ప్రారంభించాలి

అధికారంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు వాగ్దానం చేయడం, శంకుస్థాపనలు చేయటం, మభ్యపెట్టటం పరిపాటిగా మారింది. నేదురుమల్లి జనార్ధన రెడ్డి శంకుస్థాపన (శిరిగిరిపాడులో 1996 మార్చి 5న) చేసిన ఈ ప్రాజెక్టు శిలాఫలకం నేటికీ అలాగే ఉంది. 2008 జూన్ 6వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖరరెడ్డి ఈ ప్రాజెక్ట్‌కు వెల్దుర్తి మండలం గంగలకుంట వద్ద శంకుస్థాపన చేశారు. ఆయన మరణానంతరం ఈ ప్రాజెక్ట్ మళ్లీ అటకెక్కింది. 2019 ఫిబ్రవరి 6వ తేదీన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జీవో నెం.104 ద్వారా వెల్దుర్తి మండలంలోని 24,900 ఎకరాలకు నీరు అందించడానికి 340 కోట్లకు వరికపూడిశెలకు పాలనాపరమైన అనుమతి ఇచ్చింది. 2 నెలల్లో ఎన్నికలు జరిగి ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుత ప్రభుత్వం...పర్యావరణ అనుమతులు తెచ్చామని, త్వరలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని ప్రకటనలు చేస్తున్నది. ప్రజలు ప్రస్తుతం శంకుస్థాపనలను నమ్మే స్థితిలో లేరు. నిధులు కేటాయించి, పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

పర్యావరణ అనుమతులు-నిధులు

వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న పర్యావరణ అనుమతులు ఇప్పుడు లభించాయని నర్సరావుపేట లోక్‌సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు పి.రామకృష్ణారెడ్డి ప్రకటించారు. రాజీవ్‌గాంధీ వన్యమృగ సంరక్షణ కేంద్రంలో, నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో 19.13 హెక్టార్లు వినియోగించుకోవటానికి కేంద్ర పర్యావరణ శాఖ 2023 ఏప్రిల్ 25న జరిగిన సమావేశంలో అనుమతి ఇచ్చింది. దీనికి అనేక షరతులు, నియమ నిబంధనలు విధించింది. వీటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ 19.13 హెక్టార్ల భూమికిగాను వేరొకచోట అటవీశాఖకు భూములు అప్పగించాల్సి ఉంటుంది.

వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, పుల్లల చెరువు మండలాలలో లబ్ధి చేకూర్చే ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సుమారు రూ.1250 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ నిమిత్తం జీవో నెం.177 ద్వారా రూ.3.97 కోట్లు మంజూరు చేశామని ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు శాసనమండలిలో కె.యస్.లక్ష్మణరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2024 ఎన్నికలకు 4 నెలలే ఉన్న ఈ తరుణంలో ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభించాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పల్నాడులోని కొన్ని ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే 'వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్' ప్రాజెక్ట్ పల్నాడు ప్రజల చిరకాల ఆశ. దీనికోసం ప్రభుత్వంపై మరోసారి ఒత్తిడి తేవటానికి ప్రజాసంఘాలు, రైతుసంఘాలు, గిరిజన సంఘాలు, పౌరసంఘాలు పూనుకుంటున్నాయి.

/ వ్యాసకర్త శాసనమండలి సభ్యులు, సెల్ : 8309965083 /

కవిత్వం



యుద్ధం ఇప్పుడు...

యుద్ధం ఇప్పుడు జీవన్మరణ
సమస్య కాదు
యుద్ధం ఇప్పుడు అనివార్య అవసరం
యుద్ధం ఇప్పుడు ఒక నానార్థం
యుద్ధం ఇప్పుడు ఒక దురాక్రమణ
యుద్ధం ఇప్పుడు ఒక ఆధిపత్య పోరు
యుద్ధం ఇప్పుడు ఒక ఆయుధ వ్యాపారం
యుద్ధం ఇప్పుడు ఒక వనరుల దోపిడీ
యుద్ధం మంటలు రేగిన మరు భూమి
యుద్ధం సామూహిక ఖననాల వేదిక.
రక్తసిక్త రణరంగమందు
ఉన్మత్తుల మారణ హోమం
ఉగ్రరూప ఉపద్రవం.
అగ్రదేశాల ఆగ్రహ అనల వేదిక యందు
అబలలు, అమాయకులు సమిధలు
పొత్తిళ్ల పసిపాపలు అమర ప్రమిదలు.
సహనం సామరస్యం సహించరాని నేరాలు
సత్యం ప్రసార మాధ్యమాల అంగడి సరుకు
సహజీవనం, శాంతి చెల్లని కానీలు
అవును యుద్ధం అనివార్య అవసరం!
(ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడికి నిరసనగా)

- డా.ఎడ్ల కల్లేశ్
సెల్ : 9866765126

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి. పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

కేజ్రీవాల్‌పై బిజెపి కుట్ర

- ఆప్ నేత సంజయ్ సింగ్

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను మద్యం కుంభకోణంలో ఇరికించేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకులు కుట్రకు తెరలేపారని ఆప్ నాయకులు సంజయ్ సింగ్ శుక్రవారం ఆరోపించారు. ప్రస్తుతం సంజయ్ సింగ్ జైలులో ఉన్నారు. ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టు చేసిన సంజయ్ సింగ్‌ను ఢిల్లీలోని రోజ్ అవెన్యూ కోర్టులో శుక్రవారం పోలీసులు హాజరు పరిచారు. అనంతరం సంజయ్ సింగ్ విలేకరులతో మాట్లాడారు. 'కేజ్రీవాల్‌ను ఇరికించేందుకు భారీ కుట్ర జరుగుతోంది.. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడమే కాకుండా ఆయనకు హాని తలపెట్టేందుకు బిజెపి నాయకులు పెద్ద స్కెచ్ వేస్తున్నారు' అని సంజయ్ సింగ్ పేర్కొన్నారు. మద్యం స్కామ్‌కు సంబంధించి గత నెలలో సంజయ్ సింగ్‌ను ఆయన నివాసంలో ఇడి సుదీర్ఘంగా ప్రశ్నించిన అనంతరం అదుపులోకి తీసుకుంది. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి మనీల్యాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు కేజ్రీవాల్‌కు ఇడి ఇటీవల సమన్లు జారీ చేసిన నేపథ్యంలో సంజయ్‌సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకు న్నాయి. కేంద్రంలోని అధికార బిజెపి కనుసన్నల్లోనే ఇడి తనకు సమన్లు జారీ చేసిందని కేజ్రీవాల్ కూడా ఆరోపించారు. ఇదే కేసులో ఢిల్లీ మంత్రి మనీష్ సిసోడియా జైలులో ఉన్న సంగతి తెలిసిందే.

చిరుజల్లులతో స్వల్పంగా తగ్గిన వాయు కాలుష్యం

న్యూఢిల్లీ: రోజురోజుకీ పెరిగిపోతున్న వాయు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఢిల్లీ వాసులకు శుక్రవారం స్వల్ప ఊరట కలిగింది. ఢిల్లీతో సహ నోయిడా, గురుగ్రామ్, ఎన్సీఆర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి ఓ మోస్తారు వాన పడింది. దీంతో ఇక్కడి వాతావరణంలో కొంత మార్పుకు దారితీసింది. గాలిలో ఉన్న విషపూరిత వాయులు కొంత వరకు క్లీన్ అయ్యాయి. గాలి నాణ్యత సూచి కూడా స్వల్పంగా మెరుగుపడింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్ (దేశ రాజధాని ప్రాంతం)లో గత వారం రోజులుగా కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిన విషయం తెలిసిందే.

సరి-బేసి విధానం వాయిదా

కాలుష్య నియంత్రణకు ఈ నెల 13 నుంచి ప్రవేశపెట్టాలని భావించిన సరి - బేసి విధానాన్ని ఢిల్లీ ప్రభుత్వం వాయిదా వేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర పర్యావరణ మంత్రి గోపాల్ రామ్ శుక్రవారం వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దీపావళి తరువాత గాలి నాణ్యతను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని తరువాత సరి-బేసి విధానంపై తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గాలి నాణ్యత స్వల్పంగా మెరుగుపడ్డంతో ఢిల్లీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

తెలంగాణలో ముగిసిన నామినేషన్ల పర్వం

- అత్యధికంగా గజ్వేల్‌లోనే...
- బరిలో బిజెపి మినహా అన్ని పార్టీల అధినేతలు
- రాత్రి 7 గంటల తర్వాతా నామినేషన్ల స్వీకరణ

హైదరాబాద్ : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది. పలుచోట్ల పార్టీ కార్యకర్తల మధ్య కొట్లాటలు, పోలీసుల లాఠీచార్జీలతో ఉద్రిక్తతలు నెలకొన్నా, మొత్తానికి ప్రశాంతంగా తొలి దశ ఘట్టం పూర్తయ్యింది. ఈనెల 13వ తేదీ వరకు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 15వ తేదీలోపు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల దాఖలుకు చివరి గడువు కావడంతో అన్ని నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. మధ్యాహ్నం 3 గంటల లోపు రిటర్నింగ్ కార్యాలయాల ఆవరణలో ఉన్న అభ్యర్థులందరి నామినేషన్లను స్వీకరించారు. దీనితో కొన్ని నియోజకవర్గాల్లో రాత్రి 7 గంటల తర్వాత కూడా నామినేషన్ల స్వీకరణ జరుగుతూనే ఉంది. దీనికి సంబంధించిన తుది సమాచారం రావడానికి మరింత సమయం పడుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ రాత్రి పది గంటల సమయంలో మీడియాకు తెలిపారు.

గజ్వేల్‌లోనే అత్యధికం...

ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక నామినేషన్లు దాఖలయ్యాయి. 'ధరణి' వల్ల నష్టపోయిన ఇక్కడి రైతులు, సామాన్య, మధ్యతరగతి ప్రజలు కేసీఆర్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. గురువారంనాటికే ఇక్కడ 43 నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం మరికొందరు ఇదే కారణంతో నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. .

పరువుపోద్దని...

ప్రస్తుత ఎన్నికల్లో బీజేపీ మినహా అన్నిపార్టీల అధినేతలు పోటీ చేస్తున్నారు. బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీచేస్తుండగా, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో పాటు కామారెడ్డి నుంచీ పోటీచేస్తున్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాలేరు నుంచి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచీ పోటీచేస్తున్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సిర్పూర్ స్థానం నుంచి బరిలో ఉన్నారు. కానీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి మాత్రం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వెనకడుగు వేశారు. ఆయన స్వంత నియోజకవర్గం అంబర్‌పేట నుంచి మాజీ మంత్రి, నకిలీ స్టాంప్‌పేపర్ల కుంభకోణంలో జైలు శిక్ష అనుభవించి వచ్చిన సీ కృష్ణయాదవ్‌ను బరిలో నిలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా ఉండి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతే ఆ ప్రభావం దేశవ్యాప్తంగా పడుతుందనే భయంతో ఆయన పోటీకి దూరంగా ఉన్నట్టు సమాచారం.



426 కేసులు

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, ఎంఐఎం అభ్యర్థులపై 426 కేసులు నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఈ కేసులన్నింటిపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశామనీ, దోషులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన అనంతరం అక్టోబర్ 9 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నిర్వహించిన తనిఖీల్లో రూ.538.23 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

రాజస్థాన్‌లో ఇడి సోదాలు

- లక్షల్లో నోట్ల కట్టలు

జైపూర్: ఒక ప్రైవేట్ సంస్థకు చెందిన లాకర్లలో ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి, లక్షల్లో డబ్బులు కనుగొన్నారు. మరో లాకర్‌లో భారీ సంఖ్యలో నోట్ల కట్టలతో ఉన్న సంచిని గుర్తించారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ సంఘటన జరిగింది. టీచర్ రిక్రూట్‌మెంట్ పేపర్ లీక్ ద్వారా సంపాదించిన అక్రమ ధనాన్ని జైపూర్‌లోని గణపతి ప్లాజాలోని ప్రైవేట్ లాకర్లలో ఉంచారని బిజెపి ఎంపి కిరోరి లాల్ మీనా గత నెలలో ఆరోపించారు. ఈ నేపథ్యంలో గణపతి ప్లాజాలో ఉన్న సుమారు 1,100 లాకర్లపై ఐటీ అధికారులు శుక్రవారం సోదాలు జరిపారు. గత నెల 17న మూడు లాకర్ల నుంచి సుమారు రూ.30 లక్షలు, గత నెల 21న మరికొన్ని లాకర్ల నుంచి రూ.2.46 కోట్ల నగదును ఐటి అధికారులు స్వాధీనం చేసుకున్నారు.గతేడాది డిసెంబర్‌లో గ్రేడ్ 2 టీచర్ రిక్రూట్‌మెంట్ పేపర్ లీక్ అయ్యింది. దీంతో ఆ పరీక్షను రాజస్థాన్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ పేపర్ లీక్ కేసుకు సంబంధించి 37 మంది అభ్యర్థులు సహా 55 మందిని పోలీసులు అరెస్టు చేశారు. రూ.60 లక్షలకు పేపర్‌ను లీక్ చేసినట్లు విచారణలో రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు బాబులాల్ కటారా అంగీకరించడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసింది.

అదానీ గురించి మాట్లాడితే అణచివేయాలని చూస్తోంది

- మోడీ సర్కార్‌పై మహువా మొయిత్రా విమర్శలు

కలకత్తా : అదానీ గ్రూపు కుంభకోణం గురించి ఎవరన్నా విమర్శిస్తే వెంటనే వారిని అణచివేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం భావిస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా శుక్రవారం విమర్శించారు. లోక్‌సభ నుండి తనను బహిష్కరించాలని నైతిక విలువల కమిటీ చేసిన సిఫార్సు, నిరాశా నిస్పృహలతో ఆ దిశగా తీసుకున్న చర్యేనని విమర్శించారు. పిటిఐ వీడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. ప్రశ్నకు నగదు కుంభకోణంలో ఆమె పాత్రపై గత కొంతకాలంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదానీ, రూ.13వేల కోట్ల బొగ్గు కుంభకోణానికి పాల్పడ్డారు. మరే ఇతర దేశంలోనైనా అయితే, ఈ కుంభకోణంతో ప్రభుత్వం కూలిపోయేది. మోడీకి కూడా ఈ విషయం తెలుసు, అందువల్లే వారు సాధ్యమైనంత కాలమూ దీన్ని దాచిపెట్టేందుకే చూస్తున్నారని మొయిత్రా విమర్శించారు. మోడీ,అదానీ ఇద్దరూ కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఎవరైనా వారిని ప్రశ్నించాలంటే భయాందోళనలకు గురవుతున్నారు. అలా ప్రశ్నించేవారిని నోరుమూయించి, జైల్లో కూర్చోబెట్టాలన్నది వారి ఆలోచన అని మొయిత్రా తీవ్రంగా విమర్శించారు. అబద్ధాల ఫ్యాక్టరీగా కాషాయ పార్టీ మారిందని వ్యాఖ్యానించారు.

విస్తృత వ్యూహాత్మక భాగస్వామ్యమే లక్ష్యం !

- భారత్, అమెరికా విదేశీ, రక్షణ మంత్రుల భేటీ
- కెనడాలో ఖలిస్తానీ శక్తుల కార్యకలాపాలపై ఆందోళన



న్యూఢిల్లీ : వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించుకునేందుకై భారత్, అమెరికా విదేశీ, రక్షణ మంత్రులు శుక్రవారం ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఇండో-పసిఫిక్ అంశాలు, ప్రాంతీయ, అంతర్జాతీయ సవాళ్ళు చర్చకు వచ్చాయి. రక్షణ పారిశ్రామిక సంబంధాలను మరింతగా విస్తరించుకోవాలని భావిస్తున్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో కార్యకలాపాలను పెంచాలని, కీలకమైన ఖనిజాలు, అత్యున్నత సాంకేతికత వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఆకాంక్షించారు. భారత తరుపున విదేశాంగ మంత్రి జై శంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లు పాల్గొనగా, అమెరికా తరపున ఆంటోనీ బ్లింకెన్, లాయిడ్ ఆస్టిన్‌లు పాల్గొన్నారు. ముందస్తు దృక్పథం గల భాగస్వామ్యాన్ని నిర్మించి, అంతర్జాతీయ ఎజెండాను రూపొందించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ల దార్శనికతను మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు ఈ చర్చలు ఒక అవకాశాన్ని కల్పిస్తాయని సమావేశం ప్రారంభానికి ముందు జై శంకర్ వ్యాఖ్యానించారు. కీలకమైన సాంకేతికతలు, ముఖ్యమైన ఖనిజాల రంగంలో, పౌర రోదసీ రంగంలో సహకారం వంటి కొత్త రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారానికి గల అవకాశాలను అన్వేషిస్తున్నామని చెప్పారు. రక్షణ సహకారాన్ని మరింత పెంచుకోవడానికి ఇరు దేశాలు ఆసక్తిగా వున్నాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలకు అత్యంత కీలకమైన మూల స్తంభాల్లో రక్షణ సహకారం ఒకటిగా వుందన్నారు. అమెరికాతో అన్ని రంగాల్లో కలిసి సన్నిహితంగా పనిచేయడానికి ఎదురుచూస్తున్నామని చెప్పారు.క్వాడ్ ద్వారా అమెరికా-భారత్ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటూ స్వేచ్ఛా, పారదర్శకమైన, సుసంపన్నమైన, భద్రత కలిగిన ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని పెంచి పోషించడానికి ఇరు పక్షాలు కృషి చేస్తున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చెప్పారు. నిబంధనల ఆధారిత వ్యవస్థను పెంపొందించేందుకు కృషి చేస్తూ, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్య సూత్రాలను పరిరక్షిస్తూ, అంతర్జాతీయ శాంతి, భద్రతా రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచి పోషించడంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. నిబంధనల ఆధారిత వ్యవస్థను పెంపొందించేందుకు కృషి చేస్తూ, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్య సూత్రాలను పరిరక్షిస్తూ, అంతర్జాతీయ శాంతి, భద్రతా రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచి పోషించడంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు.

కేరళ సుసంపన్నమైన భవిష్యత్తుకై 22 ప్రాధాన్యతా రంగాల గుర్తింపు

- ముఖ్యమంత్రి విజయన్ వెల్లడి



కోచి : కేరళ రాష్ట్రానికి సుస్థిరమైన, సుసంపన్నమైన భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం 22 ప్రాధాన్యతా రంగాలను గుర్తించిందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ శుక్రవారం తెలిపారు. కేరళకు గల అభివృద్ధి అవకాశాలపై చర్చించేందుకు కేరళ పారిశ్రామిక సహకార సంస్థతో కలిసి ఫిక్కి ఏర్పాటు చేసిన రెండు రోజుల సమావేశం రెండవ రోజు ప్రతినిధులను ఉద్దేశించి ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రసంగించారు. పెట్టుబడులను ఆకర్షించి, ఆర్థికాభివృద్ధిని పెంపొందించేందుకు సానుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాల్సిన ప్రాముఖ్యతను గుర్తిస్తూ, అనేక చొరవలను తాము తీసుకున్నామని అవే ఈనాడు కేరళను వ్యాపారాల ఆవిష్కరణకు, అభివృద్ధికి కేంద్రంగా నిలబెట్టాయని విజయన్ చెప్పారు. 'ఇందుకు సంబంధించి మన కీలకమైన లక్ష్యాల్లో ఒకటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ కె-స్విఫ్ట్ (సింగిల్ విండో క్లియరెన్స్ మెకానిజం)ను ప్రవేశపెట్టడం. ఈ వినూత్నమైన వేదిక వివిధ విభాగాలను, సంస్థలను సమన్వయం చేసి, వివిధ ప్రక్రియలను వేగవంతం చేస్తుంది, ఇన్వెస్టర్లకు అనవసరమైన పాలనా యంత్రాంగ అడ్డంకులను తొలగిస్తుంది. ప్రస్తుతం, కేరళ రాష్ట్రం మరింత సులభంగా వ్యాపారం చేసుకోవడాన్ని పెంపొందించడం కోసం జాతీయ ఏక గవాక్ష వ్యవస్థతో కె-స్విఫ్ట్‌ను సమ్మిళితం చేసే దిశగా మేం పనిచేస్తున్నాం" అని విజయన్ పేర్కొన్నారు. సులభంగా వ్యాపారం చేసుకోవడానికి, పారదర్శకత, జవాబుదారీతనానికి హామీ కల్పించడానికి కె-స్విఫ్ట్‌కు సంబంధించి గణనీయమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. కేరళ కేంద్ర తనిఖీ వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా మాన్యువల్‌గా జరిగే వాటిని మార్చామని, దీనివల్ల జరగాల్సిన క్రమం మరింత క్రమబద్ధీకరణ అవడమే గాకుండా పారదర్శకత పెరుగుతుందని, అవినీతికి తావు లేకుండా వుంటుందని విజయన్ చెప్పారు.

రూ.100 కోట్లు నిధులను తరలించాలి

- ఎంపిలో కేంద్ర మంత్రి కుమారుడి వీడియో వైరల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో: కేంద్ర వ్యవసాయ మంత్రి, మధ్యప్రదేశ్ బిజెపి నాయకుడు నరేంద్ర సింగ్ తోమర్ కుమారుడు దేవేంద్ర ప్రతాప్ సింగ్ తోమర్ కోట్లాది లావాదేవీలపై చర్చిస్తున్నట్లుగా ఉన్న ఒక వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో దేవేంద్ర ప్రతాప్ సింగ్ తోమర్ ఒక వ్యక్తితో వీడియో కాల్ ద్వారా మాట్లాడుతున్నట్లు, రూ.100 కోట్ల విలువైన నిధులను "తరలించడం" గురించి చర్చిస్తున్నట్లు కనిపిస్తుంది. మరో కాల్ రికార్డింగ్‌లో "తన రూ.18 కోట్లు" నాలుగు వేర్వేరు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని ఒక వ్యక్తి తోమర్‌కి చెప్పడం వినిపిస్తుంది. ఈ నెల 17న మధ్య ప్రదేశ్ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో నరేంద్ర సింగ్ తోమర్ దిమాని అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేస్తున్న నేపథ్యంలో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం ప్రాధాన్యత సంతరించుకుంది.

కేంద్ర మంత్రి నరేంద్ర తోమర్‌ను బర్తరఫ్ చేయాలి : కాంగ్రెస్

ఈ వీడియోపై న్యాయ విచారణకు పిలుపునిచ్చిన కాంగ్రెస్, దర్యాప్తు పూర్తయ్యే వరకు కేంద్ర మంత్రి నరేంద్ర తోమర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసింది. "నరేంద్ర సింగ్ తోమర్ ఢిల్లీలోనే కాదు, మధ్యప్రదేశ్‌లో కూడా శక్తివంతమైన వ్యక్తి. ఆయన కుమారుడిని అరెస్టు చేసే వరకు స్వేచ్ఛగా, న్యాయమైన విచారణ సాధ్యం కాదు" అని కాంగ్రెస్‌కు చెందిన సుప్రియా శ్రీనాట్ అన్నారు. మనీలాండరింగ్ కేసు నమోదు చేయాలని కూడా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

ఆకలి కేకలు ఒప్పకున్న మోడీ

- అందుకే ఐదేళ్ల ఉచిత రేషన్ హామీ • పెరిగిన నిరుద్యోగం • అట్టడుగున ఆర్థికాభివృద్ధి • అయినా ఓటర్లపై 'గ్యారంటీ'ల వర్షం



న్యూఢిల్లీ : దేశంలోని 80 కోట్ల మంది పేదలకు మరో ఐదు సంవత్సరాల పాటు ఉచితంగా ఆహార ధాన్యాలు సరఫరా చేస్తామని ప్రధాని మోడీ ఛత్తీస్‌గఢ్‌లో ప్రకటించారు. ఇది మోడీ ఇస్తున్న గ్యారంటీ అంటూ గొప్పలు పోయారు. భారత్‌ను ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చేస్తానని మోడీ మరో గ్యారంటీ ఇచ్చారు. అయితే ఇక్కడ మోడీ ఓ విషయాన్ని దాస్తున్నారు. అదేమంటే దేశం ఆర్థికంగా పురోభివృద్ధి సాధిస్తూ, 2028 నాటికి మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిన పక్షంలో 80 కోట్ల మందికి ఉచితంగా ఆహారాన్ని అందించాల్సిన అవసరం ఏముందన్నది మాత్రం ఆయన చెప్పడం లేదు. దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూ అమృతకాలంలో ప్రవేశిస్తుంటే మరో ఐదు సంవత్సరాల పాటు ఉచిత రేషన్ ఇవ్వాల్సిన అవసరం ఏముందన్నదే ఇక్కడ ప్రశ్న. 2023వ సంవత్సరపు ప్రపంచ ఆకలి సూచికలో మన దేశం నాలుగు స్థానాలు దిగజారి మొత్తం 125 దేశాల్లో 111వ స్థానంలో నిలిచింది. ఈ సూచికను మోడీ ప్రభుత్వం తోసిపుచ్చింది. అయితే మరో విధంగా దానిని అంగీకరించింది. అందుకే ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ యోజన పథకం కింద ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగించింది.

డాంబికాల ప్రచారం

శాసనసభ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో మోడీ హామీలు గుప్పిస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానిగా మోడీ పాలన సుమారు పది సంవత్సరాల పాటు కొనసాగింది. అభివృద్ధి, ఉపాధి, పొదుపు రేటు, ప్రైవేటు పెట్టుబడులు, విదేశీ పెట్టుబడులు, ఎగుమతులు వంటి విషయాలలో మంచి ఫలితాలు రాబట్టడానికి ఈ పది సంవత్సరాల సమయం చాలా ఎక్కువే. అయితే ఈ అంశాల్లో వాస్తవ ఫలితాలు నిరాశాజనకంగా ఉన్నాయి. ప్రభుత్వ పనితీరు పేలవంగా ఉంది. అయినప్పటికీ మోడీ, ఆయన అనుచర గణం మాత్రం మీడియాలోనూ, ఇతర సామాజిక మాధ్యమాలలోనూ దేశం ఆశ్చర్యకరమైన పురోభివృద్ధి సాధించిందని డాంబికాలు పలుకుతున్నారు. గడచిన పది సంవత్సరాల్లో మోడీ అధిక జీడీపీ వృద్ధి రేటుకు గ్యారంటీ ఇవ్వలేదు. గత తొమ్మిదేళ్లుగా ఈ రేటు 5.7%గానే ఉంటోంది. 2014లో హామీ ఇచ్చిన విధంగా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నెరవేర్చడంలో మోడీ దారుణంగా విఫలమయ్యారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంలోనూ వైఫల్యమే. గత పదేళ్లలో వ్యవసాయ ఉత్పత్తులకు అయ్యే వ్యయాన్ని కనీస మద్దతు ధరల పెంపుతో పోలిస్తే ఈ విషయం బోధపడుతుంది. ఈ హామీలను నెరవేర్చలేని మోడీ ఇప్పుడు మరో ఐదేళ్ల వరకూ ఉచిత ఆహార ధాన్యాలు అందిస్తానని గ్యారంటీ ఇస్తున్నారు.

కార్మిక సర్వే చెప్పిన చేదు నిజాలు

ఆర్థిక రంగంలో మోడీ ప్రభుత్వ పనితీరు ఎంత దారుణంగా ఉన్నదో గణాంకాల శాఖ గత నెలలో విడుదల చేసిన కార్మిక సర్వే బయటపెట్టింది. 2022-23 జూలై నెలల మధ్య కాలానికి సంబంధించి ఈ సర్వే ఏం చెప్పిందంటే దేశంలో ఉద్యోగాలు, ఉపాధి పొందిన 500 మిలియన్ల మందిలో 58శాతం మంది స్వయం ఉపాధి పొందిన వారే. స్వయం ఉపాధి పొందిన వారిలో ఎక్కువ మంది చిన్న చిన్న వ్యాపారులు, స్వయంగా సేవలు అందించే వారు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వీరి సంఖ్య అధికంగా ఉంది. 2017-18లో ఉద్యోగాలు, ఉపాధి పొందిన వారిలో వీరి సంఖ్య కేవలం 52శాతం.

బిజెపితో 3 ప్రాంతీయ పార్టీల మ్యాచ్ ఫిక్సింగ్

(మొదటిపేజీ తరువాయి)

బిజెపితో కలిస్తే ప్రజలకు న్యాయం చేయలేరని అన్నారు.

మరోవైపు రాష్ట్రంలో సాధికారత పేరుతో వైసిపి చేస్తున్న యాత్ర నేతిబీరకాయ లాంటిదని, అందులో నెయ్యి ఎంత ఉంటుందో వీరి యాత్రలోనూ అంతే సాధికారత ఉంటుందని విమర్శించారు. ఏజెన్సీలో పోడు భూములపై గిరిజనులకు హక్కు పత్రాలు ఇచ్చారని, అక్కడ నుండి కూడా వెళ్లగొడుతున్నారని తెలిపారు. ఈ భూములను పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ఉత్పత్తి పేరుతో అదానీకి అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గ్రామసభలు జరపకుండా అంగుళం కూడా ఇవ్వబోమని గిరిజనులు తెగేసి చెబుతున్నారని అన్నారు. ఆర్థిక సాధికారత కల్పించకుండా కార్పొరేషన్ పదవులు ఇస్తే వారు కార్లలో తిరగడం తప్ప ప్రజలకు జరిగే న్యాయం ఏమిటో చెప్పాలన్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చే కొద్దీ వైసిపి వాళ్లు సామాజిక సాధికార యాత్ర పేరుతో హడావుడి చేస్తూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలను ఉద్ధరిస్తామని చెబుతున్నారని కానీ కార్యక్రమంలో గానీ, చేసిన పనుల్లో సామాజిక న్యాయం లేదని విమర్శించారు. ఇప్పటికీ గ్రామాల్లో దళితులకు శ్మశాన వాటికలు లేవని తెలిపారు. 1235 జిఓను అమలు చేయకుండా సామాజిక సాధికారత గురించి మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. భూమిలేక పేదలు ఎక్కువ మంది కూలి పనులకు వెళ్లిపోతున్నారని, అటువంటి వారందరిలో ఎక్కువమంది దళిత, గిరిజన, మైనార్టీ, వెనుకబడిన తరగతుల వారే ఉన్నారని, వారికి భూమిపై హక్కు కావాలని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వకుండా, ఉపాధి లేకుండా సాధికారత ఎక్కడ నుండి వస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికీ హమాలీలు, అసంఘటితరంగ కార్మికులు కనీస వేతనంతో బతుకుతున్నారని, కనీస వేతనాలు అప్‌డేట్ చేయలేదని రూల్స్ ఫ్రేం చేయలేదని మండిపడ్డారు. ట్రైబల్ సబ్‌ప్లాను, దళిత సబ్‌ప్లాను అమలు చేయలేదని, దళితులు, గిరిజనులకు ప్రత్యేకంగా ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. బడ్జెట్లో కేటాయించిన నిధులు మళ్లించారని, చట్ట ప్రకారం దళిత, గిరిజన ప్రాంతాల్లో నిధులు ఖర్చు చేయకుండా, అభివృద్ధి ఎలా చేస్తారని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో సామాజిక సంహారం జరుగుతోంది తప్ప సాధికారత లేదని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మహిళలు, వివిధ రూపాల్లో వెనుకబడిన సామాజిక తరగతులను కేంద్రం అడ్డగోలుగా అణచివేస్తుంటే వైసిపి ప్రభుత్వం కేంద్రానికి ఎలా మద్దతు ఇస్తుందని ప్రశ్నించారు.

ప్రజల ఎజెండాను హైజాక్ చేస్తున్నారు

ప్రజా సమస్యలు పట్టించుకోకపోగా పాలక వర్గ పార్టీలు అసలు ఎజెండాను పక్కదారి పట్టించి ప్రజల అజెండాను హైజాక్ చేస్తున్నారని, దాన్ని ముందుకు తీసుకొచ్చి ప్రజా ప్రణాళికను ప్రజల్లోకి తీసుకెళ్లి పోరాటాలు నిర్వహించేందుకే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజకీయ ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సాగిన ప్రజారక్షణ భేరి బస్ యాత్రలు 12 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 250 మండలాల్లో 120 నియోజకవర్గాల్లో 3,500 కిలోమీటర్లు ప్రయాణించాయని తెలిపారు. రాష్ట్రంలో వేర్వేరు భౌగోళిక పరిస్థితులు, ఆర్థిక సామాజిక పరిస్థితులున్న ప్రాంతాల్లో పర్యటించామని అన్నారు. 150కిపైగా సభలు నిర్వహించామని, లక్షమందికిపైగా ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. బిజెపిపై యువతలో తీవ్ర ఆగ్రహం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపైనా తీవ్ర అసంతృప్తి ఉందని, ఇది ఏ రూపం తీసుకుంటుందనేది భవిష్యత్‌లో తెలుస్తుందని అన్నారు. ప్రజలపై అనేక భారాలు పడ్డాయని, కరెంటు ఛార్జీల భారాన్ని ప్రజలు ప్రతిచోటా నిరశిస్తున్నారని తెలిపారు.

యుద్ధ ప్రాతిపదికన కరువు సహాయక చర్యలు చేపట్టాలి

రాష్ట్ర వ్యాప్తంగా 300 మండలాల్లో కరువు ఉందని, మంచినీరు లేదని, ఉపాధి లేదని అన్నారు. చాలాచోట్ల ఇప్పటికే పనులు నిలిపేశారని పేర్కొన్నారు. ఇంత ఇబ్బందికర పరిస్థితులు నెలకొని ప్రజలు అలమటిస్తుంటే కరువే లేదని సిఎం ప్రకటన చేయడం హాస్యాస్పదమని అన్నారు. వర్షాభావంతోపాటు కృష్ణా డెల్టాలోనూ పంటలు ఎండిపోతున్నాయని, నదుల్లో నిల్వలు తగ్గిపోతున్నాయని తెలిపారు. విజయవాడ సమీపంలో ఉన్న పెనమలూరు మండలంలోనే పంటలు ఎండిపోతున్నాయని, అవనిగడ్డ లాంటి మండలాల్లో పరిస్థితి చెప్పనలవి లేకుండా ఉందని తెలిపారు. అయినా దీనిపై పరిశీలనకు కేంద్ర బృందం రాలేదన్నారు. కరువు గుర్తింపు, సహాయక చర్యలకు సంబంధించి మాన్యువల్ మార్చాలని కోరారు. పంటలు ఎండిపోయినా, కరువు, ఉపాధి, మంచినీరు లేకపోయినా కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. అక్టోబరులో పంట ఎండిపోయిందని, రబీకి నీరు లేదని అన్నారు. 28 లక్షల ఎకరాల్లో పంటలు పండలేదని తెలిపారు. కేంద్రం రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, రాష్ట్రప్రభుత్వం గుడ్డిగా కళ్లుమూసుకుని అంతా సుభిక్షంగా ఉందని జపం చేస్తోందని ఆగ్రహించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

గాజాలో తక్షణమే కాల్పుల విరమణ

- న్యూయార్క్ టైమ్స్ హెడ్‌క్వార్టర్స్ వద్ద మీడియా సిబ్బంది ధర్నా

న్యూయార్క్ : గాజాలో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని కోరుతూ న్యూయార్క్ టైమ్స్ ప్రధాన కార్యాలయం వద్ద మీడియా సిబ్బంది గురువారం ధర్నా నిర్వహించారు. హమస్‌పై ఇజ్రాయిల్ సాగిస్తున్న సైనిక చర్యల కవరేజీ పట్ల మీడియాలో ఒక వర్గం పక్షపాతం వహిస్తోందంటూ వారు ఆరోపించారు. మాన్‌హటన్ హెడ్‌క్వార్టర్స్ వెలుపల జరిగిన ధర్నాలో వందలాదిమంది పాల్గొన్నారు. గాజాలో మరణించిన వేలాదిమంది పాలస్తీనియన్ల పేర్లను ప్రదర్శకులు చదివి వినిపించారు. యుద్ధం ఆరంభమైనప్పటి నుండి కనీసం 36మంది జర్నలిస్టులు మరణించారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. గాజాలో కాల్పుల విరమణకు బహిరంగంగా మద్దతు ప్రకటించాలంటూ టైమ్స్ ఎడిటోరియల్ బోర్డును వారు కోరారు. విచక్షణారహితంగా జరుగుతున్న మారణకాండలో ఒక పక్షం మీడియా కూడా కుమ్మక్కవుతోందని విమర్శించారు. న్యూయార్క్‌లో పలు చోట్ల పాలస్తీనియన్లకు మద్దతుగా జరిగిన కార్యాచరణలో భాగంగా ఈ ధర్నా జరిగింది. జూయిస్ వాయిస్ ఫర్ పీస్ గ్రూపు కార్యకర్తలు మంగళవారం స్టాట్యూ ఆఫ్ లిబర్టీని ఎక్కారు. కాల్పుల విరమణ తక్షణమే జరగాలని డిమాండ్ చేస్తూ గ్రాండ్ సెంట్రల్ టెర్మినల్‌లో కమ్యూటింగ్ కేంద్రాన్ని మూసివేశారు.



హెచ్‌సియు విద్యార్థి సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన ఎస్ఎఫ్ఐ కూటమి అభ్యర్థులు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ కూటమి క్లీన్ స్వీప్

(మొదటిపేజీ తరువాయి)

గెలుపొందారు. ఎస్ఎఫ్ఐ కూటమి అభ్యర్థులందరూ ఘనవిజయం సాధించడంతో అక్కడ సంబరాలు అంబరాన్నంటాయి. గెలిచిన అభ్యర్థులను విద్యార్థులు ఎత్తుకుని హెచ్‌సియు ప్రాంగణమంతా నినాదాలతో ఊరేగించారు. ఈ సమయంలో ఎస్ఎఫ్ఐ, ఎఎస్ఎ, టిఎస్ఎఫ్ జెండాలు రెపరెపలాడాయి. డప్పు, బ్యాండ్ బాజాలు వాయిస్తూ నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు.

ఇజ్రాయిల్‌లో శాంతి ప్రదర్శనలపై నిషేధం

- సవాల్ చేసిన ఇజ్రాయిల్ కమ్యూనిస్టులు, ప్రజాతంత్ర శక్తులు
- పోలీసులకే వత్తాసు పలికిన న్యాయస్థానం

జెరూసలెం: గత నెలలో పాలస్తీనియన్లపై ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహు ప్రకటించిన యుద్ధాన్ని నిరసిస్తూ అనేక మంది ఇజ్రాయిలీయులు, యూదులు, అరబ్బులు వీధుల్లోకి వచ్చారు. ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినప్పటికీ లెక్కచేయకుండా వారు ప్రదర్శనల్లో పాల్గొన్నారు. విచిత్రంగా ఈ ప్రదర్శనలపై ఇజ్రాయిల్ పోలీస్ కమిషనర్ యకోవ్ షబ్తాయ్ నిషేధం విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నిషేధానికి ఆయన చూపిన కారణం ప్రదర్శనలను నియంత్రించేందుకు తగినంత మంది పోలీసు అధికారులు లేరని. ప్రదర్శనలపై నిషేధాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. షబ్తాయ్ ఆదేశాలు భావ ప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధమని, కాబట్టి వాటిని రద్దు చేయాలని ఇజ్రాయిల్ కమ్యూనిస్టు పార్టీ , హదాష్ (డెమొక్రటిక్ ఫ్రంట్ ఫర్ పీస్ అండ్ ఈక్వాలిటీ) సంకీర్ణం, అదాలా (ఇజ్రాయిల్ అరబ్ మైనార్టీల హక్కుల కోసం పోరాడే లీగల్ సెంటర్) సంయుక్తంగా ఈ పిటిషన్ వేశాయి. పోలీసుల ఆదేశం వెనక ఉన్న సైద్ధాంతిక ప్రేరణలను ఇది ఎత్తి చూపింది. కాల్పుల విరమణ కోసం పిలుపునిచ్చే ఇజ్రాయిలీ నిరసనకారులను బస్సులోకి ఎక్కించి మిలిటరీ బాంబులు వేస్తున్న గాజా ప్రాంతానికి పంపుతామని నెతన్యాహు ప్రభుత్వం బెదిరించింది. యుద్ధ సమయంలో ఇజ్రాయిల్ కోర్టులు ఎమర్జెన్సీ ఫార్మేట్‌లో పనిచేస్తాయి. వారు అత్యవసరంగా భావించిన కేసులను మాత్రమే విచారిస్తారు. కాబట్టి ఈకేసును విచారణకు చేపట్టడం అసాధారణమైన విషయం. ఈ విచారణలో పోలీసుల తరపు న్యాయవాది చేసిన వాదనలు వింటే గాజాకు వ్యతిరేకంగా సైన్యం చేస్తున్న యుద్ధానికి మద్దతు తెలపని వారు ఎవరైనా హమాస్‌కు మద్దతు ఇస్తున్నట్టే పరిగణిస్తామని నెతన్యాహు తీసుకున్న వైఖరిని బలపరిచేవిగా ఉన్నాయి. నిరసన తెలిపే హక్కు రాజ్యాంగబద్ధమైన ప్రాథమిక హక్కు అంటూనే, ఇజ్రాయిల్‌లో ఇప్పుడున్న అసాధారణ పరిస్థితుల్లో అటువంటి స్వేచ్ఛ గురించి ఆదేశించలేమని కోర్టు పేర్కొంది.

నిప్పుతో చెలగాటమా?

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ల సమస్య పంజాబ్ నుంచి తమిళనాడుకు, కాశ్మీర్ నుంచి కన్యాకుమారికి విస్తరిస్తోన్న వ్యాధి అని, దీనిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని కోర్టుకు తెలిపారు. గవర్నర్ల ప్రవర్తన రాజ్యాంగ విరుద్ధమని, ఆయన చర్య ప్రభుత్వ పాలనపై ప్రభావం చూపుతుందని తెలిపారు. "దాదాపు రెండు మూడు సంవత్సరాల క్రితం తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ సంతకం చేయటం లేదు. రిమిషన్ ఆర్డర్‌లకు సంబంధించిన బిల్లుపై కూడా సంతకం చేయడం లేదు. ప్రాసిక్యూషన్ లేదా రిమిషన్ కోసం శాంక్షన్ ఇవ్వాలని మేము మిమ్మల్ని వేడుకుంటున్నాము అనే లేఖ ఇక్కడ ఉంది. జైలులో ప్రజలు ఉన్నారు. ఏదో ఒకటి చేయాలి" అని సింఘ్వీ అన్నారు. సింఘ్వీతో పాటు తమిళనాడు తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, పి. విల్సన్ కూడా హాజరయ్యారు. అనంతరం అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై పంజాబ్ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ తీసుకున్న చర్యల వివరాలను తమకు అందజేయాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను కోర్టు ఆదేశించింది. తమిళనాడులో డిఎంకె ప్రభుత్వానికి, గవర్నర్ ఆర్ఎన్ రవి మధ్య, పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వానికి గవర్నర్ పురోహిత్ మధ్య ఇటీవలి కాలంలో విభేదాలు తలెత్తాయి. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను ఆమోదించడంలో గవర్నర్లు ఉద్దేశపూర్వకంగా అలసత్వం ప్రదర్శిస్తున్నారని సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.

పలు రాష్ట్రాల్లో గవర్నర్ల తీరుపై సుప్రీంకోర్టు ఈ నెల 6న ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. గవర్నర్లకు ఆత్మపరిశీలన అవసరమని వ్యాఖ్యానించింది.

కేరళ దాఖలు చేసిన పిటిషన్లను కూడా ఈ నెల 20న విచారించనుంది.

మహిళా అభ్యర్థులు తక్కువే

- రాజస్థాన్ బరిలో బిజెపి నుంచి 20, కాంగ్రెస్ నుంచి 28 మంది

జైపూర్: లోక్‌సభ, అసెంబ్లీల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఇటీవలే పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. రాష్ట్రపతి సంతకం తర్వాత ఇది చట్టంగా మారింది. మహిళాశక్తికి రిజర్వేషన్ కల్పించి గౌరవించామని బిజెపి నాయకులు అంటున్నారు. మరోవైపు పంచాయతీరాజ్‌లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజీవ్‌గాంధీ మహిళలకు సాధికారత కల్పించారని కాంగ్రెస్ చెబుతోంది. అయితే అసెంబ్లీ ఎన్నికల వేళ ఈ రెండు పార్టీల బుద్ధి బట్టబయలైంది. రాజస్థాన్‌లో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 20 మంది (10 శాతం) మహిళా అభ్యర్థులకు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశమిచ్చింది. కాంగ్రెస్ 28 మంది (14 శాతం) మహిళా అభ్యర్థులను మాత్రమే నిలబెట్టింది. 33 శాతం మహిళా రిజర్వేషన్లకు మద్దతిస్తామని ప్రగల్భాలు పలికిన ఈ రెండు పార్టీలు ఎన్నికల్లో మహిళా అభ్యర్థులను నిలబెట్టడంలో తమ బుద్ధిని చూపించాయి.

కాంగ్రెస్ 28 మంది మహిళలకు టిక్కెట్లు ఇచ్చింది. జోధ్‌పూర్ నుంచి మనీషా పన్వర్, ఒసియన్ నుంచి దివ్య మదెర్నా, షేర్‌ఘర్ నుంచి మీనా కన్వర్, జలోర్ నుంచి రమీలా మేఘ్వాల్, అహోర్ నుంచి సరోజ్ చౌదరి, బగ్రు నుంచి గంగా దేవి, చౌమున్ నుంచి శిఖా మైలే బరాలా, మాల్వీయా నగర్ నుంచి డాక్టర్ అర్చన శర్మ, మమతా భూపేశ్ నుంచి కాంగ్రెస్ పోటీ చేసింది. సిక్రాయ్. , ఖేత్రీ నుండి మనీషా గుర్జర్, మండవా నుంచి రీటా చౌదరి, బన్సూర్ నుంచి శకుంతలా రావత్, వల్లభఘర్ నుంచి ప్రీతి శక్తావత్, కతుమార్ నుంచి సంజన జాతవ్, కుషల్‌గఢ్ నుంచి రమీలా ఖాదియా, పుష్కర్ నుండి నసీమ్ అక్తర్ ఇన్సాఫ్, పుష్కర్ నుంచి నసీమ్ అక్తర్ ఇన్సాఫ్, రఖా గౌత్ నుంచి రఖా గౌత్, దూది నుంచి రఖా దూది నిర్మలా సహారియా నుండి కిషన్‌గంజ్, బమన్వాస్ నుంచి ఇందిరా మీనా, ధోల్పూర్ నుంచి శోభారాణి కుష్వాహా, భోపాల్‌గఢ్ నుంచి గీతా బర్బాద్, అజ్మీర్ సౌత్ నుంచి ద్రౌపది కోలీ, జయాల్ నుంచి మంజు మేఘ్వాల్, అనుప్‌గఢ్ నుంచి సిమ్లా నాయక్, సదుల్పూర్ నుంచి కృష్ణ పూనియా, సదుల్పూర్ నుంచి హెచ్ ఖాన్హావ్ ఖాన్హావ్, జాహితాన్ జాహిదా అభ్యర్థులుగా నిల్చున్నారు. బీజేపీ కేవలం 20 మంది మహిళా అభ్యర్థులను బరిలో నిలిపింది. విద్యాధర్ నగర్ నుంచి దియా కుమారి, సూరజ్‌గఢ్ నుంచి సంతోష్ అహ్లావత్, బాగిదౌరా నుంచి కృష్ణ కటారా, రాజ్‌సమంద్ నుంచి దీప్తి మహేశ్వరి, నాగౌర్ నుంచి జ్యోతి మిర్ధా, మక్రానా నుంచి సుమిత్రా భించర్, బికనీర్ ఈస్ట్ నుంచి సిద్ధి కుమారి, సుజన్‌గఢ్ నుంచి సంతోష్, లాడ్‌పురా నుంచి కల్పనా దేవి పోటీ చేశారు.

వసుంధర రాజే, కేశోరాయ్‌పటన్ నుండి చంద్రకాంత మేఘవాల్, భోపాల్‌గఢ్ నుండి కంస మేఘ్వాల్, సోజత్ నుండి శోభా చౌహాన్, రాజ్‌ఖేడా నుండి నీర్జా శర్మ, అజ్మీర్ సౌత్ నుండి అనితా భదేల్, జయల్ నుండి డాక్టర్ మంజు, అనుప్‌గఢ్ నుంచి సంతోష్ బావ్రీ, సదుల్ కహమ్మాన్ నుంచి సుమిత్రా పూనియా, సదుల్ కమాన్ నుంచి సుమిత్రా పూనియా , రాజ్‌కుమారి జాతవ్‌కి హిండౌన్ నుంచి టిక్కెట్ ఇచ్చింది.

తమిళనాడులో భారీ వర్షాలు

చెన్నై: ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తమైంది. రవాణా వ్యవస్థ ఎక్కడికక్కడ స్థంభించిపోయింది. వరదలతో పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోవైపు.. 12 జిల్లాల్లో శనివారం కూడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ హెచ్చరించింది. తమిళనాడువ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. కోయంబత్తూరు, తిరువూర్, మధురై, థేనీ, దినిదిగుల్ జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో కుండపోత వాన కురిసింది.

వేతనాలు చెల్లించండి.. మహాప్రభో !

- పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని అనంతపురం జిల్లా గన్నేవారిపల్లి పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కడప రోడ్డులోని రామాలయం వద్ద రూరల్ పరిధిలోని గన్నేవారిపల్లి పంచాయతీ కార్మికుకులు మోకాళ్లపై కూర్చుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించకపోవడంతో పండగపూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పటికే అప్పులు తెచ్చి కుటుంబాలు పోషించుకుంటున్నామని, ఇక అప్పులు కూడా పుట్టని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. జీతాలు ఇవ్వాలని అధికారులు, పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఏ మాత్రం స్పందించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా తమపై దయ ఉంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించడంతోపాటు నెలనెలా సకాలంలో జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రాజు, సంధ్యాభాయి, రామకృష్ణ, అచ్చమ్మబాయి, కుళ్లాయమ్మ, రాణి, తదితరులు పాల్గొన్నారు.

విద్వేషాలు రెచ్చగొట్టిన హోం మంత్రికి ఉద్వాసన పలకండి

- సునాక్‌పై అన్ని వైపుల నుంచి పెరుగుతున్న ఒత్తిడి

లండన్: ప్రజల మధ్య చిచ్చు పెట్టేలా వ్యాఖ్యలు చేసిన పచ్చి మితవాది, బ్రిటిష్ హోం మంత్రి సుయెల్లా బ్రేవర్‌మన్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలని ప్రధాని రిషి సునాక్‌పై అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. గాజాలో కాల్పులు విరమించాలని కోరుతూ గత శనివారం ప్రదర్శన నిర్వహించిన శాంతి ఉద్యమ కార్యకర్తలపైన, ఆ ప్రదర్శనను అణచివేయనందుకు పోలీస్ అధికారులపైన ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతూ టైమ్స్ పత్రికలో వ్యాసం రాశారు. ఆమె రాసిన ఆ వ్యాసంతో తమకు సంబంధం లేదని ప్రధానమంత్రి నివాసమైన డౌన్‌స్ట్రీట్ నెంబర్ 10 తెలిపింది. ప్రదర్శకులపై నిర్బంధాన్ని ప్రయోగించకుండా పోలీసులు రాజకీయ పక్షపాతంతో వ్యవహరించారని ఆమె తన వ్యాసంలో పేర్కొనడంపై ప్రతిపక్షాల నుంచే కాదు, స్వపక్షం నుంచి కూడా తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. అధికార టోరి పార్టీకి చెందిన మాజీ సీనియర్ కేబినెట్ మంత్రి ఒకరు దీనిపై స్పందిస్తూ, ఆమె కేబినెట్ నుంచి ఉద్వాసన కోరుకున్నట్టుగా ఉంది. ఈ విషయంలో ఆమె ప్రయత్నం ఫలించాలని కోరుకుంటున్నానని వ్యంగ్యంగా అన్నారు. శాంతి



భద్రతలను దెబ్బ తీసేలా సాక్షాత్తూ హోం మంత్రే ఇలా బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం బ్రిటన్ చరిత్రలో ఇదే మొదటిసారి అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష లేబర్ పార్టీ నాయకుడు సర్ కీర్ స్టార్మర్ వ్యాఖ్యానిస్తూ మంత్రిని కూడా తొలగించలేని అచేతన స్థితిలో ప్రధాని ఉన్నారని విమర్శించారు. ప్రధాని రిషి సునాక్ మాత్రం తన సహచర మంత్రిపై విశ్వాసం ఉందని అన్నారు. టోరి జస్టిస్ కమిటీ చైర్మన్ బాబ్ నీల్ మాట్లాడుతూ, ఆమె వ్యాఖ్యలు మతిమాలినవి, దుర్బుద్ధితో కూడినవి, విద్వేషాలను రెచ్చగొటేలా ఉన్నాయన్నారు. హోం మంత్రి కమ్యూనిటీల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేందుకు బహిరంగంగా యత్నించడం ప్రమాదకరమని అన్నారు. విద్వేష రాజకీయాలకు హోం మంత్రిత్వ శాఖ నెలవుగా మారడాన్ని ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించరాదని, ఆమెను వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని పలువురు ప్రతిపక్ష ఎంపీలు, మేధావులు ప్రధాని సునాక్‌ను డిమాండ్ చేశారు.

దాళ్వాసాగుకు నీళ్లిస్తారా!

- గోదావరి జలాలపై తర్జనభర్జనలు
- సీలేరు, పోలవరం ప్రాజెక్టు వద్ద నీటి నిల్వలపైనే ఆధారం
- రెండు జిల్లాలకు దాదాపు 70 టిఎంసిలు అవసరం
- ఖరీఫ్‌లో కరువుతో తీవ్రగా నష్టపోయిన రైతులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

దాళ్వాసాగుకు నీటి సరఫరాపై ఇప్పటికీ ప్రభుత్వం తేల్చలేదు. ఖరీఫ్ మాసూళ్ల ప్రారంభమయ్యాయి. దాళ్వా నారుమడులు వేసేందుకు మరోపక్క రైతులు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకూ దాళ్వాలో సాగునీటికి సంబంధించి జిల్లా సాగునీటి సలహామండలి సమావేశం జరగనేలేదు. పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరిస్తారా.. లేక ఆంక్షలు ఏమైనా విధిస్తారా అనే అనుమానాలు నెలకొన్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దాళ్వాలో 4.60 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆయకట్టు పరిధిలో 4.36 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. రెండు జిల్లాల్లోనూ దాళ్వాసాగుకు పూర్తిస్థాయిలో నీరందించాలంటే 70 టిఎంసిల వరకూ నీరు అవసరం. వరద నీటి ప్రకారం గోదావరి నుండి లభ్యత అంచనాలు 36 టింఎంసిల వరకూ ఉండే అవకాశం ఉంది. సీలేరు నుంచి ఎంత లభ్యత ఉంటుందో, పోలవరం ప్రాజెక్టు వద్ద నిల్వ ఉన్న నీటిని దాళ్వాకు ఉపయోగించేందుకు ఇరిగేషన్ అధికారులు లెక్కలు కడుతున్నట్లు తెలుస్తోంది. సాగునీటికి సంబంధించి లెక్కలపై స్పష్టత వస్తే తప్ప దాళ్వా పరిస్థితి ఏమిటో అర్థం కాదు. కొంతకాలంగా వంతులవారీ విధానంలో దాళ్వాకు సాగునీరు అందిస్తున్నారు. జనవరి దాటిన తర్వాత సాగునీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాల విభజన అనంతరం రెండు జిల్లాల్లో దాదాపు 3.50 లక్షల ఎకరాల వరకూ దాళ్వాలో వరి సాగవుతోంది. ఈ సాగుకు నీరెలా అందిస్తారో ప్రణాళికలు ఇప్పటికీ వెల్లడించకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. వర్షాభావ పరిస్థితులతో ఖరీఫ్ సాగులో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. దిగుబడులపై సైతం తీవ్ర ప్రభావం పడనున్నట్లు రైతులు చెబుతున్నారు. ఈ తరుణంలో దాళ్వాలో సాగునీటి ఇబ్బందులు తలెత్తితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడనుంది. దాళ్వాలో సాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

కష్టాల సుడిలో అన్నదాత

ఖరీఫ్‌లో వర్షాలు పడక పంటలపై తీవ్ర ప్రభావం పడింది. ఏలూరు జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల్లో వరిసాగు సాగగా ప్రాథమిక అంచనాల్లో 12 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు స్పష్టమైంది. ఇంకా పరిస్థితి మరింత దారుణంగా ఉండనుందని తెలుస్తోంది. పెట్టుబడులు పెట్టిన పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం ఇప్పటి వరకూ జిల్లాలో ఏఒక్క మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకుండా తాత్సారం చేస్తోంది. పశ్చిమగోదావరి జిల్లాలో ఖరీఫ్‌లో 2.10 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎండల తీవ్రతకు దిగుబడులు తగ్గనున్నట్లు రైతులు అంచనా వేస్తున్నారు. దీంతో దాళ్వా సాగుపైనే రైతులంతా గంపెడాశలు పెట్టుకున్నారు. దాళ్వాసాగుకు నీటి సరఫరాపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాల్సి ఉంది. అప్పుడే రైతులు ప్రశాంతంగా ఉంటారు. ఈ నెల 14న ఏలూరు జిల్లాలో సాగునీటి సలహా మండలి సమావేశం జరగనున్నట్లు చెబుతున్నా అధికారికంగా మాత్రం ప్రకటన వెలువడలేదు. దాళ్వాకు సాగునీటిపై ఇరిగేషన్ జిల్లా అధికారి వివరణ కోసం ఫోన్‌లో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

మహిళల టీ20 విజేత ముంబయి

- ఫైనల్లో ఉత్తరాఖండ్‌పై గెలుపు

ముంబయి : దేశవాళీ సీనియర్ మహిళల టీ20 టోర్నమెంట్ విజేతగా ముంబయి నిలిచింది. శనివారం రాయ్‌పూర్‌లో జరిగిన ఫైనల్లో ఉత్తరాఖండ్‌పై 7 వికెట్ల తేడాతో గెలుపొందిన ముంబయి తొలిసారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. సీనియర్ ఉమెన్స్ టీ20 ట్రోఫీని అత్యధికంగా రైల్వేస్ 11 సార్లు గెల్చుకుంది. టైటిల్ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన ఉత్తరాఖండ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 84 పరుగులు చేసింది. ముంబయి బౌలర్లు పి నాయక్ (3/14), దాక్షిణి (2/8), ఫాతిమా జాఫర్ (2/13) ఉత్తరాఖండ్ బ్యాటర్లను కట్టడి చేశారు. స్వల్ప లక్ష్యాన్ని ముంబయి 15.2 ఓవర్లలోనే ఛేదించింది. ఓపెనర్, కెప్టెన్ జెమీమా రొడ్రిగస్ (30 నాటౌట్), హుమైరా (23), సయాలి (10 నాటౌట్) రాణించారు.



ఇంగ్లాండ్, పాక్ ఢీ నేడు

కోల్‌కత : ఐసీసీ ప్రపంచకప్‌లో పాకిస్థాన్, ఇంగ్లాండ్ గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌కు సిద్ధమయ్యాయి. ఇంగ్లాండ్ ఇప్పటికే సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించగా.. పాకిస్థాన్ సాంకేతికంగా ఆశలు నిలుపుకుంది. ఈడెన్‌గార్డెన్స్‌లో నేడు డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్‌ను పాక్ కనీసం 290 పరుగుల తేడాతో ఓడించాలి. లేదంటే, ఇంగ్లాండ్‌ను 150 పరుగులకు పరిమితం చేసి ఆ లక్ష్యాన్ని 3.4 ఓవర్లలో ఛేదించాలి. అప్పుడే న్యూజిలాండ్ నెట్ రన్‌రేట్‌ను పాక్ అధిగమించగలదు. తొలుత బ్యాటింగ్ చేసి 400–450 పరుగులు చేసి, బౌలర్లు అద్భుతం చేస్తేగానీ పాకిస్థాన్‌కు అవకాశాలు లేవు. మరో మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో బంగ్లాదేశ్ తలపడనుంది. సెమీస్ ముంగిట మరో విజయంపై ఆసీస్ కన్నేయగా.. విజయంతో వరల్డ్‌కప్ నుంచి నిష్క్రమించాలని బంగ్లాదేశ్ భావిస్తోంది.

యువకుడికి జీవిత ఖైదు

గుత్తి : బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన రాములు చరణ్‌రాజుకు జీవిత ఖైదు విధిస్తూ అనంతపురం పోక్సో కోర్టు శుక్రవారం తీర్పునిచ్చింది. సిఐ ఎం.వెంకటరామిరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. 2021 అక్టోబర్ 12న అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని జక్కలచెరువు గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలిక ఆరుబయట ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన రాములు చరణ్ రాజు చాక్లెట్ ఇస్తానని మాయమాటలు చెప్పి బాలికను ఇంటి వెనక ఉన్న పత్తి చేనులోకి తీసుకెళ్లాడు. అక్కడ బాలికను అత్యాచారం చేస్తుండగా కేకలు పెట్టింది. అటు వైపున వెళ్తున్న గ్రామస్తులు పరిగెత్తి వెళ్లడంతో రాములు చరణ్‌రాజు పారిపోయాడు. ప్రత్యక్ష సాక్షులు ఆ పాపను తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించి జరిగిన విషయం తెలిపారు. దీంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు గుత్తి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి తాడిపత్రి డీఎస్పీ కృష్ణ చైతన్య కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతపురం పోక్సో కోర్టు జడ్జి రాజలక్ష్మి 11 మంది సాక్షులను విచారించి ముద్దాయి అయిన రాములు చరణ్ రాజుకు జీవిత ఖైదుతో పాటు రూ.5వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. అలాగే బాధితురాలికి రూ. 5 లక్షలు పరిహారం చెల్లించేలా తీర్పు ఇచ్చారు.

గోదావరి-కావేరీ అనుసంధానానికి రాష్ట్రాల సూత్రప్రాయ అంగీకారం

ప్రజాశక్తి-హైదరాబాద్ బ్యూరో

గోదావరి- కావేరి నదుల అనుసంధానికి భాగస్వామ్య రాష్ట్రాలన్నీ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపాయి. అన్ని రాష్ట్రాలూ తమ నిర్దిష్ట సమస్యలను పరిష్కరించిన తర్వాతే ఎంఓయూపై సంతకం చేయడానికి ఒప్పుకున్నాయి. ఈ లింక్ ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు ఒక్కొక్కటి 1250 ఎంసీఎం, తమిళనాడుకు 1150 ఎంసీఎం, కర్ణాటకకు 450 ఎంసీఎం అందించాలని సమావేశం ప్రతిపాదించింది. గోదావరి-కష్ణా-పెన్నార్-కావేరి లింక్ ప్రాజెక్ట్‌తో సహా ప్రాజెక్టు గురించి చర్చించే నదుల అనుసంధానం సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లోని జలసౌధలో జరిగింది. ఈ సమావేశానికి నదుల అనుసంధానంపై టాస్క్‌ఫోర్స్ చైర్మెన్ శ్రీరామ్ వెదిరె అధ్యక్షత వహించారు. తెలుగు రాష్ట్రాలకు కేటాయించిన జలాలను వాడుకోబోమని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం లేవనెత్తిన అంశాలపై ఆయన అంశాల వారీగా జవాబులు ఇచ్చారు. ప్రాజెక్ట్ ఫేజ్-1 కింద సుమారు 988 ఎకరాల భూమిని మాత్రమే సేకరించాల్సి ఉంటుందన్నారు. ఉత్తమ పరిహారం ప్యాకేజీని రూపొందిస్తామని చెప్పారు. ఇచ్చంపల్లి ప్రధాన ప్రదేశంగా ఉంటుందనీ, సమ్మక్క సారక్క ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌ను పరిగణనలోకి తీసుకుని కచ్చితమైన స్థలాన్ని ఖరారు చేయాల్సిఉందని చెప్పారు. ఎపి అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇస్తూ మిగులు జలాలను ఎప్పటికీ వినియోగించబోమన్నారు. ఛత్తీస్‌గఢ్ కేటాయింపులు మాత్రమే వినియోగించుకోవాలని యోచిస్తున్నామని చెప్పారు.. దిగువ రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ హక్కులపై రాజీ పడేందుకు ఎప్పటికీ అనుమతించబోమని పేర్కొన్నారు. పస్తుత ప్రతిపాదన ప్రాజెక్ట్ ఫేజ్-1 మాత్రమేననీ చెప్పారు.

ఎస్‌పి కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

కుటుంబ కలహాలు, అనారోగ్య సమస్యతో తీవ్ర మనస్తాపానికి గురై తాను పని చేస్తున్న కార్యాలయంలోనే ఓ కానిస్టేబుల్ శుక్రవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లా కేంద్రమైన రాయచోటిలోని ఎస్‌పి కార్యాలయంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...కడప జిల్లా పోరుమామిళ్ళ మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన కవలకుంట్ల రవి అనే 2009 బ్యాచ్‌కు చెందిన సివిల్ కానిస్టేబుల్ సంవత్సరం నుంచి అన్నమయ్య జిల్లా ఎస్‌పి కార్యాలయంలోని డిసిఆర్‌బి అనే ఓవింగ్‌లో పనిచేస్తున్నారు. గత కొంతకాలంగా కుటుంబ కలహాలు, అనారోగ్య సమస్యతో బాధపడుతూ తీవ్ర మనస్తాపానికి గురయ్యేవారు. ఈ నేపథ్యంలో తాను పనిచేసే కార్యాల యంలోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వెంటనే సిబ్బంది రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. కుటుంబ కలహాలు, అనారోగ్య సమస్యతోనే రవి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

లాంగ్ జంప్‌లో విజయనగరం వాసికి గోల్డ్‌మోడల్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

తమిళనాడులోని కోయంబత్తూర్‌లో జరుగుతున్న 38వ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విజయనగరం జిల్లాకు చెందిన జి.లక్ష్మి బంగారు పతకం సాధించింది .లాంగ్ జంప్‌లో 6 మీటర్లు జంప్ చేసి పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

తాగునీటికి కష్టాలు

ప్రజాశక్తి-బొబ్బిలి

తాగునీటి కోసం పట్టణ ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. పురాతన పైపులైన్ కావడంతో ఎక్కడికక్కడే లీకవడంతో తాగునీరు సరఫరా చేసేందుకు మున్సిపల్ అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీలో గొల్లపల్లి, పాతబొబ్బిలి, అమ్మిగారికోనేరుగట్టు, మరికొన్ని ప్రాంతాలకు ఆరు రోజులుగా తాగునీరు అందడం లేదు. దీంతో తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో చేతిపంపు బోర్లు నీరు వినియోగిస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినాయన, మున్సిపల్ ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేస్తున్నారు.

60 :40 చెల్లింపు పద్ధతిలో జర్నలిస్టులకు 3 సెంట్లు స్థలం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రమంత్రి మండలి తీసుకున్న నిర్ణయం మేరకు జర్నలిస్టులకు 3 సెంట్లు ఇంటి స్థలం కేటాయింపుపై ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులిచ్చింది. జర్నలిస్టులు కనీసం 5 సంవత్సరాలు అక్రిడిటేషన్ కలిగి ఉండాలని, 60:40 శాతం చెల్లింపు పద్ధతిలో స్థలాల కేటాయింపు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేక వెబ్‌సైట్ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. 45 రోజుల్లో కమిషనరు ఐఅండ్ పిఆర్‌కు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. జర్నలిస్టు కనీసం 5 సంవత్సరాలు అనుభవం తప్పనిసరిగా ఉండాలి. జర్నలిస్ట్/ భాగస్వామికి ఏదైనా ప్రభుత్వ ప్రథకం కింద గతంలో ఇంటి స్థలం కేటాయించబడి ఉంటే వారు ఈ పథకానికి అనర్హులు. ప్రభుత్వ శాఖలు, పిఎస్‌యుఎస్, కార్పొరేషన్లలో అక్రిడిటేషన్ కార్డులను కలిగి ఉన్న ఏ సాధారణ ఉద్యోగి అయినా జర్నలిస్ట్ హౌసింగ్ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులు. ఇంటి స్థలం కేటాయించిన 10 సంవత్సరాల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంటుంది.

గాజా ఆసుపత్రులను చుట్టుముట్టిన ఇజ్రాయిల్ ఆర్మీ

- అల్ షిఫా హాస్పిటల్‌లో 13 మంది, అల్ బురాక్ స్కూల్‌లో 50 మంది మృతి

గాజా: భూతల దాడుల తీవ్రతరం చేసిన ఇజ్రాయెల్ ఆర్మీ ఇప్పుడు ఆసుపత్రులను చుట్టుముట్టింది. ఈ దాడుల్లో గాజాలోని ప్రధాన ఆసుపత్రి అల్ షిఫాలో 13 మంది మరణించారు. దానికి సమీపంలోని అల్ బురాక్ స్కూల్‌లోని శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో మరో 50 మంది మరణించారు.గాజాలో ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 11,078కి చేరుకుంది. ఆర్మీ ట్యాంకులు అల్-రాంటిసి మరియు అల్-నాసర్ పిల్లల ఆసుపత్రులు, ప్రభుత్వ కంటి మరియు మానసిక ఆరోగ్య ఆసుపత్రులను ముట్టడించాయి. పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం, వందలాది మంది రోగులు, ఆరోగ్య కార్యకర్తలు, శరణార్థులు నీరు లేదా ఆహారం లేకుండా ఆసుపత్రులలో చిక్కుకున్నారు. అల్-రాంటిసి ఆసుపత్రి మరియు అల్ నాసర్ ఆసుపత్రిలో ఉన్నవారు తప్పించుకోవడానికి అనుమతించాలని అభ్యర్థించారు.అక్టోబర్ ప్రారంభంలో అల్ అహ్లీ ఆసుపత్రిపై జరిగిన దాడిలో 500 మందికి పైగా మరణించారు. ఇజ్రాయెల్ సైన్యం చేసిన యుద్ధ నేరాలు భారీ నిరసనలకు దారితీశాయి.

మేం రోజుకు 15 గంటలు పని చేస్తున్నాం

- కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ

న్యూఢిల్లీ : భారత్ శక్తివంతమైన దేశంగా ఎదగాలంటే యువత వారానికి కనీసం 70 గంటలు పనిచేయాలని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి వ్యాఖ్యపై కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. కొంతమంది నారాయణమూర్తిని సమర్థిస్తుంటే మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. తాజాగా, నారాయణమూర్తి సలహాను సమర్థిస్తున్నవారి జాబితాలోకి కాంగ్రెస్ నాయకులు, ఎంపి మనీష్ తివారి చేరారు. నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలో తప్పేముందని ప్రశ్నించారు. దీనిపై ఎందుకింత రాద్ధాంతం చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. మా లాంటి ప్రజాప్రతినిధులు రోజుకు 15 గంటల వరకూ పని చేస్తున్నామని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు.

టోల్‌ప్లాజా వద్ద కారు బీభత్సం

- ముగ్గురి మృతి, ఆరుగురికి గాయాలు

ముంబయి: మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. అతి వేగంతో దూసుకొచ్చిన ఓ కారు.. టోల్‌ప్లాజా వద్ద క్యూ లైన్‌లో ఉన్న వాహనాలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ముంబయిలోని వర్లీ ప్రాంతంలో గురువారం రాత్రి టోల్ ప్లాజా వద్ద ఆగి ఉన్న పలు వాహనాలను అతివేగంగా దూసుకొచ్చిన ఓ కారు ఢీకొట్టింది. వర్లీ నుంచి బాంద్రావైపు వెళ్తున్న ఒక ఇన్నోవా కారు పలు వాహనాలను బలంగా ఢీకొంది. టోల్ ప్లాజాకు 100 మీటర్ల ముందు మొదట మెర్సిడెస్ కారును ఢీకొట్టిందని, ఆ తర్వాత మరో మూడు వాహనాలను ఢీకొట్టిందని డిసిపి కృష్ణకాంత్ ఉపాధ్యాయ వెల్లడించారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారని చెప్పారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. మరో నలుగురి పరిస్థితి నిలకడగానే ఉందని వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఆయన తెలిపారు.

అభిశంసనలతో ఉద్యమాన్ని అణచలేరు

- అమెరికన్ కాంగ్రెస్ ప్రతినిధి తాలిబ్



వాషింగ్టన్: అభిశంసన ద్వారా నాలాంటివారి నోరుమూయించాలనుకోవడం అవివేకమని అమెరికా ప్రతినిధుల సభకు మిచిగాన్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక పాలస్తీనియన్ రషీదా తాలిబ్ పేర్కొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ కోసం పిలుపునిచ్చినందుకు తాలిబ్‌పై అమెరికన్ కాంగ్రెస్ (పార్లమెంటు)లో రిపబ్లికన్లు అభిశంసన ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి అనుకూలంగా 212 మంది రిపబ్లికన్లు, 22 మంది డెమొక్రాట్లు ఓటు చేయగా, వ్యతిరేకంగా 188 మంది డెమొక్రాట్లు, నలుగురు రిపబ్లికన్లు ఓటు వేశారు. అభిశంసన తీర్మానంపై చర్చ సందర్భంగా తాలిబ్ చేసిన ప్రసంగం ఉత్తేజభరితంగా సాగింది. గాజాలో కాల్పుల విరమణ ప్రకటించాలని కోరుతూ అమెరికా అంతటా లక్షలాది మంది వీధుల్లోకి వచ్చి నినదిస్తున్నారు. ఈ ఉద్యమం రోజు రోజుకీ విస్తరిస్తోంది. అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ వైట్ ఫాస్ఫరస్ వంటి అత్యంత ప్రమాదకర రసాయనాలను ప్రయోగిస్తోంది. దీనిని మీరు సమర్థిస్తారా? మిచిగాన్‌లో 71 శాతం మంది డెమొక్రాట్లు కాల్పుల విరమణ ప్రకటించాలని కోరుకున్నారు, వాళ్లందరి నోళ్లు మీరు మూయించగలరా? అని ఆమె తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. తనకు ఈ శక్తి తాను మాట్లాడే సత్యం నుండి వచ్చినదే నని ఆమె అన్నారు. ఇది మతాలు, జాతులు, ప్రాంతాలకు సంబంధించిన అంశం కాదు, యావత్ మానవాళికి, శాంతికి సంబంధించిన అంశమిది అని ఆమె అన్నారు.

కేంద్రం అప్పు నెలకు లక్షన్నర కోట్లు

- ప్రస్తుత సంవత్సరం బడ్జెట్‌లో అప్పు రూ. 17.99 లక్షల కోట్లు.



న్యూఢిల్లీ: రాష్ట్ర ప్రభుత్వ రుణ పరిమితిని కఠినతరం చేసిన కేంద్ర ప్రభుత్వం ప్రతినెలా సగటున లక్షన్నర కోట్ల రూపాయల రుణం తీసుకుంటోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 1.36 లక్షల కోట్లు తీసుకున్నారు. మే నెలలో రూ.1.69 లక్షల కోట్లు, జూన్‌లో రూ.1.36 లక్షల కోట్లు, జూలైలో రూ.1.75 లక్షల కోట్లు, ఆగస్టులో రూ.1.36 లక్షల కోట్లు, సెప్టెంబరులో రూ.1.36 లక్షల కోట్లు దేశీయ మార్కెట్ నుంచే తీసుకున్న అప్పులే. కేంద్ర బడ్జెట్‌లో ఖర్చు చేసిన 100 రూపాయల్లో 40 రూపాయలు అప్పు. ప్రస్తుత ఏడాది బడ్జెట్ రూ.45 లక్షల కోట్లలో రూ.17.99 లక్షల కోట్లు అప్పులేనని ఆర్థిక మంత్రి రాజ్యసభలో పేర్కొన్నారు. జాతీయ రహదారుల అథారిటీ వంటి సంస్థలు తీసుకున్న అప్పుకు ఇది అదనం. ఇది ప్రభుత్వ రుణాన్ని పెంచదు. అయితే, కేరళలో, %ఖక్ష్మీఖీదీ% యొక్క రుణాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం యొక్క బాధ్యతగా పరిగణిస్తారు. అప్పుల చెల్లింపునకు కేంద్రం గతేడాది 72.7 లక్షల కోట్లు ఖర్చు చేసింది. 2021-22లో 66.4 లక్షల కోట్లు.

ఉద్యోగాల సృష్టికి 8% వృద్ధి కావాలి

- అప్పుడే తగినంత ఉపాధి
- శ్రామికుల నైపుణ్యాలను పెంచాలి
- ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్

న్యూఢిల్లీ : భారత్‌లో తగినంత ఉద్యోగాలను సృష్టించడానికి ప్రస్తుత వృద్ధి రేటు సరిపోదని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశానికి తగినంత ఉద్యోగాలను సృష్టించడానికి జిడిపి 8 శాతం కంటే ఎక్కువ వేగంతో విస్తరించాల్సిన అవసరం ఉందని విశ్లేషించారు. శుక్రవారం జరిగిన ఓ ఆన్‌లైన్ మీటింగ్‌లో రాజన్ మాట్లాడుతూ.. "జనాభా అవసరాలు, ఉద్యోగాల ఆవశ్యకతను బట్టి భారత్ 8 శాతం నుంచి 8.5 శాతం వృద్ధిని సాధించాలి. ఇదే సమయంలో దేశ జిడిపి 6శాతం-6.5 శాతంతో అధిక వృద్ధి బలంగా ఉంది. కానీ మన ఉద్యోగాల అవసరానికి సంబంధించి ఇది ఇప్పటికీ కొంత నెమ్మదిగా ఉందని భావిస్తున్నాను. ఎందుకంటే మన దగ్గర చాలా మంది యువకులు ఉపాధి పొందవలసి ఉంది. ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థల కంటే భారత్ వృద్ధి ఎక్కువగా ఉన్నప్పటికీ.. దేశం ప్రతి సంవత్సరం శ్రామికశక్తిలో చేరే లక్షలాది మంది ప్రజలకు తగినంత ఉద్యోగాలను సృష్టించడం లేదు." అని రాజన్ అన్నారు. ముంబయికి చెందిన పరిశోధన సంస్థ సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం.. మొత్తం నిరుద్యోగిత రేటు అక్టోబర్‌లో 10.05 శాతానికి పెరిగింది. ఇది రెండేళ్ల గరిష్ట స్థాయికి చేరింది. హెచ్ఎస్‌బిసి అంచనా ప్రకారం దేశం రాబోయే 10 సంవత్సరాలలో 7 కోట్ల కొత్త ఉద్యోగాలను సృష్టించవల్సి ఉంటుంది. 7.5 శాతం వృద్ధితో ఉద్యోగాల సమస్యలో మూడింట రెండు వంతుల సమస్య మాత్రమే పరిష్కరించబడుతుంది. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలలో మూడోసారి అధికారంలోకి రావాలని భావిస్తున్న ప్రధాని మోడీకి అధిక నిరుద్యోగం ప్రధాన సవాల్‌గా నిలువనుంది. చైనా, వియత్నాంతో సహా ఇతర సమర్థవంతమైన ఉత్పాదక దేశాలతో పోటీ పడేలా భారత్ తన శ్రామికశక్తికి శిక్షణ ఇవ్వాలని రాజన్ సూచించారు.

మోడీ డిగ్రీ కేసు

- కేజ్రీవాల్ రివ్యూ పిటిషన్‌ను తిరస్కరించిన గుజరాత్ హైకోర్టు

గాంధీనగర్ : ప్రధాని మోడీ విద్యార్హతలకు సంబంధించిన ఉత్తర్వులను సమీక్షించాలని కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు తిరస్కరించింది. మార్చి 31న కేజ్రీవాల్‌కు మోడీ డిగ్రీలకు సంబంధించిన వివరాలను అందించాలని గుజరాత్ యూనివర్సిటీని కోరుతూ కేంద్ర సమాచార కమిషన్ 2016లో ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు రద్దు చేసింది. ప్రధాని డిగ్రీలకు సంబంధించిన సమాచారం పబ్లిక్ డొమైన్‌లో ఉందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మార్చిలో వాదించినప్పటికీ, యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో వివరాలు అప్‌లోడ్ చేయబడలేదనీ, ఆఫీస్ రిజిస్టర్ అన్న పత్రం మాత్రమే ప్రదర్శించబడుతుందని కేజ్రీవాల్ రివ్యూ పిటిషన్ వాదించిందని వివరించారు.

ఎల్ఐసికి రూ.7,925 కోట్ల నికర లాభాలు

హైదరాబాద్ : దిగ్గజ బీమా కంపెనీ ఎల్ఐసి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.7,925 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలోని రూ.15,952 కోట్ల లాభాలతో పోల్చితే దాదాపు 50 శాతం తగ్గుదలను చవి చూసింది. గడిచిన క్యూ2లో సంస్థ నికర ప్రీమియం ఆదాయం రూ.1,07,397 కోట్లుగా చోటు చేసుకుంది. గతేడాది ఇదే క్యూ2లో రూ.1,32,631.72 కోట్ల నికర ప్రీమియం నమోదయ్యింది. ఇదే సమయంలో రూ.2,22,215 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. 2023 సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.2,01,587 కోట్లుగా చోటు చేసుకుంది. క్రితం క్యూ2లో పెట్టుబడులపై నికర ఆదాయం రూ.93,942 కోట్లకు పెరిగింది.

జమ్ముకాశ్మీర్‌లో భారీ హిమపాతం

• రవాణాకు తీవ్ర అంతరాయం

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో రెండు రోజుల నుంచి భారీగా మంచు కురుస్తోంది. ఈ భారీ హిమపాతంతో కాశ్మీర్‌లోని అనేక ప్రాంతాలు పూర్తిగా మంచుతో కప్పుకుపోయాయి. కాశ్మీర్ లోయలోని ఎత్తైన ప్రాంతాలైన పిర్ కీ గలి, జోజిలా, గుల్‌మార్గ్‌లో శుక్రవారం తొలి హిమపాతం నమోదైంది. కొండలపై నుంచి భారీగా మంచు గడ్డలు కిందకు పడుతున్నాయి. రహదారులపై మంచు పేరుకుపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మంచు కారణంగా నిలిచిపోయిన కొన్ని వాహనాలను తొలగించినట్లు అధికారులు తెలిపారు. స్థానిక వాతావరణ కార్యాలయ వివరాల ప్రకారం, శుక్రవారం రాత్రి మరింత భారీగా మంచు కురిసే అవకాశం ఉంది. కాబట్టి హైవే మూసి ఉంటుందని అధికారులు తెలిపారు. హిమపాతం ముగిసిన తర్వాతే హైవేను క్లియర్ చేసే పని ప్రారంభమవు తుందని వారు తెలిపారు. జమ్ముకాశ్మీర్‌లో అనేక ప్రాంతాల్లో రోడ్లపై విపరీతమైన మంచు పేరుకుపోవడంతో అధికారులు రహదారులను మూసేశారు.

కాప్ సదస్సుకు మోడీ ?

న్యూఢిల్లీ : నవంబరు నెలాఖరులో దుబాయ్‌లో జరగనున్న ఐక్యరాజ్య సమితి వాతావరణ సదస్సు (కాప్)కు ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే అవకాశం వుంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు శుక్రవారం తెలిపారు. ఏటా జరిగే ఈ సమావేశం వాతావరణ మార్పుల వల్ల తలెత్తుతున్న సవాళ్లను చర్చించే అత్యున్నత స్థాయి సదస్సు. ఈ వాతావరణ సంక్షోభాన్ని పరిష్కరించడంలో ప్రపంచ దేశాల పాత్ర, బాధ్యతలను ఈ సదస్సులో చర్చిస్తారు. ఈ ఏడాది జులైలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రధాని మోడీ పర్యటించినపుడు కాప్-28 సదస్సు విజయవంతం కావడానికి కట్టుబడి వుంటామని సంయుక్త తీర్మానంపై సంతకాలు చేశారు. ఆ సమయంలో ఆయన దుబాయ్ వెళ్ళాల్సి వుందని అధికారులు పేర్కొంటున్నారు. అయితే అప్పటికి భారత్‌లో ఎన్నికల సీజను నడుస్తూ వుంటుంది. డిసెంబరు 1న మోడీ సదస్సుకు హాజరు కావచ్చని ఆ వర్గాలు తెలిపాయి. నవంబరు 30న ప్రారంభమయ్యే ఈ సదస్సు డిసెంబరు 12వరకు సాగుతుంది. అలాగే వాయిస్ ఆఫ్ గ్లోబల్ సదస్సు, జి-20 సదస్సులకు కూడా మోడీ హాజరవుతున్నారు. వాతావరణ మార్పుల వల్ల కలిగే పర్యవసానాలు, నష్టాలను ఎదుర్కొనేందుకు నిధిని ఏర్పాటు చేయడంపై చర్చలు జరుగుతాయని భావిస్తున్నారు. ఇప్పటికే ఈ నష్టాన్ని ఎదుర్కొనే దేశాలకు ఆ పరిహారం అందచేయడంపై కూడా చర్చిస్తారు.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ చిరునామా: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	మురకొండ రవీంద్ర బాబు & మురకొండ హనుమయమ్మ & మురకొండ కేశవ రావు/ 067951000113	పత్రం నెం.(5808/2015) ప్రకారం నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్, పురుషోత్తంపట్నం, చిలుకలూరిపేట మున్సిపల్, గుంటూరు జిల్లా వద్దగల ఆస్తి, సర్వే నెం.141/ఏ, డోర్ నెం.4-410, విస్తీర్ణపు ఎకరాలు: 0.16 1/4 సెంట్లు, 786.5చ.గ.లకు సమానమైన సైటు మరియు గ్రౌండ్ ఫ్లోర్: 2500చ.అ.లు, మొదటి అంతస్తు: 2500చ.అ.లు, రెండవ అంతస్తు: 2500చ.అ.లు, మూడవ అంతస్తు 2800చ.అ.లతో ఆర్‌సిసి బిల్డింగ్ మరియు ప్రస్తుతం మురకొండ కేశవరావు తండ్రి మురకొండ రామయ్య వారి స్వాధీనంలో కలదు, సరిహద్దులు: తూర్పు: ఎన్.హెచ్.5 రోడ్, పడమర: మున్సిపల్ బజార్, ఉత్తరం: మున్సిపల్ బజార్, దక్షిణం: కె.అనసూయమ్మ ఇల్లు/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది: 07 నవంబర్, 2023	31/Jan/2023 Rs. 2,60,36,773.07/-	నరసరావు పేట

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: నవంబర్ 10, 2023
ప్రదేశం: నరసరావుపేట

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నాశాలై, సైదాపేట్, చెన్నై-600015
మరియు దాని ఒక బ్రాంచి: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/1ఎ, ఫ్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008. www.hindujahousingfinanace.com
సిఐఎన్: యు65922టిఎన్2015పిఎల్‌సి10093, www.hindujahousingfinanace.com

డిమాండ్ నోటీసు

మీరు దిగువ రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు, HHFL నుండి మీ స్థిరాస్తు/ల తాకట్టుపెట్టుట ద్వారా ఆస్తి వసతు(ల)పై హోమ్ లోన్స్/ లోన్‌ను పొంది యున్నారు. మీరు తిరిగిచెల్లించుటలో డిఫాల్ట్ చెందినారు; మీ రుణా/లు నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినది. చివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద డిమాండ్ నోటీసు పంపబడినది అయితే అది చేరకుండానే వెనుదిరిగింది. కావున మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా మీకు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవగల చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం విషయాలను ప్రచురించబడుతున్నది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీస్, బాకీపడిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయించేసిన మొత్తం దిగువ ఇవ్వబడినది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/LAN/ రుణ మొత్తం/ బ్రాంచ్ పేరు	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	1. శ్రీ శ్రీనివాసరావు గల్లా, తండ్రి శ్రీ. పాండు రంగ రావు, రుణగ్రహీత 2. శ్రీమతి. శివ లీల గల్లా, భర్త శ్రీ. శ్రీనివాసరావు గల్లా, సహ-రుణగ్రహీత, లాన్ నెం. AP/VWD/BENZ/A000000100 & AP/VWD/VJDA/A000000256. రూ.23,00,000/- + రూ.3,79,480/- = రూ.26,79,480/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల ఎనభై రూపాయలు మాత్రమే). నివాసం: ఫ్లాట్.నెం. టిఎఫ్-4, శ్రీ లక్ష్మి రెసిడెన్సీ, ఎస్‌కెఎల్ కాలనీ, తాడిగడప డొంక రోడ్డు, వాటర్ ట్యాంక్ ఎదురుగా, యనమలకుదురు, విజయవాడ, ఆం.ప్ర- 520007.	30-06-2023.	14.09.2023 & 24.08.2023న వడ్డీతోసహా **రూ.29,13,950/-** (రూపాయలు ఇరవైతొమ్మిది లక్షల పదమూడువేల తొమ్మిది వందల యాభై మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: యనమలకుదూరు గ్రామం మరియు గ్రామపంచాయతీ, పెనమలూరు మండలం, క్రిష్ణ జిలల్లా, విజయవాడ జిల్లా, రిజిస్ట్రార్ పటమట సబ్ రిజిస్ట్రార్ యొక్క ఆర్.ఎస్.నెం.87/2లోని అపార్ట్‌మెంట్ శ్రీ లక్ష్మి రెసిడెన్సీతోసహా ఆస్తి యొక్క 387చ.గ.లు లేదా 323.98చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగంతో 20చ.గ.లు లేదా 16.72 చ.మీ.లు. సరిహద్దులు: డోర్ నెం.12-37/2, తూర్పు: కె.క్రిష్ణమూర్తి ఆస్తి, దక్షిణం: శ్రీసాయి రెసిడెన్సీ ఆస్తి, పడమర: 30 అ.వెడల్పు పంచాయతీ రోడ్, ఉత్తరం: కె.హనుమంత రావు ఆస్తి. షెడ్యూలు-2: పై పేర్కొన్న 'ఏ' షెడ్యూలు ఆస్తిలో అన్ని ఈస్‌మెంట్ హక్కులతోసమా 100చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 20చ.అ.ల స్కూటర్ పార్కింగ్‌తోసహా 750చ.అ.ల ప్లింత్ ఏరియా విస్తీర్ణపు 'శ్రీ లక్ష్మి రెసిడెన్సీ'లోని 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.టిఎఫ్-4. తూర్పు: ఒపెటు స్కై, దక్షిణం: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.టిఎఫ్-3లో ఉమ్మడి గోడ, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఒపెన్ టు స్కై.		
2	1.శ్రీ.వీరేష్ కుమార్ పసుపులేటి, తండ్రి పసుపులేటి రంగారావు రుణగ్రహీత 2. శ్రీమతి. కనకదుర్గ పసుపులేటి, భర్త శ్రీ. వీరేష్ కుమార్ పసుపులేటి సహ రుణగ్రహీత లాన్ నెం. AP/VWD/BENZ/A000000315 & AP/VWD/VJDA/A000000217. రూ.24,00,000/- + రూ.3,60,000/- = రూ. 27,60,000/- (రూ. ఇరవై ఏడు లక్షల అరవై వేలు మాత్రమే). నివాసం: డోర్ నెం. 4-78/1, అసిస్ట్ నెం.6160, బివిఎన్ టవర్స్, ఫ్లాట్ జి-3, గ్రౌండ్ ఫ్లోర్‌లో, గొల్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-52122	30-06-2023.	14.09.2023 & 24.08.2023న వడ్డీతోసహా **రూ.29,12,549/-** (రూపాయలు ఇరవైతొమ్మిది లక్షల పన్నెండువేల ఐదువందల నలభై తొమ్మిది మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: క్రిష్ణ జిల్లా యొక్క ఎస్‌ఆర్‌ఓ ఇబ్రహీంపట్నం లిమిట్స్‌లోపు గొల్లపూడి గ్రామం & గ్రామపంచాయతీ వద్దగల అసిస్ట్ నెం.6160, డోర్ నెం.4-78/1, ఆర్‌ఎస్ నెం.554/2లోని వాటర్ ట్యాప్ కనెక్షన్, మెట్లతో అన్ని ఇతర ఉమ్మడి ఈస్‌మెంటరీ హక్కులు మరియు వసతులతోసహా కార్ పార్కింగ్ ఏరియా కొరకు 100చ.అ.లు, ఉమ్మడి ఏరియా 50.00చ.అ.లు, 650.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జి-3లో బివిఎన్ టవర్స్ యొక్క పేరు& శీర్షిన క్రింద నిర్మించిన గ్రూప్ హౌసింగ్‌లో 194.45చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలో నిర్మించిన 65.00చ.గ.లు లేదా 54.34చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగం. సరిహద్దులు: షెడ్యూలు 2: 'ఏ' షెడ్యూలు (పూర్తి స్థలానికి సరిహద్దులు: 194.4చ.గ.లు) సరిహద్దులు: తూర్పు: పి.వి.ప్రభాకర రావు ఆస్తి 50.0 అ.లు, దక్షిణం: పంచాయతీ బజార్ 35.0.అ.లు, పడమర: ధనేకుల వెంకటేశ్వర రావు & ఇతరుల ఆస్తి, 50.0అ.లు, ఉత్తరం: అయినాల రవీంద్రనాథ్, పొన్నం భాస్కర రావు ఆస్తులు 35.0అ.లు, 'బి' షెడ్యూలు: (ఫ్లాట్ సరిహద్దులు:) తూర్పు: ఉమ్మడి కారిడార్, మెట్లు, దక్షిణం: పార్కింగ్ ఏరియా, పడమర: ధనేకుల వెంకటేశ్వర రావు & ఇతరుల ఆస్తులు, ఉత్తరం: : అయినాల రవీంద్రనాథ్, పొన్నం భాస్కర రావు ఆస్తులు.		
3	1. శ్రీమతి. లలిత ఉసికల, తండ్రి వెంకట రావు, రుణగ్రహీత 2.శ్రీ. తిలక్ ఉసికల, సహ రుణగ్రహీత, లాన్ నెం. AP/VWD/VJDA/A000000334 & AP/VWD/VJDA/A000000586. రూ.22,00,000/- + రూ.1,09,000/- = రూ. 23,09,000/- (రూ. ఇరవై మూడు లక్షలు తొమ్మిది వేలు మాత్రమే). నివాసం: డోర్ నెం. 27-81/1, ఆర్.ఎస్.నెం.523, నందిగామ పట్టణం మరియు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521185	30-06-2023.	14.09.2023 & 24.08.2023న వడ్డీతోసహా **రూ.25,94,091/-** (రూపాయలు ఇరవైఐదు లక్షల తొంభైనాలుగువేల తొంభైఒకటి= మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: క్రిష్ణ జిల్లా, నందిగామా టౌన్ మరియు మండలం, డోర్ నెం.27-81/1 లోగల అసెస్‌మెంట్ నెం.1145012730, ఆర్.ఎస్.నెం.523 లోగల గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తు ఆర్‌సిసి బిల్డింగ్‌తోసహా సైట్ యొక్క 96.8చ.గ.ల విస్తీర్ణం. అన్ని ఈస్‌మెంటరీ హక్కులతోసహా. సరిహద్దులు: తూర్పు: గంజి అంకులు మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: బజార్, పడమర:బజార్, ఉత్తరం: పందిపోటు మహాలక్ష్మి ఆస్తి.		

పై పేర్కొన్న రుణగ్రహీతలను సెక్షన్13(2) క్రింద నోటీసు జారీతేది నుండి 60రోజుల్లోపు బాకీపడిన మొత్తాలను చెల్లించమని కోరుతున్నారు, విఫలం చెందితే సెక్యూరి టైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 నియమాల ప్రకారం పై పేర్కొన్న తేదిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది: 11-11-2023, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF Finance Limited

IKF FINANCE
Regd. Off.: #40-1-144, Corporate Center, M.G. Road, Vijaywada - 520010
CIN: U65992AP1991PLC012736 **Phone**: 91-866-2474644 **Fax**: 91-866-2485755
Email: ikffinance@gmail.com **Website**: ikffinance.com

Standalone Financial Results for the Quarter and Half Year Ended September 30, 2023

Rs. in Lacs

Sl. No.	Particulars	Quarter Ended			Half Year Ended		Year Ended
		September 30, 2023 (Reviewed)	June 30, 2023 (Reviewed)	September 30, 2022 (Reviewed)	September 30, 2023 (Reviewed)	September 30, 2022 (Reviewed)	March 31, 2023 (Audited)
1	**Revenue from operations**						
	(a) Interest income	9850.07	8,857.09	6308.75	18,707.16	12,312.77	28,401.52
	(b) Fees and commission income	176.93	12.72	67.08	189.65	82.94	240.36
	Total revenue from operations	**10,027.00**	**8,869.81**	**6,375.83**	**18,896.81**	**12,395.71**	**28,641.88**
2	Other income	3.05	2.56	2.11	5.61	4.28	17.80
3	**Total income (1 + 2)**	**10,030.05**	**8,872.37**	**6,377.94**	**18,902.42**	**12,399.99**	**28,659.68**
4	**Expenses**						
	(a) Finance costs	5143.03	4,853.15	3334.32	9,996.18	6,398.15	15,402.63
	(b) Impairment on financial instruments	417.23	235.56	276.09	652.79	487.56	539.85
	(c) Employee benefits expenses	1670.09	1,614.93	1011.38	3,285.01	1,837.16	4,297.44
	(d) Depreciation, amortization and impairment	79.39	69.48	65.14	148.87	128.75	264.23
	(e) Others expenses	538.04	439.59	328.95	977.63	617.81	1,424.80
	Total expenses	**7,847.78**	**7,212.71**	**5,015.88**	**15,060.48**	**9,469.43**	**21,928.95**
5	**Profit before tax (3 - 4)**	**2,182.27**	**1,659.66**	**1,362.06**	**3,841.94**	**2,930.56**	**6,730.73**
6	Tax expenses						
	(a) Current tax	574.82	550.64	378.50	1,125.46	797.17	1,461.47
	(b) Deferred tax	-20.47	-123.66	-30.06	-144.14	-43.14	255.84
	(c) Adjustment of tax relating to earlier periods	9.06	-0.27	0.00	8.79	0.00	12.91
7	**Net Profit for the period (5 - 6)**	**1,618.86**	**1,232.95**	**1,013.62**	**2,851.83**	**2,176.53**	**5,000.51**
8	**Other comprehensive income**						
	(A) Items that will not be reclassified to profit or loss						
	(a) Remeasurements of the defined benefit plans	7.34	-10.41	-9.92	-3.07	4.58	13.18
	(b) Income tax relating to items that will not be reclassified to profit or loss	-1.85	2.62	2.50	0.77	-1.15	-3.32
9	**Total Comprehensive Income (7 + 8)**	**1,624.35**	**1,225.16**	**1,006.20**	**2,849.53**	**2,179.96**	**5,010.37**
10	**Earnings per Share (Rs) (Face Value of Rs.10/- each)**						
	- Basic (Not Annualised)	**2.46**	**1.91**	**1.92**	**4.33**	**4.13**	**9.31**
	- Diluted (Not Annualised)	**2.46**	**1.91**	**1.92**	**4.33**	**4.13**	**9.31**

Note
1. The above is an extract of the detailed format of Quarter and Half Year ended September 30,2023 financial results filed with the Stock Exchanges under Regulation 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarter and Half Year ended September 30, 2023 Financial results are available on the websites of the Stock Exchange(s) and the Company's Website www.ikffinance.com
2. The above financial results are reviewed and recommended by the Audit Committee and have been approved by the Board of Directors of the Company at their meeting held on November 10,2023.
3. Previous period figures have been regoruped/ reclassified wherever required.

Place :Hyderabad
Date : November 10, 2023

For and on behalf of the Board of Directors
Vasumathi Devi Koganti
Managing Director

డిఎల్‌డిఒలదే బాధ్యత

- **గ్రామ, వార్డు సచివాలయాల పర్యవేక్షణ అప్పగింత**
- **కలెక్టర్లకు కమశిక్షణ చర్యల నివేదికలు**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలన్నిటినీ నిరంతరం మానిటరింగ్ చేసే బాధ్యతను డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ (డిఎల్‌డిఒ)లకు ప్రభుత్వం అప్పజెప్పింది. ఇటీవల కాలంలో గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే సిబ్బందిపై అక్కడక్కడా ఎసిబి దాడులు చేయడం, సర్వీసులకు వసూలు చేసిన నగదును సకాలంలో ప్రభుత్వ ఖాతాల్లో జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకుంటున్న సందర్భాలు అనేకం వెలుగులోకి వచ్చాయి. కొందరు ఉద్యోగులపై ఆశాఖ చర్యలు తీసుకోగా, మరికొందరికి నోటీసులు జారీ చేసింది. ఇదే విధంగా సిబ్బంది వ్యవహారశైలి నడిస్తే రాబోయే రోజుల్లో ఈ వ్యవస్థ పట్ల నమ్మకం సన్నగిల్లే అవకాశాలుంటాయని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో సచివాలయాలపై మానిటరింగ్ నిత్యం ఉండేందుకు డిఎల్‌డిఒలకు బాధ్యతలు అప్పజెప్పాలని జివిడబ్ల్యువి, విఎస్‌డబ్ల్యుఎస్ శాఖ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం డిఎల్‌డిఒలకు అదనపు బాధ్యతలు కల్పించింది. ఇకపై డిఎల్‌డిఒలు సంక్షేమ పథకాల అమలు తీరును డివిజన్ స్థాయిలో మానిటరింగ్ చేయాల్సి ఉంటుంది. జగనన్న తోడు, వైఎస్‌ఆర్ బీమా, సంక్షేమ పథకాలు కేలండరు సక్రమంగా అమలయ్యేలా డిఎల్‌డిఒలు పర్యవేక్షించాల్సి ఉంటుంది. సిబ్బందిపై అవినీతి ఆరోపణలు, క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు వీలుగా నివేదికలను డిఎల్‌డిఒలు ఆయా జిల్లాల కలెక్టర్లకు అందజేయాల్సి ఉంటుంది. గ్రామ, వార్డు సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించడంతోపాటు అక్కడ జరుగుతున్న లోపాలను ఎప్పటికప్పుడు నోడల్ ఆఫీసర్స్, మండల స్థాయిలో స్పెషల్ ఆఫీసర్స్, నివేదికలన్నింటినీ పిఎంయు ఇన్‌స్పెక్షన్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ప్రతిరోజూ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్‌ను, వలంటీర్ల అటెండెన్స్ రెండు వారాలకు ఒకసారి పరిశీలించాల్సి ఉంటుంది. ప్రతి బుధవారం మండల స్థాయి, మున్సిపల్ కమిషనర్లతో డిఎల్‌డిఒలు సమీక్షా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. వీటితోపాటు కోర్టుకు సంబంధించి ప్రభుత్వ అడ్వకేట్లు అడిగిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేలా లీగల్ ఆఫీసర్లను సమన్వయం చేసుకుంటూ డిఎల్‌డిఒలు ముందుకు సాగాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొత్తమ్మీద గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలన్నీ డిఎల్‌డిఒ పర్యవేక్షించాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

గిర్‌రాజ్‌సింగ్‌కు టికెట్ ఎలా కేటాయిస్తారు?

- **రాజస్థాన్‌లో దళిత సంఘాల ఆగ్రహం**
- **ప్రధానికి, బిజెపికి బహిరంగ లేఖ**
- **దళిత ఇంజినీర్‌పై**

కొన్నినెలల క్రితం దాడికి దిగిన గిర్‌రాజ్

జైపూర్: రాజస్థాన్‌లో బీజేపీ తీరు అక్కడి దళితులకు ఆగ్రహాన్ని తెప్పించాయి. ధోల్‌పూర్‌లోని బారీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టిక్కెట్ నిరాకరించడంతో గిర్‌రాజ్ సింగ్ మలింగను బీజేపీ అక్కున చేర్చుకున్నది. ఆయనకు టికెట్ కేటాయించింది. ఇది ఇప్పుడు అక్కడి దళిత సంఘాలలో ఆగ్రహానికి కారణమైంది.

దళిత ఇంజినీర్‌పై దాడి

2022, మార్చి 28న రాజస్థాన్ పవర్ బోర్డులో ఇంజినీర్‌గా పనిచేస్తున్న హర్షాధిపతి (28)పై వాల్మీకిపై మలింగ దారుణంగా దాడికి పాల్పడ్డాడు. ఒక గ్రామానికి విద్యుత్ సరఫరాను నిలిపివేశారని ఆరోపిస్తూ మలింగ, ఆయన అనుచరులు హర్షాధిపతిని కుల దూషణలతో రాడ్‌లు, కర్రలతో కొట్టారు. ఇంజినీర్‌కు తగిలిన గాయాలను వివరిస్తూ దళిత సంఘాలు ఇప్పుడు మోడీ, బీజేపీకి బహిరంగ లేఖ రాశాయి. దాడి ఫలితంగా బాధితుడి 22 ఎముకలు విరిగిపోయాయనీ, అతను దాదాపు చనిపోయాడనీ, ఏడాదిన్నరకు పైగా అతను ఇప్పటికీ ఆసుపత్రిలో ఉన్నాడని వివరించాయి.

'దళితులపై బిజెపికి ఉన్న ప్రేమ ఇదేనా?'

ఈ విషయంలో కాంగ్రెస్ సైతం ఆరోపణల దాడి పెంచింది. మలింగకు రాష్ట్రంలో గూండాయిజంతో సంబంధం ఉన్నదని ఆరోపించింది. ఈ ఎన్నికల్లో ఆయనకు టికెట్ కేటాయించవద్దని తెలిపింది. " నడ్డా జీ, మోడీ జీ, దళిత-వాల్మీకులపై బిజెపికి ఉన్న ప్రేమ ఇదేనా? మలింగాను పార్టీలోకి బిజెపి స్వాగతించిన తీరుపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాం. రాజస్థాన్‌లోని మీ పార్టీకి చెందిన బాధ్యతాయుతమైన నాయకులు ఈ అంశంపై మాట్లాడిన తీరు, గిర్‌రాజ్ సింగ్ మలింగను విమర్శించిన తీరు నిందితులకు శిక్ష పడుతుందనే ఆశను కలిగించింది. కానీ, దళిత అఘాయిత్యాలకు పాల్పడిన వ్యక్తిని చూసి మేము షాక్ అయ్యాము. ఎంతో ఆర్భాటంగా, ఆనందంతో బీజేపీలోకి తీసుకున్నారు. ఆ సందర్భంగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మిఠాయిలు పంచి, మలింగకు లడ్డూలు తినిపించి స్వాగతం పలికారు" అని దళిత సంఘాలు ఆవేదనను వ్యక్తం చేశాయి. రచయిత, దళిత హక్కుల కార్యకర్త భన్వర్ మేఘవంశీ మాట్లాడుతూ.. బీజేపీ దళిత హింసను ఎన్నికల అంశంగా మారుస్తుందన్నారు. "కాంగ్రెస్ మా డిమాండ్‌ను విని, మలింగకు అభ్యర్థిత్వాన్ని తిరస్కరించింది. అది ఎన్నికలలో వారిని దెబ్బతీసినప్పటికీ.. మేము వారి సూత్రప్రాయ వైఖరిని స్వాగతించాము. కానీ ఈ సంఘటనల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాము "అని మేఘవంశీ అన్నారు.



బయోజెనోమిక్స్‌తో యుఎస్‌వి భాగస్వామ్యం

బెంగళూరు : దేశంలో మధుమేహంతో బాధపడుతున్న వారి కోసం తొలిసారి బయోసిమిలర్ ఇన్సులిన్ అస్పార్ట్ అయినా ఇన్సూక్విక్ విడుదల కోసం బయోజెనోమిక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు యుఎస్‌వి ప్రయివేటు లిమిటెడ్ వెల్లడించింది. మధుమేహం ఉన్నవారి చికిత్స అవకాశాలను ఇది మెరుగుపరుస్తుందని పేర్కొంది. ఇన్సూక్విక్ 100 శాతం భారత్‌లో తయారు చేయబడిందని పేర్కొంది. దేశంలో 10.1 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారని అంచనా.

చంద్రబాబు బెయిల్ కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 15కు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ఈ నెల 22కు వాయిదా వేయాలని సిఐడి వినతిని తోసిపుచ్చింది. తదుపరి విచారణ సమయంలో వాదనలు వినిపించాల్సిందేనని సిఐడిని జస్టిస్ టి మల్లికార్జునరావు తేల్చి చెప్పారు. ఇదే కేసులో అనారోగ్య కారణాలతో చంద్రబాబుకు హైకోర్టు నాలుగు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలనే పిటిషన్‌ను శుక్రవారం మరోసారి విచారణకు వచ్చింది.

ICICI Home Finance

కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచి ఆఫీసు: సుప్రియ టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్ పైన, డోర్ నం.5-37-155, 4/15, బ్రోడిపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522002.
బ్రాంచి ఆఫీసు: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్, చంద్రమౌళిపురం, విజయవాడ-520010.

(రూల్ 8(6)కు నియమాలను చూడండి)

స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఇందు దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినది, దానిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకోబడినది.** మరియు దానిని ఇందు దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

క్ర. సం	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ద వారసులు పేరు, రుణ ఖాతా నం.	ఏవేని తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అసెట్ వివరాలు	బకాయి మొత్తాలు	రిజర్వు ధర / ధరావత్తు	ఆస్తి పరిశీలన తేది& సమయం	వేలం తేది& సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	సాధు ప్రమోద్ కుమార్ మఠి (రుణగ్రహీత), హేమలత తెనాలి (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నం.ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు0000129557.	డోర్ నం.: 15/237-1ఎ, మాచవరం, ఆనందపేట్, ఇంగ్లీష్ చర్చ్ దగ్గర, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521001.	Rs. 66,08,990/- October 30, 2023	Rs. 41,86,080/- / Rs. 4,18,610/-	December 04, 2023 11:00 AM 03:00 PM	December 19, 2023 02:00 PM 03:00 PM
2.	బందరుపల్లి నారాయణ రావు (రుణగ్రహీత), కొత్త శివపార్వతి (సహ-రుణగ్రహీత), లోన్ అకౌంట్ నం.ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు00001373387.	8-82, ఫ్లాట్ నం.301, ఎ-బ్లాక్, మూడవ అంతస్తు, ట్రెండ్‌సెట్ టవర్స్, నందిగామ, పిన్‌కోడ్-521175 ఎన్ఎ, నందిగామ-521185.	Rs. 27,40,766/- October 30, 2023	Rs. 22, 41,900/- / Rs. 2,24,190/-	December 04, 2023 11:00 AM 03:00 PM	December 19, 2023 02:00 PM 03:00 PM

మా వేలం ఏజెన్సీ **గ్లోబ్ టెక్** యొక్క వెబ్‌సైట్ (**URL Link-/https://BestAuctionDeal.com**)) పై ఆన్‌లైన్ వేలం నిర్వహించబడుతుంది. **18 డిసెంబర్, 2023 సా.5.00గం.ల వరకు** తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించవలసిందిగా తాకట్టుదారులకు నోటీసు ఇవ్వబడుచున్నది, విఫలంచెందిన ఏదైతే, ఈ సెక్యూర్డ్ అసెట్స్‌ను పై షెడ్యూలు ప్రకారం విక్రయించబడుతుంది.
ఆసక్తిగల బిడ్డరుదారులు **18 డిసెంబర్, 2023న సా.04:00గం.లు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్ పైన, డోర్ నం.5-37-155, 4/15, బ్రోడిపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522002.** వద్ద (కాలం ఇ ని చూడండి) ధరావత్తు (ఇఎండి)/ఆర్‌టిజిఎస్/ డిమాండ్ డ్రాఫ్టు (డిడి)ని దాఖలుచేయవలెను. ఆసక్తిగల బిడ్డరుదారులు సంతకంచేసిన రిజిస్ట్రేషన్ ఫారం & బిడ్ నియమాలు& నిబంధనల కాపీని **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్ పైన, డోర్ నం.5-37-155, 4/15, బ్రోడిపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522002.** వద్ద **18 డిసెంబర్, 2023న లేదా ముందుగా సా.05.00గం.లకు ముందు** దాఖలుచేయవచ్చును. ధరావత్తు డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్టు ను **కృష్ణా, నందిగామ** వద్ద చెల్లుబడునట్లుగా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- వేలం"** పేరున నేషనలైజ్డ్/షెడ్యూల్డు బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్టు (డిడి)ని డిపాజిట్‌చేయవలెను. పరిశీలన, వేలం యొక్క నియమాలు& నిబంధనలు లేదా టెండర్లు దాఖలుచేయుటకు సంబంధించిన ఏవేని తదుపరి సందేహాల కొరకు, దయచేసి సంప్రదించండి: **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను 022-69974300** పై లేదా మా **సేల్స్& మార్కెటింగ్ పార్ట్‌నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్.**
ఏవేని తదుపరి కారణాలు చూపకుండానే ఏవేని లేదా అన్ని బిడ్స్‌ను తిరస్కరించు అధికారాలను అధీకృత అధికారి అధికారాలు కలిగియుంటారు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి దర్శించండి: **https://www.icicihfc.com/**

తేది: నవంబర్ 11, 2023
ప్రదేశం: కృష్ణా, నందిగామ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

బహిరంగ ప్రకటన - ఆస్తుల వేలం మరియు అమ్మకం

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి, షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాతో రిజిస్టరైన ఒక అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ, **అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (ఆర్సిల్)** యొక్క అధీకృత అధికారిచేత **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకోబడినది.** సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఆర్థిక ఆస్తులను బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుండి ఆర్సిల్ సేకరించింది. ఆస్తులను "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన దిగువ పేర్కొన్న షెడ్యూలు ప్రకారం ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం విక్రయించబడుతుంది.

క్ర. సం.		ఒరిజినల్ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుల పేరు	ట్రస్ట్ పేరు	ఆస్తి రకం/సైజు/ స్వభావం	07.11.2023 నాటికి పూర్తి బకాయి (కోట్లలో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో (10%)	రిజర్వు ధర రూ.లలో	పరిశీలన తేది	వేలం తేది& సమయం	స్వాధీనతా విధానం
1.	శ్రీ రమణ ట్రేడింగ్ కంపెనీ,	మెసర్స్ శ్రీ రమణ ట్రేడింగ్ కంపెనీ, శ్రీ లక్ష్మిశెట్టి నాగేశ్వర రావు, శ్రీ లక్ష్మిశెట్టి శ్రీరాములు, శ్రీమతి లక్ష్మిశెట్టి రమణమ్మ, శ్రీమతి లక్ష్మిశెట్టి జయలక్ష్మి, శ్రీ లక్ష్మిశెట్టి బుజ్జి & శ్రీమతి లక్ష్మిశెట్టి అనుషా	ఆర్సిల్- ఎస్‌బిపిఎస్ -073-1 ట్రస్ట్	నివాసిత గ్రౌండ్+3 అంతస్తులు ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ (ప్లింత్ ఏరియా- 1964.13చ.అ.లు& విడదీయలేని భాగం: 111చ.గ.లు)	2,18,28,515/-	3,50,000/-	35,00,000/-	24.11.2023 న ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య	14-12-2023 at 02:00 PM	భౌతికం
2.				కమర్షియల్ ఆర్‌సిసి భవనము (ల్యాండ్ విస్తీర్ణం:1530.72 చ.గ.లు లెస్ రోడ్ ఎఫెక్టెడ్:74.45చ.గ.లు, నికర విస్తీర్ణం: 1456.27చ.గ.లు)		17,60,000/-	1,76,00,000/-		14-12-2023 at 02:30 PM	లాంఛనప్రాయం

హామీచూపిన ఆస్తి చిరునామా:
1. శ్రీమతి ఎల్. రమణమ్మ భర్త శ్రీ ఎల్. శ్రీరాములు పేరున ఉన్న గుంటూరు, నెహ్రూనగర్, 6/4వ లైన్, పాత అసెస్మెంట్ నం.64081, వార్డు నం.23, బ్లాక్ నం.3, పాత వార్డు నం.12ఎ, గుంటూరు యొక్క టిఎస్ నం.26, డోర్ నం.8-11-62, అమ్మా నిలయం వద్దగల 111చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి రూఫ్డ్ నాలుగు అంతస్తుల భవనము.
2. శ్రీమతి ఎల్. రమణమ్మ భర్త శ్రీ ఎల్. శ్రీరాములు మరియు శ్రీమతి ఎల్. జయలక్ష్మి భర్త శ్రీ ఎల్. శ్రీరాములు (ఏరియా:1456.27చ.గ.లు) పేరున ఉన్న అంకిరెడ్డిపాలెం, మిర్చి యార్డు దగ్గర, జి.టి.రోడ్, గుంటూరు యొక్క డోర్ నం.241/ఎ, చిలకలూరిపేట్ యొక్క డోర్ నం.131 వద్దగల 1456.31చ.గ.ల కొరకు ఆర్‌సిసి భవనము.
వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం

1	వేలం తేది:14-12-2023	ఇందు పై సిఫారసుచేసినట్లుగా	5	ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	వేలంకు 1 రోజు ముందు
2	బిడ్స్ దాఖలుచేయు ప్రదేశం మరియు వేలం ప్రదేశం	ఆర్సిల్ బ్రాంచి ఆఫీసు చిరునామా- ఆఫీసు నం.207, భువన టవర్స్, ఎంయుజిడిహెచ్ఎ షోరూమ్ పైన, ప్యాట్నీ, సికింద్రాబాద్-500015 (తెలంగాణ)	6	ధరావత్తుతోసహా చెల్లింపులు అన్నీ డిమాండ్ డ్రాఫ్టు ద్వారా ఇచ్చట చెల్లించవలెను	హైదరాబాద్
	బిడ్స్‌ను ఆన్‌లైన్/ స్వయంగా కాని దాఖలుచేయుట: **Email Id's: meraj.sayed@arcil.co.in, kamal.mishra@arcil.co.in, ramesh.viswanand@arcil.co.in.**		7	ఎవరి పేరున డిమాండ్ డ్రాఫ్టు తీయవలెను	అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
3	వేలం కొరకు వెబ్‌సైట్	www.arcil.co.in			
4	సంప్రదించాల్సిన వ్యక్తులు వారి ఫోన్‌నంబర్లతో	మెరాజ్ సయ్యద్ / కమల్ మిశ్ర / రమేశ్ వి. 9820485425/ 9819820760/ 9160599339	8	పరిశీలన సమయం	క్ర.సం.1&2 కొరకు ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య

ఇందు పై పేర్కొన్న వెబ్‌సైట్ చిరునామా పై ఆఫర్/టెండరు పత్రంతోపాటు ఏదైతే లభించు నిర్దిష్ట ఫార్మేట్‌లో దరఖాస్తుచేయుట ద్వారా వేలంలో బిడ్డరుదారులు వారి అభిరుచి మేరకు వేలంలో ఆన్‌లైన్ పాల్గొను సదుపాయంను వినియోగించుకోవచ్చును. ఆన్‌లైన్ బిడ్డింగ్ ఇందు పై పేర్కొన్నట్లుగా మరియు టెండరు పత్రంలో కలిగియున్న నియమాలు& నిబంధనల ప్రాతిపదికన వెబ్-సైట్ పై పెట్టబడుతుంది. టెండరు పత్రం మరియు వేలం కొరకు వివరణాత్మక నియమాలు& నిబంధనలను మా **వెబ్‌సైట్ : www.arcil.co.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. దానిని పై చూపినట్లుగా ఆర్సిల్ యొక్క సంబంధిత బ్రాంచి ఆఫీసు నుండి సేకరించవచ్చును. బిడ్ పత్రంలో చూపినట్లుగా నియమాలు& నిబంధనల ప్రాతిపదికన విక్రయించబడునని దయచేసి గమనించండి. అమ్మకం అనునది ఖచ్చితంగా ఈ ప్రకటనలో మరియు నిర్దిష్ట బిడ్/టెండరు పత్రంలో ఇన్‌కార్పొరేట్ నియమాలు& నిబంధనలు ప్రాతిపదికన ఉంటుంది. అధీకృత అధికారి ఏ కారణం చూపకుండానే ఏదేని/అన్ని బిడ్స్‌ను తిరస్కరించు అధికారాలు కలిగియుంటారు. ఈ ప్రకటనను ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8& 9 క్రింద 30 రోజుల ప్రకటనగా కూడా భావించవలెను.

తేది: 11.11.2023
ప్రదేశం: గుంటూరు

సం/-
అధీకృత అధికారి,
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

Arcil Premier ARC
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, సిఐఎన్-యు6599ఎంహెచ్2002పిఎల్‌సి134884,. వెబ్‌సైట్: **www.arcil.co.in**
రిజిస్టర్డు ఆఫీసు: ది రూబి, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028. టెలి: +91-2266581300,
బ్రాంచి చిరునామా: ఫ్లాట్ నం.207, భువన టవర్స్, సిఎంఆర్ ఎక్స్‌క్యూసివ్ పైన, ఎస్.డి.రోడ్డు, ప్యాట్నీ, సికింద్రాబాద్-500003.

IKF Home Finance Limited

IKF Home Finance
Regd. Off.: 40-1-144, 1st Floor,Corporate Centre, M.G. Road, VIJAYAWADA, AP - 520010
CIN: U65922AP2002PLC039417 **Phone:** 866+2474644, 2474633 **Fax:** 0866+2485755
Email: cs@ikfhomefinance.com **Web**: www.ikfhomefinance.com

EXTRACT OF FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED SEPTEMBER 30, 2023

(Rupees in Lakhs unless otherwise stated)

Sl. No.	Particulars	Quarter Ended			Half Year Ended		Year Ended
		30-Sep-23 (Unaudited)	30-Jun-23 (Unaudited)	30-Sep-22 (Unaudited)	30-Sep-23 (Unaudited)	30-Sep-22 (Unaudited)	31-Mar-23 (Audited)
1.	Total Income from Operations	2,744.30	3,124.71	2,340.45	5,869.01	3,794.69	8,878.54
2.	Net Profit/(Loss) for the period (before Tax and Exceptional items)	196.18	977.22	556.45	1,173.40	709.61	1,437.77
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional items)	196.18	977.22	556.45	1,173.40	709.61	1,437.77
4.	Net Profit / (Loss)for the period after tax (after Exceptional items)	145.12	739.69	405.97	884.81	544.68	1,071.61
5.	Total Comprehensive Income for the period [Comprising Profit/(Loss) for the period (after tax)and Other Comprehensive Income (after tax)]	180.00	754.55	405.97	934.55	544.68	1,129.72
6.	Paid up Equity Share Capital	6,440.42	6,335.42	4,659.64	6,440.42	4,659.64	6,214.32
7.	Reserves (excluding Revaluation Reserve)	9,040.92	8,860.93	4,458.46	9,040.92	4,458.46	8,106.38
8	Net worth	15,481.34	15,196.35	9,118.10	15,481.34	9,118.10	14,320.70
9	Outstanding Debt	63,656.07	54,247.65	52,387.60	63,656.07	52,387.60	52,387.60
10	Outstanding Redeemable Preference Shares	-	-	-	-	-	-
11.	Debt Equity Ratio	4.11	3.57	5.75	4.11	5.75	3.66
12.	Earnings Per Share (of Rs. 10 /- each) (for continuing and discontinued operations) -						
	1. Basic: (Rs)	0.23	1.17	0.87	1.39	1.17	2.18
	2. Diluted: (Rs)	0.23	1.17	0.87	1.39	1.17	2.18
13.	Capital Redemption Reserve	-	-	-	-	-	-
14.	Debenture Redemption Reserve	-	-	-	-	-	-
15.	Debt Service Coverage Ratio	NA	NA	NA	NA	NA	NA
16.	Interest Service Coverage Ratio	NA	NA	NA	NA	NA	NA

Note
a) The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 33 and 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the financial results are available on the websites of the BSE Limited and the company at www.bseindia.com and www.ikfhomefinance.com respectively.
b) For the items referred in sub-clauses (a), (b), (d) and (e) of the Regulation 52 (4) of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015, the pertinent disclosures have been made to the Stock Exchanges i.e. BSE Limited and can be accessed at www.bseindia.com.
c) The previous year / period figures have been regrouped/reclassified whenever necessary to confirm to the current financial period figures.

Place : Hyderabad
Date : 09-Nov-23

For and on behalf of the Board of Directors of
IKF Home Finance Limited
Sd/-
V Vasantha Lakshmi
Managing Director
DIN: 03610979




మీ కోసం

పట్టు చీరలు ఉతికేటప్పుడు నీళ్లల్లో కొద్దిగా నిమ్మరసం వేస్తే వాటి రంగు పోదు.

జీవన సౌరభం

గమ్యం అవకాశం కాదు.
ఎన్నుకోవాల్సిన లక్ష్యం.
ఎదురు చూడాల్సిన వస్తువు
కాదు. కృషితో సాధించాల్సినది.

చెట్టు విలువ



రామయంపేట అనే ఊరిలో రమ్య అనే అమ్మాయి ఉన్నది. వాళ్లది నిరుపేద కుటుంబం. రమ్యకు ఒక చెల్లెలు ఉన్నది. ఇద్దరు సర్కారు బడిలో చదువుతున్నారు. రమ్య నాన్న కనకయ్య ప్రతి రోజూ అడవికెళ్లి చెట్లను నరికి, ఆ కట్టెలు అమ్మి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొన్ని సంవత్సరాల తర్వాత రమ్య ఏడవ తరగతికి వచ్చింది. ఒక రోజు కనకయ్య గొడ్డలి పట్టుకుని ఇంటి నుండి బయటకు వెళుతుండగా 'ఎక్కడికి నాన్న?' అని అడుగుతుంది.

'చెట్లు కొట్టడానికి అడవికి వెళుతున్నాను. మీరు మంచిగా చదువుకోండి' అన్నాడు. రమ్యకు విషయం అర్థమైంది. 'నాన్నా, చెట్లను నరకవద్దు, చెట్లు మనకు ఎంతో మేలు చేస్తున్నాయి' అని చెట్ల విలువ చెప్పింది. చెట్టు మనకు ఎన్ని రకాలుగా ఉపయోగ పడుతుందో తన పాఠ్య పుస్తకంలో చదివిన విషయాన్ని వివరించింది. కూతురుని బాధపెట్టడం ఇష్టం లేక 'సరే' అని ఆ రోజు పనికి వెళ్లకుండా ఊరుకున్నాడు. రెండు, మూడు రోజులు కూడా రమ్య వాళ్ల నాన్నను అడవికి వెళ్ళనీయకుండా ఆపింది.



ఒక రోజు రమ్య నుండి తప్పించుకొని కనకయ్య అడవికి వెళ్ళాడు. రమ్య నాన్న గురించి ఇంట్లో, ఊరిలో వెతికింది. నాన్న అడవికి వెళ్లాడని తెలుసుకుని అమ్మను, చెల్లిని తీసుకుని అడవికి వెళ్లింది. కనకయ్య చెట్టును గొడ్డలితో నరుకుతుండగా వెళ్లి అడ్డంగా నిలబడింది. 'నాన్న, చెట్టుని నరకవద్దు' అని బతిమాలింది. ఏడుస్తూ చెట్టును గట్టిగా పట్టుకుని వదలకుండా ఉన్న కూతురుని చూసి కనకయ్య గుండె బరువెక్కింది. ఇంతలా పిల్లను బాధపెట్టకూడద'ని నిర్ణయించుకున్నాడు. ఆ క్షణమే 'ఇక నుండి చెట్లను నరకను' అని రమ్యకు మాట ఇచ్చాడు. కుటుంబం గడవడానికి వేరే పని చూసుకున్నాడు.

మల్లు గారి రేష్మ,
ఇంటర్ ప్రథమ సంవత్సరం,
జక్కాపూర్, సిద్దిపేట జిల్లా, 96033 28820.



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన అంకెలను వరుసగా కలపండి. అందమైన కుక్కపిల్ల బొమ్మ వస్తుంది చూడండి.

నేను గీసినబొమ్మ



ప్రవీణ్
8వ తరగతి, జెడ్పీహెచ్ఎస్ హవేళి
ఘణపూర్, మెదక్ జిల్లా



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కూలి పనులు చేస్తూ అనాథలకు అండగా ...

తోటి పిల్లలు చిరిగిన బట్టలు ఎందుకు ధరిస్తున్నారో, అమ్మానాన్నకు దూరంగా ఊరి చివర ఏర్పాటుచేసిన ప్రత్యేక ఇంటిలో ఎందుకు ఉంటున్నారో అర్థం చేసుకోలేని ఓ పిల్లవాడు పెరిగి పెద్దై ఆ పిల్లల బాగు కోసం పరితపిస్తున్నాడు. అతడేమీ ధనవంతుడు కాదు, కానీ సాయం చేయాలన్న మనసు బలంగా ఉన్నవాడు. అందుకే వెల్డింగ్ పనులు చేసుకుంటూ పొట్టపోసుకున్న అతను అనాథపిల్లలకు సాయం చేయాలని పార్ట్ టైం జాబ్‌గా మరుగుదొడ్లు కడిగాడు. ఈ పని చేస్తున్నందుకు, కుటుంబం ఉన్నా, వెల్డర్ పని చేస్తున్నా 25 ఏళ్లు ఒంటరి జీవితం గడిపాడు. అంతలా వివక్ష ఎదుర్కొన్నా సాయం చేయడం మాత్రం ఆపలేదు. ఆ పెద్దాయన తమిళనాడు వెల్లూరుకు చెందిన లోకనాథం.

లోకనాథానికి పదేళ్ల వయసున్నప్పుడు కోయంబత్తూరు పొదనూర్ రైల్వే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తండ్రిని చూసేందుకు రోజూ నంజుందపురం నుండి ప్రయాణం చేసేవాడు. దారిలో అతనికి ఒక అనాథాశ్రయం కనిపించింది. అక్కడ పిల్లలు చిరిగిన దుస్తులతో ఉన్నారు. వాళ్లు అక్కడ ఎందుకున్నారో.. అలా ఎందుకున్నారో అతనికి అర్థమయ్యేది కాదు. అర్థంకాని వయసులో మొదలైన ఆ ప్రశ్న మాత్రం అతన్ని జీవితకాలం వెంటాడింది. అనారోగ్యంతో తండ్రి మరణించాక లోకనాథం 5వ తరగతితో చదువు ఆపేశాడు. కూలీ పనులు చేసుకునే అమ్మకు సాయంగా కొబ్బరిబొండాలు అమ్మాడు.

'అమ్మకు సాయంగా కలెక్టరేట్ దగ్గర కొబ్బరినీళ్లు అమ్ముతున్నా ఆ చిరిగిన బట్టలు వేసుకున్న పిల్లలే కళ్లల్లో మెదిలేవారు. వారంతా నా తోటివారే. అదే నన్ను బాగా కలచివేసింది. వాళ్లకు ఎలాగైనా సాయం చేయాలని ముందు వాళ్ల కోసం బట్టలు సేకరించాలని అనుకున్నాను. ఇంటింటికీ తిరిగాను. దాతలు ఇచ్చిన బట్టలను స్వయంగా ఉతికి, చిరిగితే కుట్టి ఆ పిల్లలకు ఇచ్చేవాడిని. వారంతా అమ్మానాన్న లేని అనాథలని నిదానంగా తెలిసింది. అప్పటినుండి వారిపై మరింత ప్రేమ పెరిగింది. నాకు 18 ఏళ్లు వచ్చేసరికి వెల్డర్ పనివాడిగా స్థిరపడ్డాను. రోజుకు రూ.13.50 వచ్చేది. కంపెనీ వాళ్లు ఇచ్చిన రెండు జతల యూనిఫామ్‌లో ఒకదాన్ని ఆ అనాథాశ్రమానికి ఇచ్చేశాను. ఆ వయసులో కూడా ఆ పిల్లల కోసం ఇంటింటికీ వెళ్లి ఆహారం సేకరించేవాడ్ని. జనాలు నన్ను యాచకుడిగా చూసేవారు. అయినా సిగ్గుపడలేదు' అని తన సేవా ప్రస్థానం మొదలైన రోజులను గుర్తుచేసుకున్నాడు లోకనాథం.

పెళ్లి, పిల్లలతో కుటుంబం పెరిగినా తన సేవను మాత్రం ఆపలేదు. వెల్డింగ్ పనిలో వచ్చే డబ్బులు చాలక సాయంత్రాలు ప్రైవేటు సంస్థల్లో మరుగుదొడ్లు కడిగే పనిని చేశాడు. ఆ ఆదాయంతోనే అనాథ పిల్లలకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు, ఆహారం వంటివి సరఫరా చేసేవాడు. ఏడాదికి ఒకసారి కలెక్టర్ ద్వారా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అనాథాశ్రమాలకు రూ.10 వేల సొమ్ము విరాళంగా ఇస్తున్నాడు.





'మరుగుదొడ్లు కడుగుతున్నానని కంపెనీలో, ఇంట్లో అందరూ నన్ను దూరం పెట్టారు. నాతో కలిసి భోజనం చేసేవారు కాదు. మాట్లాడేవారు కాదు. అలా 25 ఏళ్లు గడిపేశాను. ఆ పని చేస్తున్నందుకు నేను సిగ్గుపడలేదు. పైగా ఆ పని వల్ల వచ్చిన ఆదాయంతో పేదపిల్లలను చదివిస్తున్నాను. అలా చదువుకున్న పిల్లలు స్కూలు విద్య పూర్తయి, ఇప్పుడు కాలేజీలకు వెళుతున్నారు' అంటున్న లోకనాథం 1998 నుండి ఇప్పటివరకు 1500 అనాథపిల్లల విద్య కోసం సాయం చేశాడు. అతని నిస్వార్థ సేవకు గుర్తింపుగా 49 అవార్డులు దక్కాయి. గత నెల 15వ తేదీన కేరళ రోటరీ క్లబ్ రియల్ హీరో కార్యక్రమంలో అతన్ని గౌరవంగా సత్కరించి రూ.50 వేల నగదు బహుమతి అందించారు. ఆ మొత్తం కూడా అతను పేద పిల్లల విద్య కోసం ఇచ్చేశాడు.

'నా గురించి తెలిసిన ఓ వీధి వ్యాపారి తన ప్రాంతంలో అనాథ పిల్లలకు ఆహారం సేకరించి ఇస్తున్నానని చెప్పాడు. అప్పుడు నాకు చాలా సంతోషమేసింది. నేను కోరుకున్నది కూడా ఇదే. నా తరువాత నా పిల్లలు ఈ సేవా కార్యక్రమం కొనసాగిస్తారని అనుకున్నాను. అంతకంటే ముందే తోటివారు సాయం చేసేందుకు ముందుకు వస్తున్నారు. మొదట్లో అభ్యంతరం పెట్టిన వాళ్లంతా ఇప్పుడు నా పనిని గౌరవిస్తున్నారు. నాతో పాటు ప్రయాణిస్తున్నారు' అంటున్న లోకనాథం నిస్వార్థ సేవకు మరో రూపం.

ఈ కషాయంతో రోగాలు దూరం

దాల్చిన చెక్క, లవంగాలు, జీలకర్ర, కొత్తిమీరను సాధారణంగా ఆహారం రుచిని పెంచడానికి సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగిస్తాం. అయితే ఈ పదార్థాలలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి అనేక సమస్యల నుండి శరీరాన్ని రక్షిస్తాయి. శీతాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వీటితో కషాయాలను తయారు చేసుకుని తాగితే, రోగనిరోధక శక్తి బలోపేతం అవుతుంది.



మలబద్ధకం : మలబద్ధకం సమస్యతో బాధపడుతుంటే రాత్రి పడుకునే ముందు వేడి నీటిలో దాల్చిన చెక్క, లవంగాలు, జీలకర్ర, కొత్తిమీర వేసి కషాయం తయారుచేసుకుని తాగాలి. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. అజీర్ణం నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.

డి టాక్సేషన్ : శరీరం డి టాక్సేషన్‌కి గురికాకుండా ఉండాలంటే ఈ పదార్థాలతో చేసుకున్న కషాయాన్ని ప్రతిరోజూ తాగాలి. ఇలా చేస్తే శరీరంలోని విషపదార్థాలు బయటికి పోతాయి.

ఊబకాయం : శరీర బరువును తగ్గించడంలో కూడా ఈ కషాయం బాగా ఉపయోగపడుతుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది.

రోగనిరోధక శక్తి : ఈ కషాయంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేసే అనేక లక్షణాలు ఉన్నాయి.

జలుబు, దగ్గు : చలికాలంలో వచ్చే సమస్యల్లో జలుబు, దగ్గు ఒకటి. ఈ సమస్యకు దూరంగా ఉండాలంటే ఈ కషాయాన్ని ప్రతిరోజూ తాగాలి.

జపాన్‌పై పోస్టింగ్‌లు వద్దు : కార్తి



జపాన్ చిత్రానికి సంబంధించిన ఎలాంటి సమాచారాన్ని సైతం సామాజిక మాధ్యమాల్లో పెట్టొద్దని హీరో కార్తి కోరారు. చెన్నైలోని ఓ థియేటర్‌లో అభిమానులతో కలిసి ఆయన సినిమాను వీక్షించారు. జపాన్ చిత్రాన్ని రాజు మురుగన్ తెరకెక్కించిన విషయం తెలిసిందే. అను ఇమ్మాన్యుయేల్ కథానాయిక. బంగారం దోపిడీచేసే దొంగ పాత్రలో కార్తి నటించారు. శుక్రవారం ఈ సినిమా విడుదలైన విషయం తెలిసిందే. 'సినిమా పట్ల నేను సంతృప్తిగా ఉన్నాను. అభిమానులు కూడా బాగా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమాకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను దయచేసి పోస్టులు పెట్టొద్దు' అంటూ కార్తి కోరారు.



హిందీలో 'భగవంత్ కేసరి' : బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ, శ్రీలీల నటించిన భగవంత్ కేసరి సినిమా త్వరలో హిందీలో కూడా డబ్ చేసి విడుదల చేయబోతున్నారు. ఈ విషయాన్ని హీరో బాలకృష్ణ స్వయంగా వెల్లడించారు. దసరా పండుగ సందర్భంగా ఈ సినిమా విడుదలైన విషయం తెలిసిందే. 'లియో, టైగర్ నాగేశ్వర రావు వంటి చిత్రాల పోటీని తట్టుకుని ఈ సినిమా ఆడుతోంది.

కృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించిన విశ్వనటుడు కమల్



ప్రజాశక్తి-విజయవాడ

ప్రముఖ సినీ నటుడు, సూపర్ స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ కార్యక్రమం శుక్రవారం విజయవాడలో అట్టహాసంగా నిర్వహించారు. గురునానక్ కాలనీలోని కెడిజిఒ పార్కులో ఏర్పాటుచేసిన విగ్రహాన్ని విశ్వనటుడు, పద్మభూషణ్ కమల్‌హాసన్ ఆవిష్కరించారు. ఇండియన్-2 చిత్ర నిర్మాణం కోసం కమల్‌హాసన్ విజయవాడ వచ్చారు. దీనిలో భాగంగా కృష్ణ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, కృష్ణ అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. తెలుగు ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసిన నటుడు కష్ణ అని అన్నారు. అయన వారసత్వంతో ఇండస్ట్రీలోకి వచ్చిన మహేష్‌బాబు అటు సినీరంగంలోనూ, ఇటు సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటూ కష్ణ పేరు నిలబెడుతున్నారని తెలిపారు. షూటింగ్‌లో బిజీగా ఉండే కమల్‌హాసన్ ఇక్కడకు రావడం సంతోషంగా ఉందన్నారు. పదిరోజుల వ్యవధిలోనే కష్ణ విగ్రహం ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృష్ణ కుటుంబ సభ్యుల తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

'సత్యభామ' టీజర్ విడుదల




కాజల్ అగర్వాల్ నటిస్తున్న తాజా చిత్రం 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. తాజాగా ఈ చిత్రం నుండి టీజర్‌ను విడుదలచేశారు. హత్యకు గురైన ఓ యువతిని రక్షించే క్రమంలో ఆమె ప్రాణాలు కాపాడలేకపోతుంది పోలీస్ ఆఫీసర్ సత్యభామ. ఆ తరువాత అమాయకురాలైన ఆ యువతిని చంపిన హంతకుల వేట మొదలుపెడుతుంది. ఆ హంతకులను చట్టం ముందు నిలబెట్టిందా లేదా అనే అంశాలతో టీజర్‌ని ముగించారు.

సీరియల్ నటుడు కొత్త సినిమా



'గుప్పెడంత మనసు' సీరియల్ నటుడు ముఖేష్ గౌడ్ హీరోగా 'గీతా శంకరం' సినిమా తెరకెక్కుతోంది. ఎస్ఎన్ఎంజి ప్రొడక్షన్స్ బ్యానర్ పై ముఖేష్ గౌడ, ప్రియాంక శర్మ జంటగా కొత్త దర్శకుడు రుద్ర దర్శకత్వంలో కే దేవానంద్ నిర్మిస్తున్న చిత్రం ఇది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ని శుక్రవారం విడుదల చేశారు. 'ఈ దీపావళి కానుకగా నేను నటిస్తున్న తొలి సినిమా ఫస్ట్ లుక్ విడుదలవ్వడం చాలా సంతోషంగా ఉంది. సీరియల్‌లో ఎలా మంచి పేరు తెచ్చుకున్నానో ఈ సినిమాతో వెండితెరపై కూడా అలాగే పేరు తెచ్చుకుంటాన'ని ముఖేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడారు.

ఓటీటీలో 'చిన్నా'



సిద్దార్థ్ నటించిన తాజా చిత్రం 'చిత్తా' ఓటీటీ స్ట్రీమింగ్‌కి సిద్ధమైంది. సిద్దార్థ్ స్వయంగా నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 28న విడుదలైంది. కలెక్షన్లతో పాటు విమర్శకుల ప్రశంసలు కూడా వచ్చాయి. తాజా సమాచారం ప్రకారం డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఈ సినిమా రైట్స్‌ను సొంతం చేసుకుంది. నవంబర్ 17న 'చిన్నా' సినిమా ఓటీటీలోకి అందుబాటులోకి రానుంది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్‌కానుంది. బాలలపై దాడులు, లైంగిక హింస వంటి సున్నితమైన అంశాలను ఈ చిత్రంలో ఎంతో భావోద్వేగభరితంగా తెరకెక్కించారు ఎస్‌యూ అరుణ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సిద్దార్థ్‌తో పాటు నిమిషా విజయన్, సహస్ర శ్రీ, అంజలి నాయర్ కీలక పాత్రలు పోషించారు.

సఫారీల జోరు

అఫ్ఘనిస్థాన్‌పై దక్షిణాఫ్రికా గెలుపు
ఛేదనలో వాండర్ డుసెన్ మెరుపులు



అహ్మదాబాద్ : సెమీఫైనల్ ముంగిట సఫారీ జోరు కొనసాగించింది. గ్రూప్ దశలో తన చివరి మ్యాచ్‌లో అఫ్ఘనిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 245 పరుగుల లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా 47.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ వాండర్ డుసెన్ (76 నాటౌట్, 95 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధ సెంచరీతో కదంతొక్కాడు. టెయిలెండర్ ఫెలుక్‌వయో (39 నాటౌట్, 37 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), ఓపెనర్ క్వింటన్ డికాక్ (41, 47 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించారు. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గనిస్థాన్ 244 పరుగులకు కుప్పకూలింది. 50 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన అఫ్ఘనిస్థాన్ నాణ్యమైన బౌలర్లను ఎదుర్కొని మంచి స్కోరు నమోదు చేసింది. అజ్మతుల్లా ఓమర్‌జాయ్ (97 నాటౌట్, 107 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ అర్ధ సెంచరీతో అదరగొట్టాడు. ఛేదనలో చెలరేగిన వాండర్ డుసెన్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. అఫ్ఘనిస్థాన్, దక్షిణాఫ్రికా తలపడిన ఈ మ్యాచ్‌లోనే రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 491 పరుగులు నమోదయ్యాయి. ఈ రెండు జట్ల ముఖాముఖిలో ఇదో రికార్డు. గ్రూప్ దశలో ఏడో విజయంతో దక్షిణాఫ్రికా రెండో స్థానంతో సెమీస్‌లో అడుగుపెట్టగా.. ఐదో పరాజయంతో అఫ్గనిస్థాన్ ప్రపంచకప్ నుంచి నిష్క్రమించింది.

డుసెన్ దూకుడు : ఛేదనలో దక్షిణాఫ్రికా దంచికొట్టింది. అఫ్ఘనిస్థాన్ పేసర్లు, స్పిన్నర్లు క్రమశిక్షణతో బంతులు వేయటంతో సఫారీ బ్యాటర్లు కాస్త ఆచితూచి ఆడారు. ఓపెనర్లు క్వింటన్ డికాక్ (41), తెంబ బవుమా (23)లు తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించి శుభారంభం అందించారు. ఓపెనర్లు సహా ఎడెన్ మార్క్‌రామ్ (25), హెన్రిచ్ క్లాసెన్ (10), డెవిడ్ మిల్లర్ (24) వికెట్ చేజార్చుకున్నా.. మరో ఎండ్‌లో వాండర్ డుసెన్ (76 నాటౌట్) అజేయంగా నిలిచాడు. ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో మెరిసిన డుసెన్ ఆఖరు వరకు క్రీజులో నిలిచి సఫారీలకు విజయాన్ని అందించాడు. టెయిలెండర్ ఫెలుక్‌వయో (39 నాటౌట్) చివర్లో డుసెన్‌తో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో 47.3 ఓవర్లలోనే దక్షిణాఫ్రికా గెలుపొందింది. అఫ్ఘనిస్థాన్ బౌలర్లలో మహ్మద్ నబి, రషీద్ ఖాన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

సంక్షిప్త స్కోరు వివరాలు : అఫ్ఘనిస్థాన్ ఇన్నింగ్స్ : 244/10 (అజ్మతుల్లా ఒమర్‌జాయ్ 97, రెహమత్ షా 26, గెరాల్డ్ 4/44, కేశవ్ మహరాజ్ 2/25), దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ : 247/5 (వాండర్ డుసెన్ 76, డికాక్ 41, ఫెలుక్‌వయో 39, మహ్మద్ నబి 2/35)



జాతీయ చెస్ ఛాంప్ సంహిత

హైదరాబాద్ : అండర్-9 బాలికల జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ చిన్నారి సంహిత పుంగవనం ఛాంపియన్‌గా నిలిచింది. ఇటీవల జార్ఖండ్‌లో ముగిసిన జాతీయ టోర్నమెంట్‌లో సంహిత ఓవరాల్‌గా 11 రౌండ్లలో పది పాయింట్లు సాధించింది. చివరి రౌండ్లో తమిళనాడు ప్లేయర్, టాప్ సీడ్ శ్రావణికపై మెరుపు విజయం సాధించింది. నల్ల పావులతో మొదలెట్టిన సంహిత 35 ఎత్తుల్లోనే శ్రావణికను చిత్తు చేసి విజేతగా అవతరించింది. అండర్-9 జాతీయ చాంప్‌గా నిలిచిన సంహితను తెలంగాణ రాష్ట్ర చెస్ సంఘం అధ్యక్షుడు కె.ఎస్ ప్రసాద్ అభినందించారు.

హైదరాబాద్‌లో భారత్, అఫ్గాన్ టీ20?

హైదరాబాద్ : 2024 జనవరి హైదరాబాద్ క్రికెట్ ప్రియులకు మరింత కిక్ ఇవ్వనుంది. జనవరి 25 నుంచి భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టు హైదరాబాద్‌లో జరుగనుండగా.. ఇప్పుడు మరో మ్యాచ్‌కు సైతం ఉప్పల్ వేదిక కానుంది. డిసెంబర్ 3న హైదరాబాద్‌లో జరగాల్సిన భారత్, ఆస్ట్రేలియా చివరి టీ20 మ్యాచ్ బెంగళూర్‌కు మార్చారు. జనవరి 17న బెంగళూర్‌లోని జరగాల్సిన భారత్, అఫ్గనిస్థాన్ మూడో టీ20 మ్యాచ్‌ను హైదరాబాద్‌లో నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. ఇక్కడి మ్యాచ్‌ను భద్రతా కారణాలతో బెంగళూర్‌కు తరలించగా.. అక్కడి మ్యాచ్‌ను హైదరాబాద్‌కు కేటాయించేందుకు బీసీసీఐ ఆలోచన చేస్తోందని సమాచారం.

అండర్-19 సిరీస్‌కు మనోళ్లు

- హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్ అభినందన

హైదరాబాద్ : అంతర్జాతీయ మెన్స్ అండర్-19 సిరీస్‌కు హైదరాబాద్ నుంచి ముగ్గురు క్రికెటర్లు ఎంపికయ్యారు. నాలుగు జట్లు పోటీపడనున్న ఈ టోర్నీ నవంబర్ 13 నుంచి 27 వరకు విజయవాడలో జరుగనుంది. ఇంగ్లాండ్, బంగ్లాదేశ్ అండర్-19 జట్లు, భారత్ నుంచి రెండు జట్లు ఈ టోర్నీలో టైటిల్ వేటలో పోటీపడుతున్నాయి. హైదరాబాద్ యువ క్రికెటర్లు మురుగన్ అశ్విన్, అరవెల్లి అవినాశ్ రావు, నిశాంత్ ఎస్‌లు ఎంపికయ్యారు. ఇటీవల బిసిసిఐ అండర్-19 టోర్నీలో ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లను ఈ సిరీస్‌కు ఎంపిక చేశారు. ఇక దేశవాళీ మహిళల ఇంటర్ జోనల్ ట్రోఫీలో సౌత్ జోన్‌కు హైదరాబాద్ క్రికెటర్లు గొంగడి త్రిష, భోగి శ్రావణిలు ఎంపికయ్యారు. నిశాంత్ శరణు ఇటీవల హైదరాబాద్‌లో పాకిస్థాన్ ప్రపంచకప్ మ్యాచులకు ఆ జట్టు నెట్ బౌలర్‌గా ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అండర్-19 సిరీస్, ఇంటర్ జోనల్ ట్రోఫీకి ఎంపికైన క్రికెటర్లను హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సిఎ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు అభినందించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68